



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## ఆనందరాజు మృతిపై చంద్రబాబు దిగ్భ్రాంతి

- వేగేశ్న ఫౌండేషన్ సేవలు మరువలేనివని వ్యాఖ్య

2

## 14న ఢిల్లీకి ముఖ్యమంత్రి

2



# టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్

ఏపీని నేరరహిత రాష్ట్రంగా ఆవిష్కరించేందుకు సాంకేతికతను వినియోగించాలని సీఎం చంద్రబాబు యంత్రాంగానికి సూచించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్‌స్పాట్లపై నిరంతరం నిఘాపెట్టి నేరాల నియంత్రణకు సంకల్ప శుద్ధితో పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి.. ప్రభుత్వంపై నెడుతున్నారని.. పోలీసులకు సహకరించని వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు రియల్ టైమ్ గవర్నెన్సుపై నిర్వహించిన సమీక్షలో సూచించారు.

- క్రైమ్ హాట్ స్పాట్స్‌పై సీసీ కెమెరాలతో నిరంతర నిఘా
- పిడుగులు పడే ప్రదేశంలో ముందుగానే సైరన్ హెచ్చరికలు
- ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ
- రియల్ టైమ్ గవర్నెన్స్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2

# చంద్రబాబు ఆరోగ్యమే రాష్ట్రానికి శ్రీరామరక్ష



- అందుకే ఆరోగ్యం రొట్టె స్వీకరించా
- రొట్టెల పండుగ కోసం కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చుపెట్టింది
- తెలుగువారు ఎక్కడున్నా సంతోషంగా ఉండాలి
- నెల్లూరులో బారా షహీద్ దర్గా రొట్టెల పండుగలో పాల్గొన్న మంత్రి

8

# పనిచేసే వారికే పదవులు

- ఈ విషయంలో రాజీ లేదు
- నెలాఖరులోగా మార్కెట్ యార్డు పదవులు, దేవాలయ కమిటీల భర్తీ
- ఎంతోమంది కార్యకర్తల త్యాగాల ఫలితమే నేటి మన అధికారం
- నిర్ణయాల్లో తప్పులుంటే సరిదిద్దుకుంటాం
- కార్యకర్తల గొంతు వినడానికి సిద్ధంగా ఉన్నాం
- నెల్లూరు ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్

6



# జనం బుద్ధిచెప్పినా మారని జగన్‌రెడ్డి తీరు

- పరామర్శకు వెళ్లి ముగ్గురిని చంపారు
- నిబంధనలు పాటించమంటే ఎదురుదాడి
- తెలుగుదేశం పార్టీ గుండెచప్పుడు కార్యకర్త
- సమస్యలు తెలుసుకునేందుకే కార్యకర్తలతో సమావేశాలు
- టీడీపీ కార్యకర్తలు అలక మానుకోవాలి, ప్రజలకు దగ్గరవ్వాలి
- నెల్లూరు పట్టణ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి నారా లోకేష్

7

## ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఏపీ విద్యావ్యవస్థ

- తీర్చిదిద్దుతామని మంత్రి లోకేష్ ఉద్ఘాటన
- మంత్రి నారాయణ కృషితో దేశంలోనే ఉత్తమంగా నెల్లూరు వీఆర్ హైస్కూలు
- రాజకీయ జోక్యంతో విద్యను భ్రష్టుపట్టించిన గతపాలకులు
- కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యారంగంలో సమూల మార్పులు
- నెల్లూరు వీఆర్ హైస్కూలు ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేష్

5

# గొంతులు కోసే.. చెట్లు నరికే..

*- గొడ్డలి వేట్లు వేసే లక్షణాలు జగన్ మురావే*

జగన్ పాలనలో పెద్దిరెడ్డి జ్యూస్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో వైకాపా ఫ్యాక్టరీ యజమానులు మామిడి రైతుల్ని దోచుకొన్న అనుభవం చిత్తూరు జిల్లా రైతులు ఇంకా మరిచిపోలేదు. వైసీపీ పాలనలో మామిడి రైతుకు నయా పైసా సబ్సిడీ ఇవ్వలేదు. ఇప్పటికీ సదుంలోని పెద్దిరెడ్డి ఫ్యాక్టరీలో కిలో మామిడికి రూ.3లే ఇస్తున్నారు. వైసీపీకి చెందిన సిజిఆర్ ఫుడ్స్, కాసా, సన్నిధి, ఆర్ఎంఎం వగైరా ఫ్యాక్టరీలన్నీ చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల్ని దోపిడీ చేస్తున్నాయి. ముందు వీరిచేత కిలో రూ.16లకు జగన్ కొనిపించగలరా? తమ రాష్ట్ర మామిడిని ఏపీలో అమ్ముకునేందుకు అనుమతించాలని కర్ణాటక సీఎస్.. ఏపీ ప్రభుత్వానికి లేఖ రాశారంటేనే అర్ధమవుతుంది -ఏ రాష్ట్రంలో మామిడి రైతుకు న్యాయం జరుగుతుందో. దీన్నిబట్టే అర్ధమవుతోంది -కర్నాటకలో మామిడిని రూ.16లకు కొంటున్నారనే వైసీపీ కరుణాకరరెడ్డి ప్రచారం పచ్చి అబద్ధమని!

3

# టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి



- క్రైమ్ హాట్ స్పాట్స్‌పై సీసీ కెమెరాలతో నిరంతర నిఘా
- పిడుగులు పడే ప్రదేశంలో ముందుగానే సైరన్ హెచ్చరికలు
- ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ
- రియల్ టైమ్ గవర్నెన్స్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైమ్ రేట్ స్టేట్‌గా ఏపీని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. సాంకేతికత వినియోగించుకుని శాంతిభద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్‌ను మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు. సోమవారం ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్‌స్పాట్లపై నిరంతరం నిఘాపెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతోపాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజీ వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి.. దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని.. పోలీసులకు సహకరించని వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు.

ఇలాంటివారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారివద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆయా నేరాలకు బాధ్యులుగా చేసే అంశంపైనా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజా భద్రత కోసం.. నేరాల కట్టడి కోసం.. దర్యాప్తు నిమిత్తం.. షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్లవద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాలన్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారులనుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

### ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ

వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులను కూడా పూర్తిస్థాయి ప్రక్షాళన చేసి నూతన సాంకేతికతను వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సాప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని సీఎం ఆదేశించారు.

పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన దప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని.. ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్ధంగా పనిచేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూగర్భ జలాల పర్యవేక్షణకు ఫీజియో మీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్ధరించాలన్నారు. రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత, ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి. సముద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంతలాంటి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబంధించిన వివరాలను రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తే వరద నిర్వహణ చేయొచ్చన్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లనూ పూర్తి సామర్ధ్యంతో నింపుతున్నట్టు సీఎం స్పష్టం చేశారు. మరోవైపు సముద్ర తీరప్రాంతాల్లో అలల ఉధృతి, చేపల వేటకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ఇన్‌కాయిస్ సంస్థ ఇచ్చే వివరాలను మత్స్యకారులకు, తీరప్రాంతాల్లోని వారికి అందేలా చూడాలని స్పష్టం చేశారు.

### ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాల రూపకల్పన

ప్రతీ ప్రభుత్వ శాఖ తమ దగ్గరున్న లబ్దిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎస్‌తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యత్యాసం ఉంటే తక్షణం ఆర్టీజీఎస్‌కు తెలిపి డేటాను సవరించుకోవాలని స్పష్టం చేశారు. 2029నాటికి పేదలరహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని.. అందుకు తగినట్టుగా సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. పేదరిక నిర్మూలన కోసం చివరి వ్యక్తి వరకూ చేయూత అందించటమే కూటమి ప్రభుత్వ ఆలోచన అన్నారు. పీ-4లో భాగంగా బంగారు కుటుంబం-మార్గదర్శి అనుసంధాన ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## 14న ఢిల్లీకి ముఖ్యమంత్రి

అమరావతి (చైతన్య రథం): ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈనెల 14 సాయంత్రం ఢిల్లీకి పయనం కానున్నారు. కేంద్ర హోంశాఖ, ఆర్థికశాఖ, జలశక్తి శాఖల మంత్రులను ప్రత్యేకంగా కలవనున్నారు. ఇతర శాఖల మంత్రులతోనూ భేటీ అయ్యే అవకాశం ఉంది.

# ఆనందరాజు మృతిపై చంద్రబాబు దిగ్భ్రాంతి

### వేగేశ్న ఫౌండేషన్ సేవలు మరువలేనివని వ్యాఖ్య

అమరావతి (చైతన్య రథం): రాజు వేగేశ్న ఫౌండేషన్ సంచాలకుడు వేగేశ్న ఆనందరాజు (67) మృతిపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఫౌండేషన్ ద్వారా ఆయన అందించిన సేవలు మరవలేనివన్నారు. దేవాలయాల్లో మౌలికవసతుల కల్పనకు విశేష కృషి చేశారని గుర్తు చేశారు.

దేవాలయాల్లో అన్న ప్రసాద సత్రాలు, తాగునీటి ప్లాంట్లు ఏర్పాటు చేశారని, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల హృదయాల్లో మంచిపేరు తెచ్చుకున్నారన్నారు. ఆనందరాజు మృతి తీరని లోటని చెబుతూ.. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన విశాఖపట్నంలోని పెదవాల్తేర్ డాక్టర్స్ కాలనీలో ఆదివారం తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

ఫౌండేషన్ నిర్వహణలో ఆనందరాజు కీలకంగా వ్యవహరిస్తూ.. దాని ద్వారా దేశంలోని వివిధ ఆలయాల్లో భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు రూ.కోట్లు వెచ్చించారు. రూ.77 కోట్లతో తిరుమలలో అన్నదాన సత్రం, రూ.27 కోట్లతో నీటిశుద్ధి ప్లాంట్ ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణకు ఏటా రూ.1.50 కోట్లు ఇస్తున్నారు. శిర్డీలోనూ నీటి ప్లాంట్ ఏర్పాటు చేశారు. తిరుపతి, ద్వారకా తిరుమలలో ఆసుపత్రులు నిర్మించారు. ఆయన స్వస్థలమైన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గణపవరంలో ఆరు ఎకరాల స్థలం కొనుగోలు చేసి.. పేదలకు ఇళ్ల స్థలాలు అందించారు.



# గొంతులు కోసే.. చెట్లు నరికే..

# గొడ్డలి వేట్లు వేసే లక్షణాలు జగన్ ముఠావే

## తన యజమాని లక్షణాల్ని నారావారికి అంటగట్టే వర్దెల్లి మురళి కుతంత్రం -24

అవినీతి విషపుత్రిక సాక్షి ఉద్యోగి వర్దెల్లి మురళి 6.7.2025 ఆదివారం సాక్షిలో 'చెట్టునే నరకనా.. మెడ కోసుకోనా..' అనే శీర్షికన నరుకుడు భాషతో చంద్రన్న పాలనపై అబద్ధాల దాడి చేశారు. తన యజమాని లక్షణాల్ని చంద్రబాబుకు అంటగట్టి.. రాసిన అబద్ధాలనే వందసార్లు రాస్తున్నారు. ఒకసారి అబద్ధాలకు, విద్వేష ప్రచారాలకు మోసపోయి చంద్రబాబును కాదని జగన్ పాలనలో ఎన్నివిధాల నష్టపోయారో ఆంధ్ర ప్రజలకు అనుభవం ఉంది. - జగన్ ముఠా అబద్ధాలకు మరోసారి మోసపోవడానికి ఆంధ్రులు సిద్ధంగా లేరు. స్వర్ణాంధ్ర 2047 సాకారం కోసం కూటమి పాలనను సుదీర్ఘంగా కాపాడుకొంటారు. అబద్ధాల్ని, విద్వేషాల్ని తిప్పికొడతారు.

### మామిడి రైతులపై మొసలికన్నీరు కారుస్తున్న జగన్ ముఠా..

జగన్ పాలనలో పెద్దిరెడ్డి జ్యూస్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో వైకాపా ఫ్యాక్టరీ యజమానులు మామిడి రైతుల్ని దోచుకొన్న అనుభవం చిత్తూరు జిల్లా రైతులు ఇంకా మరిచిపోలేదు. వారి పాలనలో మామిడి రైతులకు ఒక్క పైసా కూడా ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వలేదు.

నేడు కూడా సదుంలోని పెద్దిరెడ్డి ఫ్యాక్టరీలో కిలో మామిడికి రూ.3లే ఇస్తున్నారు. వైసీపీకి చెందిన సిజిఆర్ ఫుడ్స్, కాసా, సన్నిధి, ఆర్ఎంఎం వగైరా ఫ్యాక్టరీలన్నీ చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల్ని దోపిడీ చేస్తున్నాయి. ముందు వీరిచేత కిలో రూ.16లకు జగన్ కొనిపించగలరా? తమిళనాడు, కర్నాటకలోకి రూ.16లకు కొనుగోలు చేస్తున్నారని జగన్ ముఠా అబద్ధపు ప్రచారం చేస్తూ రైతుల్ని రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్నారు. తమిళనాడు,

- ఐదేళ్ళ పాలనలో ఒక్క పైసా కూడా మామిడి రైతుకు సబ్సిడీ ఇవ్వని జగన్
- కిలో మామిడికి రూ.3లే ఇస్తూ.. రైతును దోపిడీ చేస్తున్న పెద్దిరెడ్డి ఫ్యాక్టరీ
- తమ రాష్ట్ర మామిడిని ఏపీలో అమ్ముకునేందుకు అనుమతించాలని కర్ణాటక సీఎస్.. ఏపీ ప్రభుత్వానికి లేఖ
- తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకన్నా ఏపీలోని మామిడి రేట్లు ఎక్కువగా ఉన్నది నిజం
- మామిడి రైతుల పరామర్శ పేరుతో అలజడులు రేపి రాజకీయ లబ్ధికి జగన్ కుట్ర
- జగన్ పాలనలో ఏడాదికి 300 రైతు ఆత్మహత్యలు జరిగింది నిజం
- కూటమి ఏడాది పాలనలో జరిగిన రైతు ఆత్మహత్యలు 50లోపు మాత్రమే
- జగన్ పాలనలో సాగునీటి ప్రాజెక్టులు విధ్వంసం చేయగా.. నేడు శరవేగంగా నిర్మాణాలు
- 2014-19 చంద్రన్న పాలనలో ఇన్‌పుట్ సబ్సిడీ రూ.3,759 కోట్లు ఇవ్వగా.. జగన్ ఇచ్చింది రూ.1977 కోట్లు మాత్రమే
- చంద్రన్న పాలనలో డ్రిప్‌కు 90శాతం సబ్సిడీ ఇవ్వగా.. జగన్ దాన్ని రద్దు చేశారు
- రైతు ద్రోహి జగన్.. రైతు బాంధవుడు చంద్రన్న

కర్నాటకలలో కిలో రూ.2 లేదా రూ.3లకే కొనుగోలు చేస్తున్నారు. అందుచేతనే ఆ రాష్ట్రాల మామిడి రైతులు వారి దిగుబడులను ఏపీ తెచ్చున్నారు. ఏపీకి రాకుండా మన ప్రభుత్వం చెక్ పోస్టులను కట్టుదిట్టం చేసింది. అందువల్ల కర్నాటక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏపీ ప్రభుత్వానికి వారి మామిడిని అనుమతించాలని లేఖ వ్రాసినా.. మన ప్రభుత్వం అంగీకరించలేదు. దీన్నిబట్టి కర్నాటకలో రూ.16లకు కొంటున్నారనే కరుణాకరరెడ్డి ప్రచారం శుద్ధ అబద్ధమని స్పష్టమౌతున్నది. 2018లో చంద్రబాబు ప్రభుత్వం కిలో రూ.2.50లు, నేడు కిలోకు రూ.4లు సబ్సిడీ ఇచ్చి ఆదుకొన్నది. ఈ సీజన్‌లో మామిడి రైతులకు రూ.300 కోట్లు సబ్సిడీ ఇస్తుంది చంద్రబాబు ప్రభుత్వం ఒక్కటే.




### ధరల స్థిరీకరణ నిధి రూ.3,000 కోట్లపై మాట తప్పిన జగన్ పాలన

ధరల స్థిరీకరణకు రూ.3 వేల కోట్లు ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి మాట తప్పాడు జగన్. 2019-24 మధ్య ఐదేళ్లలో జగన్ ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీ కేవలం రూ.1977 కోట్లు మాత్రమే. 2014-19 మధ్య చంద్రబాబుకు రూ.3,759 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారు. నేడు కూడా మామిడితోపాటు మిర్చి, టుబాకో, టమోట, ఉల్లి వగైరా పంటలకు సబ్సిడీ ఇచ్చి కొనుగోళ్లు చేసింది. జగన్ పాలనలో 42 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయగా... చంద్రన్న ప్రభుత్వం ఇప్పటికే 58 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసింది. ఇందుకు జగన్ పెట్టిన ధాన్యం బకాయిలు రూ.1670 కోట్లతోపాటు రూ.13 వేల కోట్లు రైతుల బ్యాంకు ఖాతాలో కూటమి ప్రభుత్వం జమచేసింది. చంద్రబాబు లక్షవరకు సున్నా వడ్డీతోపాటు మూడు లక్షల రుణానికి పావలా వడ్డీ అమలు చేశారు. జగన్ పాలనలో లక్ష వరకే సున్నా వడ్డీ పరిమితం చేశారు. పావలా వడ్డీ రద్దు చేశారు. లక్ష నుంచి 3 లక్షల రుణాలకు చంద్రబాబు పాలనలో రూ.6వేలు వడ్డీ చెల్లిస్తే... జగన్ పాలనలో రూ.12 వేలు చెల్లించాల్సి వచ్చింది. డ్రిప్‌కు 90 శాతం సబ్సిడీ ఇవ్వగా... జగన్ ప్రభుత్వం దాన్ని పూర్తిగా రద్దు చేసింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చి రైతుల భూములు కబ్జా చేశారు. రైతుల పాస్ పుస్తకాలపై రాజముద్ర స్థానంలో జగన్ బొమ్మలు వేసుకున్నారు. చంద్రబాబు ప్రభుత్వం విపత్తుల సాయాన్ని రెట్టింపు చేసింది.

### బనకచర్లపై కేసిఆర్ వాదనను సమర్థిస్తున్న జగన్ ముఠా

జగన్ ఐదేళ్ళ పాలనలో రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ ఖర్చుపెట్టి, అందులో సాగునీటి ప్రాజెక్టులపై ఖర్చు చేసింది కేవలం రూ.32 వేల కోట్లు మాత్రమే. చంద్రబాబు ప్రభుత్వం 2014-19 మధ్య రూ.7 లక్షల కోట్ల బడ్జెట్ ఖర్చుచేసి... అందులో సాగునీటి ప్రాజెక్టులకు రూ.71 వేల కోట్లు ఖర్చు చేసింది. రూ.1600 కోట్లతో పట్టిసీమ ప్రాజెక్టు పూర్తిచేసి రూ.50 వేల కోట్ల దిగుబడులు సాధించింది. రాయలసీమ ప్రాజెక్టులపై చంద్రబాబునాయుడు రూ.12,500 కోట్లు ఖర్చు చేయగా... జగన్ ఖర్చు చేసింది రూ.2వేల కోట్లు మాత్రమే. నాడు జలయజ్ఞాన్ని ధనయజ్ఞం చేశారు. రివర్స్ టెండర్ పేరుతో పోలవరాన్ని విధ్వంసం చేశారు. ఇసుక మాఫియాతో అన్నమయ్య డ్యాంను వరదల్లో గల్లంతుచేసి.. 42మంది ప్రాణాలు పోగొట్టారు. డ్రిప్ ఇరిగేషన్‌ను నీరుగార్చారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పాడు చేశారు. చంద్రబాబు 6 లక్షలమంది కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వగా... జగన్ లక్ష మందికి మాత్రమే రైతు భరోసా ఇచ్చారు. కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే 2వ స్థానంలో ఉందంటే.. జగన్ రైతు ద్రోహి కాదా? చంద్రబాబు రైతు బాంధవుడిగా ఉన్నారు. నేడు ప్రాజెక్టులకు ఈ ఏడాది చంద్రబాబు ప్రభుత్వం రూ.18 వేల కోట్లు బడ్జెట్ కేటాయించింది. మూడేళ్లలో చాలావరకు పెండింగ్ ప్రాజెక్టులతోపాటు పోలవరం పూర్తి అవుతాయి. ప్రతి ఐదేళ్లలో.. రెండేళ్లు కృష్ణానదిలో నీటి కొరత ఏర్పడి కరవు వస్తోంది. రెండోవైపు గోదావరిలో 3 వేల టీఎంసీ నీరు సముద్రం పాలౌతున్నాయి. దిగువ రాష్ట్రం వరద జలాలను వాడుకునే హక్కును బచావత్ ట్రిబ్యునల్ కల్పించింది. గోదావరి వరద జలాలు బనకచర్లకు తరలించడం ద్వారా కరవురహిత ఆంధ్రప్రదేశ్ ఏర్పడుతుంది. నాడు రూ.1600 కోట్లు పట్టిసీమపై ఖర్చు చేస్తే నాడు అది వృధా ఖర్చని జగన్ ముఠా దుష్ప్రచారం చేసింది. అదే పట్టిసీమ ఇప్పటికే రూ.50 వేల కోట్లు అదనపు విలువగల దిగుబడులనిచ్చింది. బనకచర్ల కూడా ఇలాంటిదే. డబ్బు ముఖ్యం కాదు. నీళ్లు అమూల్యం. ఎవరు నిర్మిస్తున్నారనేది కాదు... వారికి నిర్మించే సామర్థ్యం ఉందా? లేదా? అనేదే ముఖ్యం. రాజకీయాలకంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం. బీఆర్ఎస్ వాదన కేవలం ప్రాంతీయ చిచ్చు ద్వారా రాజకీయలబ్ధి పొందాలనేది వారి కుతంత్రం. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు గోదావరి జలాలు ఉపయోగపడాలి గాని సముద్రం పాలు కాకూడదనేది చంద్రన్న లక్ష్యం.

### దుర్యోధనుడు, హిట్లర్ నాశనమైంది అసూయ, విద్వేషాలతోనే...

హైటెక్ సిటీ నిర్మాణం కాకమునుపు అక్కడ ఎకరం భూమి ఖరీదు రూ.5 లక్షలు కాగా... నేడు అదే ఎకరం వందల కోట్లు విలువ చేస్తుంది. అమరావతి నిర్మాణం ఒకదశకు వస్తే అక్కడ కూడా ఎకరం ఖరీదు కనీసం రూ.50 కోట్లకు చేరుకున్నా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. రైతులిచ్చిన అమరావతి మిగులు భూముల విలువ రూ.2 లక్షల కోట్లు. ఇందులో అమరావతి నిర్మాణానికి చేసిన అప్పులు పోగా... ఇంకా భారీగా మిగులుతుంది. ఆ మిగులు రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడటంతోపాటు 175 నియోజకవర్గాల బిడ్డలకు లక్షలాది ఉద్యోగాలు అమరావతిలో వస్తాయి. అమరావతి ఆంధ్ర సైబరాబాద్ అవుతుంది. అమరావతిపై విద్వేషం మానుకోకపోతే... హిట్లర్, దుర్యోధనుడు ఏమయ్యారో అదే అవుతుంది. నాడు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు 5 వేలు ఎకరాలు కేటాయిస్తే దాన్ని విమర్శలు చేసిన వారు ఇప్పుడేమంటారు? అమరావతి ఎయిర్ పోర్టును వ్యతిరేకించే వారు కూడా భవిష్యత్తులో ప్రజల ముందు దోషులుగా నిలబడక తప్పదు. చంద్రబాబు ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం సమపాళ్ళలో చేస్తుంది. స్వర్ణాంధ్ర 2047ను సాకారం చేస్తుంది. తెలుగువారిని అగ్రస్థానంలో నిలబెడుతుంది.



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

చైతన్యరథం

## నెల్లూరు వీఆర్ మున్సిపల్ హైస్కూల్...

# అంతర్జాతీయ ప్రమాణాలతో పునరుద్ధరణ

- ప్రారంభించిన మంత్రి నారా లోకేష్
- మంత్రి నారాయణతో కలిసి లాంఛనంగా ప్రారంభం
- ఘనస్వాగతం పలికిన స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది
- పాఠశాల మొత్తం కలియతిరిగి విద్యార్థులను ఉత్సాహపరిచిన మంత్రి లోకేష్



నెల్లూరు(చైతన్యరథం): నెల్లూరు నగరంలో వీఆర్ (వెంకటగిరి రాజావారి) మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఎంతో మంది ప్రముఖులు చదువుకున్న వీఆర్ హైస్కూల్ గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురై మూతపడింది. 1875లో నగరం నడిబొడ్డున 12 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన పాఠశాలలో స్థానికులతో పాటు పొరుగు జిల్లాల నుంచి వచ్చి ఎంతో మంది విద్యార్థులు చదువుకున్నారు. ఈ పాఠశాలలోనే చదువుకున్న పురపాలకశాఖ మంత్రి నారాయణ చొరవ తీసుకుని రూ.15కోట్ల వ్యయంతో పాఠశాలను ఆధునీకరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దిన వీఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌ను పురపాలక శాఖ మంత్రి నారాయణతో కలిసి మంత్రి నారా లోకేష్ సోమవారం ప్రారంభించారు. జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి.షరణితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పీ-4 స్ఫూర్తితో డీఎస్ఆర్ గ్రూప్స్ నిధులతో మూలాపేటలో బాలికల ఉన్నత పాఠశాల, వీపీఆర్ ఫౌండేషన్ నిధులతో ఆర్ఎస్ఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు శంకుస్థాపన చేశారు. ముందుగా కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, పాఠశాల సిబ్బంది ఘనస్వాగతం పలికారు.

### భిక్షాటన చేసే ఇద్దరు చిన్నారులకు అడ్మిషన్

వీఆర్ స్కూల్‌ను ప్రారంభించిన అనంతరం మంత్రి లోకేష్ ముందుగా..పాఠశాలలో తమకు చదువు చెప్పించాలని గత శనివారం కమిషనర్‌ను అభ్యర్థించిన ఇద్దరు చిన్నారులు సీహెచ్ పెంచలయ్య, వి.వెంకటేశ్వర్లకు అడ్మిషన్ ఫాంలు తన చేతుల మీదుగా ఏవో వెంకటరమణకు అందజేశారు. చిన్నారుల విద్యాభ్యాసానికి అండగా నిలుస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. చిన్నారులు కష్టపడి బాగా చదువుకోవాలని, భవిష్యత్‌లో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

### పాఠశాల మొత్తం కలియతిరిగి విద్యార్థులను ఉత్సాహపరిచిన మంత్రి లోకేష్

అత్యాధునిక వసతులతో ఏర్పాటుచేసిన వీఆర్ మున్సిపల్ హైస్కూల్ తరగతి గదులను మంత్రి లోకేష్ పరిశీలించారు. పాఠశాల మొత్తం కలియతిరిగి విద్యార్థులను, ఉపాధ్యాయులను ఉత్సాహపరిచారు. యాక్టివిటీ రూమ్, కెమిస్ట్రీ ల్యాబ్, బయాలజీ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, హైడ్రోపోనిక్స్ ల్యాబ్, రోబోటిక్ లాబ్, లైబ్రరీ, డాన్స్, మ్యూజిక్, డ్రాయింగ్ రూమ్‌లు పరిశీలించారు. ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరితో ఫొటో దిగారు. అనంతరం ఆధునిక సదుపాయాలతో ఏర్పాటుచేసిన పాఠశాల క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. క్రికెట్, వాలీ బాల్ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు.

### పేదరికం నుంచి బయటపడాలంటే విద్య ఒక్కటే ఏకైక సాధనం

పేదరికం నుంచి బయటపడాలంటే విద్య ఒక్కటే ఏకైక సాధనం అని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ప్రపంచాన్ని విద్య ఏ రకంగా మారుస్తుందని ఏడో తరగతి చదివే పర్ణిక్ సాయి ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్‌ను ప్రశ్నించారు. ఇందుకు మంత్రి సమాధానం ఇస్తూ.. మంచి ప్రశ్న అడిగావు. పేదరికం నుంచి బయటపడాలంటే విద్య ద్వారానే సాధ్యం. చదువు ద్వారానే ఉన్నతస్థానానికి వెళ్లగలం. ఎడ్యుకేషన్, ఇమ్మిగ్రేషన్ బలమైన సాధనాలు. నువ్వు కంపెనీ ప్రారంభించి పది మందికి ఉద్యోగాలు కల్పించాలని పర్ణిక్ సాయిని ఉత్సాహపరిచారు.

### వాల్ ఆఫ్ గ్రాటిట్యూడ్ అంటే ఏమిటి?


తరగతి గదుల పరిశీలన సందర్భంగా 'వాల్ ఆఫ్ గ్రాటిట్యూడ్' అంటే ఏమిటని ఐదో తరగతి విద్యార్థినిని మంత్రి లోకేష్ ప్రశ్నించారు. మనం ఈ స్థాయికి రావడానికి కారణమైన వారికి కృతజ్ఞతలు తెలపడం అని వివరించారు. తాను ఈ స్థాయికి రావడానికి తన తల్లి కారణమని ఈ సందర్భంగా చెప్పారు. ఆమే తనకు క్రమశిక్షణ నేర్పించారని, ఆమె వల్లే తాను ఈ స్థాయికి వచ్చానని మంత్రి భావోద్వేగానికి గురయ్యారు.

విద్యార్థులు తన చిత్రంతో రూపొందించిన ఆటన్ క్రాఫ్ట్‌పై మంత్రి లోకేష్ సంతకం చేశారు. కోయంబత్తూర్ తర్వాత వీఆర్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన రెండో హైడ్రోపోనిక్స్ ల్యాబ్‌ను మంత్రి పరిశీలించారు. విద్యార్థులకు హైడ్రోపోనిక్స్ విధానంపై ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. మట్టి లేకుండా నీరు, కొబ్బరి పీచుతో మొక్కలను పెంచడమే హైడ్రోపోనిక్స్ విధానం అంటూ విద్యార్థులు మంత్రి లోకేష్‌కు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.














# ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఏపీ విద్యావ్యవస్థ

- తీర్చిదిద్దుతామని మంత్రి లోకేష్ ఉద్ఘాటన
- మంత్రి నారాయణ కృషితో దేశంలోనే ఉత్తమంగా నెల్లూరు వీఆర్ హైస్కూలు
- రాజకీయ జోక్యంతో విద్యను భ్రష్టుపట్టించిన గతపాలకులు
- కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యారంగంలో సమూల మార్పులు
- నెల్లూరు వీఆర్ హైస్కూలు ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేష్



నెల్లూరు (చైతన్యరథం): రాబోయే రోజుల్లో ఏపీ విద్యావ్యవస్థను దేశంలోనే ఉత్తమంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. నెల్లూరులో సుమారు 15కోట్ల రూపాయలతో అభివృద్ధిచేసిన వీఆర్ స్కూలును మంత్రి లోకేష్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... నెల్లూరు వీఆర్ హైస్కూల్ దేశంలోనే నంబర్ వన్ మోడల్ స్కూల్‌గా అవతరిస్తుందన్నారు. ఈ పాఠశాలను దేశంలోనే ఆదర్శ వంతంగా తీర్చిదిద్దడానికి మంత్రి నారాయణ రూప కల్పన చేశారు. నెల్లూరు నగరంలోని వీఆర్ (వెంకట గిరి రాజా) ఉన్నత పాఠశాల 150 సంవత్సరాల చరిత్ర కలిగి ఉంది. 1875లో స్థాపించబడిన ఈ పాఠశాల నెల్లూరుకు గర్వకారణం. మంత్రి నారాయణ నాయ కత్వంలో వీఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల తిరిగి ప్రారంభించడం సంతోషకరమైన విషయం. ఇక్కడ చదువుకున్న చాలా మంది విద్యార్థులు ఉన్నత శిఖరాల ను అధిరోహించారు. స్వర్గీయ బెజవాడ గోపాల్‌రెడ్డి, ఎన్.జనార్దన్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు వంటి వారు ఈ పాఠశాల పూర్వవిద్యార్థులే. వీఆర్ స్కూలులోని సౌకర్యాలు చూసి నాకు ఆనందం కలుగుతోంది. మంగళగిరి నియోజకవర్గం నిడమర్రు లో కూడా ఇదేవిధంగా స్కూలును అభివృద్ధి చేస్తున్నాం. రాబోయే అయిదేళ్లలో వీఆర్ హైస్కూలు తరహాలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175నియోజకవర్గా ల్లో లీప్‌మోడల్ స్కూళ్లను అభివృద్ధి చేస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.

## నారాయణ చొరవతో ప్రపంచస్థాయి సౌకర్యాలు

మంత్రి నారాయణ వీఆర్ పాఠశాలలో 5 నుండి 10వ తరగతి వరకు చదివారు. చదువు పూర్తయ్యాక అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేశారు. వరల్డ్ క్లాస్ సౌకర్యాలతో ఆధునీకరించిన వీఆర్ పాఠశాలలో ఈఏడాది 1,050మంది నిరుపేద విద్యార్థులు డిజిటల్ విద్యను పొందుతారు. మాట నేర్పేది అమ్మ, నడక నేర్పే ది అమ్మ, బాధ్యత నేర్పేది అమ్మ. మనకోసం జీవి తాన్ని త్యాగం చేసేది అమ్మ. భూమి కంటే ఎక్కువ భారం మోసేది అమ్మ. అటువంటి తల్లుల రుణం తీర్చుకునేం దుకే తల్లికి వందనం పథకాన్ని ప్రవేశపెట్టాం. అ, ఆలు నేర్పేది ఉపాధ్యాయులు. పిల్లల జీవి తాల్లో సూపర్ హీరో టీచర్. పిల్లల భవిష్యత్తుకి పునాదివేసేది ఉపాధ్యా యులు. ఉపాధ్యాయులకు ఒక స్వార్థం ఉంటుంది, ఆయన పాఠాలు చెప్పిన అందరికీ ఫస్ట్ ర్యాంకు రావాలని, వారు ఉన్నత స్థానంలో ఉండాలని కోరు కుంటాడు. అందుకే మనకి ప్రతిరోజు కనిపించే దేవుడు ఉపాధ్యాయుడని మంత్రి లోకేష్ అన్నారు.

## పీ4 ద్వారా పేద కుటుంబాల దత్తత!

సంక్షేమంతోపాటు సమాజంలో పేదరికనిర్మూలనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పీ 4 విధానాన్ని తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా వీఆర్ స్కూల్ లోని అనేకమంది పేద విద్యార్థుల కుటుంబాలను దాత లు దత్తత తీసుకున్నారు. నారాయణ కుమార్తె శరణి స్వయంగా 20కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఇక్కడి విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల ద్వారా 4సెట్ల యూనిఫాంలు, సైకిళ్లను ఉచితంగా అందిస్తామ ని ప్రకటించారు. అడ్మిషన్లు ప్రారంభించిన మొదటి రోజే వెయ్యికి పైగా దరఖాస్తులు వచ్చాయి. అధిక డిమాండ్ కారణంగా పాఠశాల అడ్మిషన్లు లేవనే బోర్డునుఏర్పాటు చేసింది. ఇదిసానుకూల మార్పుకు స్పష్టమైన సంకేతం. వచ్చేఏడాది మరో వెయ్యిమంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తారు, భవిష్యత్తులో ఇంటర్మీ డియట్ స్థాయి వరకు ఉచిత విద్యనువిస్తరిస్తారు. మంత్రి నారాయణ విద్యార్థు లకు ఉచిత రవాణా, ఉద యం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ అందించడానికి కూడా ప్రణాళిక సిద్ధం చేశారు. పేద చిన్నారులు పెంచలయ్య, వెంకటేశ్వర్లు ఇక్కడ అడ్మిషన్ పొందినందుకు నేను వ్యక్తిగతంగా చాలా సంతోషిస్తు న్నాను. వారి ఉన్నత విద్యకు నేను పూర్తి బాధ్యత వహించి, అన్నివిధాలా అండగా నిలుస్తానని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి

ఎన్నికల సమయంలో వీఆర్ హైస్కూల్‌ను అంతర్జా తీయ ప్రమాణాలతో ఆధునీకరిస్తానని, స్థానిక విద్యార్థు లకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తానని మంత్రి నారాయణ హామీఇచ్చారు. ప్రజల ఆశీస్సులతో ఆయన ఎన్నికల్లో ఘనవిజయం సాధించి, మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక పాఠశాలను తిరిగి తెరిపించి, ఆధునీకరిం చడం ద్వారా తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు. రాత్రి 10గంటల సమయంలో కూడా నాకు ఫోన్ చేసి వెంటపడి ఈ స్కూలు అనుమతులు సాధించుకున్నారు. నెల్లూరు వీఆర్ స్కూలులో నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ సీఎస్ఆర్ నిధులతో రూ.15 కోట్ల విలువైన పనులను చేపట్టడానికి ముందుకు వచ్చింది. ఈ పనులను మంత్రి నారాయణ వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ... వేగంగా పూర్త య్యేలా చూసుకున్నారు. నారాయణ రెండవ కుమార్తె, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ శరణి ఆరునెలల పాటు అహర్నిశలు కష్టపడి అభివృద్ధి చేశారు. పిల్లల్లో విద్యపట్ల ఆసక్తిని రేకెత్తించేలా ఒక శక్తివంతమైన అభ్యాస వాతావరణాన్ని వీఆర్ స్కూలులో సృష్టించారు. డిజిటల్ తరగతి గదులను ఏర్పాటుచేశారు. దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా పర్యావరణ పరిరక్షణకు హైడ్రోపోనిక్ వ్యవస్థల వంటి సాంకేతికతలను ప్రవేశ పెట్టారు. నృత్యం,సంగీతం, డ్రాయింగ్ రూములు, ఆట స్థలం, రోబోటిక్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేశారని మంత్రి లోకేష్ వివరించారు.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లు

దురదృష్టవశాత్తు చారిత్రాత్మక వీఆర్ పాఠశాలను గత ప్రభుత్వ హయాంలో మూసివేశారు. మంత్రి నారాయణ తాను చదివిన పాఠశాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని తిరిగి ప్రారంభించారు. నిరుపేద పిల్లలకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు వీలుగా పాఠ శాలలో మౌలిక సదుపాయాలను అంతర్జాతీయ ప్రమా ణాలకు అప్‌గ్రేడ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కేవలం ఒక సంవత్సరంలోనే విద్యారంగంలో గణనీయ మైన మార్పులు తెచ్చాం. ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలలతో పోటీ పడుతున్నాయి. వీఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో ఆధునిక తరగతి గదు లు, రక్షిత తాగునీటి సౌకర్యం, స్మార్ట్ బోర్డులు, తదితర సౌకర్యాలన్నీ అందుబాటులోకి వచ్చాయి. ఉపాధ్యాయ కొరతలేకుండా తగిన సంఖ్యలో టీచర్లను నియమిం చారు. 2014-19నడుమ మంత్రి నారాయణ నెల్లూరు లో రూ.5,250కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేశారు. 2024 ఎన్నికల సమయంలో ఆయన 84,000ఇళ్లను స్వయంగా సందర్శించి ప్రజా సమస్య లను తెలుసుకున్నారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## విద్యాశాఖను సవాలుగా స్వీకరించా

నాకు సవాళ్లు అంటే ఇష్టం. ఎవరూ కోరుకోని విద్యాశాఖను సవాలుగానే స్వీకరించా. గత 37 సంవ త్సరాలుగా గెలవని మంగళగిరిని ఎంచుకుని మొదటి ప్రయత్నంలో ఓడిపోయా, ఆ తర్వాత పట్టుదలతో పని చేసి గత ఏడాది ఎన్నికల్లో రాష్ట్రంలోనే 3వ అతిపెద్ద మెజారిటీతో గెలుపొందాను. విద్యాశాఖను ప్రక్షాళన చేయడమే నా తదుపరి లక్ష్యం. నేను బాధ్యతలు స్వీక రించినప్పుడు ఈ శాఖలో విద్యార్థులకు సంబంధించిన సరైన డేటా కూడా లేదు. గుడ్లు, చిక్కీలు, యూనిఫాం లు... ఇలా ప్రతి అంశంలో రాజకీయ జోక్యంతో భ్రష్టు పట్టించారు. మేం అధికారంలోకి వచ్చాక విద్యా రంగా న్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని నిర్ణయించాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు మీద విద్యా కిట్‌లు అందించాం, డొక్కా సీతమ్మ పేరు మీద సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనంపెడుతున్నాం. ప్రపంచస్థాయి ప్రమా ణాలకు అనుగుణంగా కేజీ టు పీజీ పాఠ్యాంశాల్లో మార్పులు తెచ్చాం. చిన్నారుల సమగ్ర విద్యాభ్యాసం కోసం లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్(LEAP) మోడల్‌ను ప్రవేశపెట్టాం. వన్ క్లాస్-వన్ టీచర్ విధా నంతో 9,600మోడల్ ప్రైమరీ స్కూళ్లు ఏర్పాటుచేశాం. తల్లికి వందనం పథకం కింద 67.27లక్షలమంది విద్యార్థుల తల్లుల ఎకౌంట్లకు రూ.10వేల కోట్లు జమ చేశామని మంత్రి లోకేష్ తెలిపారు.

## విలువలతో కూడిన విద్యకు ప్రాధాన్యత

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించి, ఇటీవలే విజయవంతంగా అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించాం, త్వరలో ఉపాధ్యా య నియామకాలు చేపట్టబోతున్నాం. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ ద్వారా అత్యంత పారదర్శకంగా 67,732 మంది ఉపాధ్యాయుల బదిలీలు, 4,477మందికి పదో న్నతులు కల్పించాం. రాష్ట్రవ్యాప్తంగా మెగా పీటీఎం కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తూ విద్యాప్రమాణాల మెరుగుదలకుతల్లిదండ్రుల సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నాం. ఈ నెల 10వ తేదీన మెగా పీటీఎం నిర్వహిస్తున్నాం. విలువలతో కూడిన విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావుచే నైతిక విద్యపై పుస్తకాలు, వీడియోలు తయారుచేసి విద్యార్థులకు అందిస్తున్నాం. తరగతి గది నుంచే మహిళలను గౌరవించే పాఠ్యాంశాల బోధనతో పాటు, వారికి పాఠశాలల్లో సురక్షితమైన వాతావరణం కల్పిస్తున్నాం. పాఠ్యాంశాల్లో ఇంటిపనులు స్త్రీ, పురుషు లకు సమానంగా ఉండేలా చర్యలు తీసుకున్నాం. ప్రతి శనివారం నో బ్యాగ్ డే గా ప్రకటించి, ఆ రోజున యోగా, క్రీడలు వంటి విద్యేతర కార్యక్రమాలపై దృష్టి సారించేలా చర్యల చేపట్టాం. ఇంటర్మీడియట్ విద్యలో కీలక సంస్కరణలను అమలు చేస్తున్నాం. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. సుమారు లక్ష మంది విద్యార్థులకు నీట్/జెఇఇ పరీక్ష లకు మెటీరియల్‌తోపాటు శిక్షణ అందిస్తున్నాం. రాష్ట్రం లో రాబోయే నాలుగేళ్లలో నూరుశాతం అక్షరాస్యతను సాధించడానికి ప్రాజెక్టు అక్షర ఆంధ్రను ప్రారంభిం చాం. కేజీ నుంచి పీజీ వరకు విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేపట్టాం. విద్యావ్యవస్థలో సంస్కరణల కోసం ఉపాధ్యాయులు, అధికారుల సమష్టి కృషితో, పట్టుదల తో పనిచేస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, ఎన్ఎండి ఫరూక్, పొంగూరు నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జిల్లాకు చెందిన శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు పాల్గొన్నారు.





చైతన్యరథం

# పనిచేసే వారికే పదవులు

- ఈ విషయంలో రాజీ లేదు
- నెలాఖరులోగా మార్కెట్ యార్డు పదవులు, దేవాలయ కమిటీల భర్తీ
- ఎంతోమంది కార్యకర్తల త్యాగాల ఫలితమే నేటి మన అధికారం
- నిర్ణయాల్లో తప్పులుంటే సరిదిద్దుకుంటాం
- కార్యకర్తల గొంతు వినడానికి సిద్ధంగా ఉన్నాం
- నెల్లూరు ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్




నెల్లూరు(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీలో పని చేసే వారికి, కష్టపడేవారికే పదవులు ఇస్తాం.. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తిలేదు.. కేడర్‌ను బలో పేతం చేసేందుకు కార్యక్రమాలు రూపొందిస్తున్నాం.. గతంలో మాదిరి మరోసారి నష్టపోవడానికి సిద్ధంగా లేం.. 4 నెలలకోసారి యావత్ కేడర్ ప్రజల్లోకి వెళ్లేలా కార్యక్రమాలను రూపొందిస్తున్నామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టంచేశారు. నెల్లూరు నగరంలోని అనిల్ గార్డెన్స్‌లో సోమవారం జరిగిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జర గనీయొద్దన్నారు. తప్పులు జరిగితే సరిదిద్దుకుంటాం. చంద్రబాబు కూడా చెబితే వింటారు, నాలుగోసారి సీఎం అయినా వినడానికి సిద్ధంగా ఉన్నారు. కార్య కర్తల అభీష్టం మేరకు ఈ నెలాఖరులోగా మార్కెట్ కమి టీలు (ఏఎంసీలు), దేవాలయ కమిటీలు పూర్తిచేస్తాం. కోటిమంది సభ్యులుగల అతిపెద్ద కుటుంబం తెలుగు దేశం పార్టీ. సొంత కార్యకర్తలను కారు కింద తొక్కేసిన నేత రాష్ట్రంలో ఉన్నారు. కనీసం ఇంటికి వెళ్ళి పరా మర్శించడానికి కూడా జగన్‌కి మనస్సు రాలేదు. అదే మన అధినేత చంద్రబాబు కందుకూరు వెళ్లినపుడు తొక్కిసలాట జరిగితే ఇంటింటికీ వెళ్లి క్షమాపణ చెప్పా రు. మనకి వాళ్లకు వ్యత్యాసం అదే. ఈ రోజు మన అధికారంవెనుక ఎంతోమంది త్యాగాలు దాగిఉన్నాయి. చంద్రబాబుని 53రోజులు జైలుకు పంపి వేధించారు, పోలీసులు నాపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారు. ఇప్పుడు అధికారంలో ఉన్నాం కాబట్టి సెల్యూట్ చేస్తున్నారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే ఆలోచించి ముందుకు సాగాలని యువనేత లోకేష్ ఉద్బోధించారు.

## ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

యువగళం పాదయాత్రలో చాలామంది నాతో నడి చారు. మార్పు నెల్లూరు నుంచే మొదలైంది. పాద యాత్రలో ప్రధానంగా పనిచేసిన వారిని గుర్తించాలని నన్ను కోరారు. సభ్యత్వ నమోదు, మన టీడీపీ వంటి పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించిన ఉత్తమ కార్యకర్తలతో గత ఏడాదికాలంగా సమావేశమ వుతున్నా. కార్యకర్తలు చెప్పేది నాయకులు వినాలి. కార్యకర్తే అధినేత అని నమ్మివారికి పెద్దపీట వేస్తు న్నాం. 2013నుంచి పార్టీలో నేను క్రియాశీలకంగా ఉన్నా.

ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్య క్రమాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలి. పార్టీ పిలుపు ఇచ్చే కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయాలి. ప్రతిపక్షంలో ఉండగా టెక్నాలజీ జోడించి కార్యక్రమా లు నిర్వహిస్తే ఫలితాలు వచ్చాయి. అధికారంలోకి వచ్చాక కూడా అదే ఒరవడి కొనసాగిస్తున్నాం. గత ఏడాది కాలంలో సభ్యత్వ నమోదు తర్వాత సుపరి పాలన - తొలి అడుగు కార్యక్రమం మాత్రమే పార్టీ చేపడుతోంది. పార్టీ కార్యకర్తలంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములై కూటమి ప్రభుత్వం సాధించిన విజయా లను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

## ఇబ్బందులున్నా హామీలు అమలుచేస్తున్నాం

ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నాం. ఒకే ఒక్క జీఓతో రూ.10వేలకోట్లు తల్లుల ఖాతాల్లో వేశాం. డబ్బులివ్వడమే కాదు, తల్లులను గౌరవించాలి. కార్య కర్తలంతా ప్రజలతో మమేకం కావాలి. క్రమ శిక్షణ, పట్టుదలతో పార్టీ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లా లి. కుటుంబం అన్నాక సమస్యలుంటాయి, కలసి కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకుందాం. పార్టీలో సంస్కరణల కోసం.. జగన్‌తో పోరాడినదాని కంటే 5 రెట్లు ఎక్కువగా పార్టీలో పోరాడతా. సమస్యలుంటే నాలుగుగోడల మధ్య చర్చిద్దాం. నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడదాం.చంద్రబాబు నియోజకవర్గాలకు వెళ్లి నపుడు కూడా కార్యకర్తలను కలుస్తున్నారు, పార్టీ వ్యవ స్థలో మార్పులు తెచ్చాం. నిరంతరం పార్టీ కేడర్ నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం. క్షేత్రస్థాయిలోకి వెళ్లందే సమ స్యలు తెలియవని యువనేత లోకేష్ అన్నారు.

## సుపరిపాలనలో - తొలి అడుగు విజయవంతం చేయండి

సుపరిపాలనలో-తొలి అడుగు విజయవంతం చేయాల్సిన బాధ్యత మీపై ఉంది.త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం, ఈ ఏడాదిలోనే నిరు ద్యోగ భృతి కూడా ఇస్తాం. మెగా డీఎస్సీలో 16,347 టీచర్ పోస్టులు భర్తీచేస్తున్నాం. మిగిలిన ప్రభుత్వ ఉద్యో గాలు కూడా పద్ధతి ప్రకారం భర్తీచేస్తాం. అయిదేళ్లలో రాని కంపెనీలు గత 12 నెలల్లో రాష్ట్రానికి వచ్చాయి. ఎప్పుడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నాం. మంత్రివర్గంలో 17మంది కొత్తవాళ్లు ఉన్నారు.అయినా మంత్రులందరం తరచూ కూర్చొని క్షేత్రస్థాయి సమస్య లు తెలుసుకుంటున్నామని మంత్రి లోకేష్ చెప్పారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగూరి నారాయణ, ఎన్ఎండి ఫరూక్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బీద రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.





# వేగేశ్న ఫౌండేషన్ ఆనందరాజు సేవలు చిరస్మరణీయం

**- మంత్రి లోకేష్ సంతాపం**

అమరావతి (చైతన్యరథం): వేగేశ్న ఫౌండేషన్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఎనలేని సేవలు అందించిన ఫౌండర్ మెంబర్ ఆనంద రాజు మృతి పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.


ఫౌండేషన్ ద్వారా ఆసుపత్రులు, ఆలయాలు, పాఠశాలల్లో ఎన్నో సౌకర్యాలు కల్పించారని కొనియాడారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాలలో స్థానం సంపాదించుకున్న ఆనంద రాజు సేవలు చిరస్మరణీయం అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు.

# మాస్టారూ.. మీరు సూపర్

- ఉపాధ్యాయుడికి మంత్రి లోకేష్ అభినందనలు
- విద్యార్థులు స్కూల్‌కు వచ్చేందుకు సొంత ఖర్చుతో కాలిబాట వంతెన

అమరావతి (చైతన్యరథం): విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా రాకపోవడానికి కారణం సరైన మార్గం లేకపోవడమేనని గుర్తించిన ఓ ఉపాధ్యాయుడు.. ఆ సమస్యను తన సొంత ఖర్చుతో పరిష్కరిం చడంపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు.

పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే మార్గదర్శి.. పిల్లలు బడికి వెళ్లేందుకూ మార్గం చూపించారం టూ ప్రశంసించారు. సూపర్ సార్ మీరు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు శివారు సూరం పేట ప్రాథమిక పాఠశాలకు వెళ్లేందుకు దారి లేకపోవడంతో తన సొంత నిధుల తో కాలిబాట వంతెన ఏర్పాటు చేయిం చిన టీచర్ అనిశెట్టి సీతారామరాజుకి అభినందనలు అనిఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. ఈ అంశంపై 'పాఠాలు చెప్పే మాస్టారు.. పాఠశాలకు బాట వేశారు!' శీర్షికన పత్రికలో వచ్చిన కథనాన్ని మంత్రి లోకేష్ షేర్ చేశారు.


ఉపాధ్యాయుడు నిర్మించిన కాలిబాట వంతెన

పాఠాలు చెప్పే మాస్టారు.. పాఠశాలకు బాట వేశారు!

పాఠశాలకు రావడానికి సరైన మార్గం లేకపోవడమే విద్యార్థుల హాజరు పడిపోవడానికి కారణ మని తెలుసుకున్న ఉపాధ్యా యుడు.. ఆ సమస్యను తన సొంత ఖర్చుతో పరిష్కరించారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు

# జనం బుద్ధిచెప్పినా మారని జగన్‌రెడ్డి తీరు

- పరామర్శకు వెళ్లి ముగ్గురిని చంపారు
- నిబంధనలు పాటించమంటే ఎదురుదాడి
- కారు కింద కార్యకర్త పడితే కనీసం దిగి చూడలేదు
- తెలుగుదేశం పార్టీ గుండెచప్పుడు కార్యకర్త
- సమస్యలు తెలుసుకునేందుకే కార్యకర్తలతో సమావేశాలు
- టీడీపీ కార్యకర్తలు అలక మానుకోవాలి, ప్రజలకు దగ్గరవ్వాలి
- నెల్లూరు పట్టణ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి నారా లోకేష్



నెల్లూరు (చైతన్యరథం): ప్రతిపక్షంలో ఉన్నా మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిలో మార్పు రాలేదని, ఇప్పటికీ హెలికాప్టర్లలోనే తిరుగుతున్నారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తప్పుబట్టారు. నెల్లూరు నగరంలోని అనిల్ గార్డెన్స్‌లో నెల్లూరు పట్టణ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎక్కడికి వెళ్లినా మనుషుల్ని చంపుకుంటూ వెళ్తున్నారని విమర్శించారు. పల్నాడు జిల్లా పర్యటనలో ఒకరిని పరామర్శించడానికి వెళ్లి ముగ్గురిని చంపారు. ఒకరిని కారు కింద పడేసి చంపారు.రెండో వ్యక్తి ఊపిరాడక చనిపోయారు. మూడో వ్యక్తి అంబులెన్స్‌లో ఇరుక్కుపోయారు. జన సమీకరణ మనం చేయలేక కాదు. మనవల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదనే మన ఆలోచన. కార్యకర్త జగన్ కారు కిందపడితే కనీసం దిగి చూడలేదు. కార్యకర్తను రోడ్డున పక్కన పడేసి వెళ్లిపోయారు. దిగి చూసి ఆసుపత్రికి పంపించి ఉంటే బతికేవాడు. ఆ తరువాత పరామర్శ పేరుతో బాధిత కుటుంబాన్ని జగన్ వద్దకు పిలిపించుకున్నాడు. కనీసం వారిని కూర్చోపెట్టలేదు. గ్లాస్ మంచినీరు అయినా ఇచ్చారో.. లేదో? నిలబెట్టి భుజాలు తట్టి వెళ్లిపోయారు. వైసీపీ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బ్లేడ్ బ్యాచ్‌ను, గంజాయి బ్యాచ్‌ను ప్రోత్సహిస్తున్నారు. జగన్ తండ్రి హయాంలోనే 164 మంది టీడీపీ కార్యకర్తలను చంపారు. అప్పుడే భయపడలేదు, మీ రప్పా,రప్పాకు భయపడతామా?ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు బయటకు రాకుండా ఇంటి గేటుకు తాళ్లు కట్టిన సంగతి మర్చిపోయి ఇప్పుడు వైసీపీ నేతలు మాట్లాడతున్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా ప్రజల్లో తిరిగే హక్కు ఉంటుది. అయితే ఆ పేరుతో మనుషులను చంపుతున్నారు. నిబంధనలు పాటించమంటే ఎదురుదాడి చేస్తున్నారు. చిన్నసందులో వెళ్తా, మరో ముగ్గురిని చంపుతా అంటున్నారు. ప్రతిపక్షంలో ఉన్నా జగన్‌రెడ్డిలో మార్పు రాలేదని మంత్రి లోకేష్ అన్నారు.

### తెలుగుదేశం పార్టీ గుండెచప్పుడు కార్యకర్త

తెలుగుదేశంపార్టీ గుండెచప్పుడు కార్యకర్త. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారు. అంజిరెడ్డి తాత, మంజులారెడ్డి, తోట చంద్రయ్య, చెన్నుపాటి గాంధీలే నాకు స్ఫూర్తి. కార్యకర్తల పోరాటాన్ని విస్మరించకూడదు. నన్ను అనేక విధాలుగా అవమానించారు. 164 సీట్లతో రికార్డ్ బ్రేక్ చేశాం.

దేశ చరిత్రలో లేని విధంగా 94శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుంది. ఇందుకు కారణం కార్యకర్తలే. నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తలను కలిసిన తర్వాతే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం. కార్యకర్తల సమస్యలు తెలుసుకునేందుకే సమావేశాలు ఏర్పాటుచేస్తున్నాం. ఏదైనా నిర్ణయంలో ఇబ్బందులు ఉంటే వెనక్కి తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నాం. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలి. నేడు పోలీసులు మనకు సెల్యూట్ చేస్తున్నారు. ఇదే పోలీసులు మనం ప్రతిపక్షంలో ఉండగా ఇబ్బందులకు గురిచేశారని మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

### టీడీపీ కార్యకర్తలు అలక మానుకోవాలి

మనకు ఉన్న పెద్ద జబ్బు అలగడం. పార్టీలో సంస్కరణల కోసం నేను పోరాడుతున్నా. కొన్ని నిర్ణయాలు తప్పు కావచ్చు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడుతున్నా. ఒక్కసారి అధినేత చంద్రబాబు నిర్ణయం తీసుకున్న తర్వాత తలవంచి పనిచేస్తా. పార్టీ ఫస్ట్, కార్యకర్తలు ఫస్ట్. కార్యకర్తలు అలక మానుకోవాలి. మన సమస్యలు కలిసికట్టుగా కూర్చొని మనమే పరిష్కరించుకోవాలని మంత్రి లోకేష్ సూచించారు.

### అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. తల్లికి వందనం అమలుచేశాం. అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేశాం. దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. పెద్దఎత్తున పెన్షన్లు అందజేస్తున్నాం. డీఎస్సీ ద్వారా ఆగస్ట్ నాటికి ఉపాధ్యాయ నియామకాలు చేపడతాం. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశాం. రూ.2వేల కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టాం. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. టీసీఎస్, కాగ్నిజెంట్, రిఫైనరీ, తదితర భారీ పరిశ్రమలు వస్తున్నాయి. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యం అందిస్తున్నాం. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ అందిస్తున్నాం. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి.జగన్‌రెడ్డి అహంకారం వల్లే 151 సీట్లు 11అయ్యాయనేది గుర్తుంచుకోవాలి. ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడాలి. బాధ్యతగా పనిచేయాలి. మార్పుకోసం, ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చామని గుర్తుంచుకోవాలన్నారు.

సమన్వయ సమావేశం అనంతరం దాదాపు 1500 మందిని మంత్రి లోకేష్ కలిశారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కరించి అండగానిలుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రతిఒక్కరితో కలిసి ఫొటోలు దిగారు.

ఈకార్యక్రమంలో మంత్రి పి.నారాయణ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బీద రవి చంద్ర యాదవ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ఛైర్మన్ కేపీ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.










చైతన్యరథం

# చంద్రబాబు ఆరోగ్యమే రాష్ట్రానికి శ్రీరామరక్ష

- అందుకే ఆరోగ్యం రొట్టె స్వీకరించా
- రొట్టెల పండుగ కోసం కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చుపెట్టింది
- తెలుగువారు ఎక్కడున్నా సంతోషంగా ఉండాలి
- నెల్లూరులో బారా షహీద్ దర్గా రొట్టెల పండుగలో పాల్గొన్న మంత్రి





నెల్లూరు (చైతన్యరథం): రొట్టెల పండుగ కోసం కూటమిప్రభుత్వం రూ. 10కోట్లు ఖర్చుపెట్టిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మత సామరస్యానికి ప్రతీకైన నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గా రొట్టెల పండుగలో మంత్రి నారా లోకేష్ సోమవారం పాల్గొన్నారు. ముందుగా దర్గా ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు కూటమి ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం బారా షహీద్ దర్గాను మంత్రి లోకేష్ సందర్శించారు. ముస్లిం మత పెద్దలు నారా లోకేష్‌కు గలఫ్‌ను అలం కరించారు. దర్గాలో ఉన్న మహ్మద్ ప్రవక్త అనుచరులు 12 మంది అమరవీరుల చిహ్నాలపై చాదర్‌లను కప్పి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్వర్ణాల చెరువులో ఆరోగ్యం రొట్టెను మంత్రి లోకేష్ స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమా వేశంలో మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులమతాలకు అతీతంగా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని చక్కటిపాలన అందిస్తున్నామన్నారు. 2014-19 మధ్య రొట్టెల పండుగ అద్భుతంగా జరిగేది. ఆనాడు నారాయణ మంత్రిగా ఉన్నప్పుడు నిధులు కేటాయించారు. అనేక పనులు చేపట్టారు. ఈ సారి కూడా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. రూ.10 కోట్లు ఈ కార్యక్రమం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చుపెట్టిందని మంత్రి లోకేష్ తెలిపారు.

### చంద్రబాబు ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రం సుభిక్షం

టీడీపీ,కూటమి ప్రభుత్వం ఆలోచన ఒక్కటే..తెలుగు వారు ఎక్కడున్నా సంతోషంగా ఉండాలి.ఈ రోజు రొట్టెల పండుగలో ఏ రొట్టె తీసుకోవాలనేది బాగా చర్చించాం. చంద్రబాబు ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రం సుభిక్షం గా ఉంటుందని నేను బలంగా నమ్ముతాను. దేవుడు ఆరోగ్యంగా చూసుకోవాలనే లక్ష్యంతో మేమంతా ప్రార్థిస్తూ ఉంటాం.

అందుకే ఆరోగ్యం రొట్టెను తీసుకు న్నాను. ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ కూటమి ప్రభుత్వానికి ఉండాలి. ఏ బాధ్యతతో అయితే ప్రజలు గెలిపించారో దానిని నెరవేరుస్తాం. అహర్నిశలు ప్రజల కోసం పనిచేస్తాం. ఎక్కువ మంది మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు ఉన్నారు. మంత్రివర్గంలో 17మంది కొత్త వారు ఉన్నారు. కసితో పనిచేయాలనే లక్ష్యంతోఉన్నాం. సుపరిపాలనలో తొలి అడుగువేశాం.నాలుగేళ్లలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపడుతుందని మంత్రి లోకేష్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో మంత్రి పి.నారాయణ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.














## క్వాంటమ్ గేట్ వే హబ్‌గా అమరావతి

### క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్‌కు ప్రభుత్వం ఆమోదం

అమరావతి (చైతన్యరథం): అమరావతి (చైతన్యరథం): ఆమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్‌ను ఏపీ ప్రభుత్వం ఆమోదించింది. గత నెల 30న విజయవాడలో నిర్వహించిన క్వాంటమ్ వ్యాలీ వర్క్‌షాప్‌లో చేసిన డిక్లరేషన్‌కు ఆమోదం లభించింది. ఈ మేరకు ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అమరావతిని క్వాంటమ్ గేట్ వే హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్‌ను రూపొందించారు. క్వాంటమ్ పరిశోధన, ఆవిష్కరణ, అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. దేశంలోనే అతి పెద్ద క్వాంటమ్ బెడ్‌గా క్వూ-చిప్- ఇన్‌ను వచ్చే 12 నెలల్లో అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2035 నాటికి ప్రపంచ క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధే లక్ష్యమని ఉత్తర్వుల్లో ప్రభుత్వం వెల్లడించింది. 2026లో ప్రారంభమయ్యేఅమరావతి క్వాంటమ్ అకాడమీ ద్వారా శిక్షణ, ఫెలోషిప్‌లు అందజేయాలని నిర్ణయించినట్లు తెలిపింది.

## సుపరిపాలనలో తొలి అడుగే విజయవంతం

### - లింగాల గ్రామంలో ఇంటింటి ప్రచారంలో టీడీ జనార్ధన్

లింగాల (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం తన ఏడాది సుపరి పాలనలో తొలి అడుగులోనే విజయం సాధించినట్లు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాజకీయ కార్యదర్శి టీడీ జనార్ధన్ తెలిపారు. సోమవారం సాయంత్రం తన స్వగ్రామం ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం లింగాల గ్రామంలో సుపరిపాలంలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకున్న పరిపాలనా అనుభవంతో అనేక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని అనతి కాలంలోనే గాడిలో పెట్టినట్లు పేర్కొన్నారు. అనేక సంక్షోభాలను ఎదుర్కొని





సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించి ఇప్పటికే రాష్ట్రాన్ని పలు రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తన ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకాన్ని ప్రతి బిడ్డకు వర్తింపజేసినట్లు తెలిపారు. ఇప్పటికే దీపం పథకం ద్వారా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నట్లు, అన్న క్యాంటీన్లను పునరుద్ధరింప చేసినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో ప్రతినెలా మొదటి తేదీనే 65 లక్షల మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను ఇండ్ల వద్దనే అందజేస్తున్నామని, ఇది ఒక చరిత్రగా పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం, యువతకు ఉద్యోగ కల్పన, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పై దృష్టి సారించినట్లు తెలిపారు. రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే లక్ష్యంగా రహదారులను విస్తరించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను కూటమి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.

రైతు సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీడీ జనార్ధన్ గ్రామంలో ఇంటింటికి కాలినడకన వెళ్తూ గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా మండలంలో ఉన్న డ్వాక్రా గ్రూప్‌ల బుక్ కీపర్లు తమ సమస్యలను పరిష్కరించాలంటూ జనార్ధన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీడీ జనార్ధన్ తల్లికి వందనం పథకంపై లబ్ధిదారుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

# ‘మామిడి’పై మొసలి కన్నీరు!?

నీతిమాలిన పాలనతో పోగొట్టుకున్న అధికారం తిరిగి రాదని తెలిసీ.. జగన్‌రెడ్డి అధికారం కోసం అర్రులు చాస్తున్నారు. దయామయుడి ముసుగులో మొసలి కన్నీరు కారుస్తూ మామిడి రైతుకు మద్దతంటూ బయలుదేరాడు. ఆయన దిగిపోవడమే రైతుకు కష్టమొచ్చినంత కపట నాటకాన్ని పబ్లిక్‌లో ప్రదర్శిస్తున్నారు. అసమర్థ జగన్ పాలనలో -నమ్ముకున్న నాగలే రైతు మెడకు ఉరి కొయ్యలయ్యాయన్న విషయం గుర్తులేనట్టే మాట్లాడుతుండటం మరీ విడ్డూరం! గద్దెనుంచి దించేసిందే ప్రజలు, రైతులన్న విషయాన్ని విస్మరించి.. రైతు పక్షపాతి ముసుగులో పొగాకు, మామిడి రైతుకు మద్దతు పేరిట సరికొత్త నాటకానికి తెరతీయడం ప్రజలు గ్రహించలేనిదేమీ కాదు. అధికారంలో ఉన్నప్పుడు పరదాలు కట్టుకొని తిరిగి.. ప్రజలు, రైతుల ముఖం చూడటానికే ఇష్టపడని పెద్దమనిషి -నేడు రైతులపట్ల మొసలి కన్నీరు కార్చడం జగన్‌కు అలవాటైన రాజకీయమే. ఐదేళ్లు అధికారంలోకి ఉండి మామిడి రైతుకు చేసిన మేలేమిటో ఆత్మ పరిశీలన చేసుకోవాలి. రైతు జీవితాన్ని నాశనం చేసి, మొత్తంగా సాగు రంగాన్నే సంక్షోభంలోకి నెట్టిన జగన్‌రెడ్డి.. ఉన్నపళంగా రైతు బాంధవుడి అవతారం ఎత్తితే.. అమాయక రైతులు ఆయనవెంట పరుగులు తీస్తారనుకోవడం అత్యాశే. 2019లోనూ రైతు సమస్యలపై కన్నీరు కార్చి.. గద్దెనెక్కగానే దగాకు పాల్పడిన జగన్‌రెడ్డి వాస్తవిక నైజం రైతాంగం మర్చిపోయేంత చిన్నదేం కాదు. లెక్కకు మిక్కిలిగా ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాల ఉసురు తగలడం వల్లే.. 2024 ఎన్నికల్లో ప్రతిపక్ష హోదాకూ నోచుకోని ఫలితం దక్కిందన్నది వాస్తవం!

జగన్ ఐదేళ్ల పాలనలో మామిడి రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. మామిడి పంటకు సరైన ధర లేదు. కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ యూనిట్లు లేవు. మార్కెట్ వ్యవస్థ కుప్పకూలింది. తూర్పుగోదావరి, నూజివీడు, చింతలపూడి, తిరువూరువంటి మామిడి పండే ప్రధాన ప్రాంతాల్లో రైతులు నష్టాలతో నిట్టూరుస్తుంటే.. జగన్ ప్రభుత్వం మౌనం వహించింది. ఎన్నిసార్లు ధరల కోసం రైతులు ఆందోళనలు చేసినా వారి వేదన, రోదన రోడ్డుపాలైంది. గతంలో మామిడి పంటకు ఎంత ధర ఇచ్చి రైతులను ఆదుకోన్నారో జగన్ చెప్పగలడా? మీ పాలనలో ఎప్పుడైనా కంపెనీలతో మాట్లాడి మామిడి రైతుకు మద్దతు ధర ఇవ్వాలని కోరారా? ఐదేళ్ల జగన్ పాలనలో రెండేళ్లు తోతాపురి ధరలు పడిపోయి రైతులు విలవిలలాడితే కనీసం పట్టించుకోని, పలకరించని, మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోని పెద్దమనిషి.. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తూ మామిడి రైతుకు మద్దతుగా జిల్లాల పర్యటనలకు బయలెల్లడం సిగ్గుచేటు. మామిడి రైతు కష్టాన్ని ఏమాత్రం పట్టించుకోని జగన్.. ఇప్పుడు మద్దతు ధర పేరిట రాజకీయాలకు తెగబడటం మరో డ్రామాకు దేరా లేపడం లాంటిదే. జపించేంది రైతు ప్రయోజనం, తపించేది స్వప్రయోజనం.. ఇదీ జగన్ థియరీ. నిజంగా మామిడి రైతుకు మద్దతుగా వెళ్తే.. ఎమ్మెల్యేలు, ఎంపీలను తీసుకెళ్లాలి. అలాకాకుండా వేలమంది కొనుగోలు అనుయాయుల్ని వెంటేసుకుని.. దండయాత్రగా వెళ్లడంలోనే వైసీపీ అధినేత ఉద్దేశం అర్థమవుతుంది. వేలమందితో బల ప్రదర్శనకు దిగి.. శాంతి భద్రతల సమస్య సృష్టించి ప్రభుత్వాన్ని ఇరుకున్న పెట్టాలన్న జగన్ కుటిల యత్నం సాగదుగాక సాగదు!!



చిత్తూరు జిల్లాలో మామూలుగానే దాదాపు 4 లక్షల టన్నుల వరకూ తోతాపురి రకం మామిడి దిగుబడి వస్తుంటుంది. కానీ ఈసారి అధిక దిగుబడిగా 5.5 లక్షల టన్నులు వచ్చినట్టు సమాచారం. డిమాండ్‌కు మించి దిగుబడి రావడం కూడా ధరలు తగ్గడానికి కారణమైంది. రైతు కష్టాన్ని పరిష్కరిస్తున్న ప్రభుత్వానికి సహకరించాల్సింది పోయి.. ఆ కష్టాన్ని రాజకీయ ఆయుధం చేసుకోవాలన్న జగన్ ఆలోచన హర్షించదగ్గది కాదు. పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే మామిడి రైతులకు అధిక మద్దతు ధర లభిస్తోంది. కొనుగోలు పరిమితిపై ఆంక్షలు పెట్టకుండా కిలోకు రూ.4 చొప్పున సబ్సిడీ అందిస్తోంది. ఫ్యాక్టరీలు రూ.5-6 చొప్పున ఇస్తున్నాయి. రైతులు 50, 100, 200 టన్నుల మామిడి కాయలు తెచ్చినా ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోంది. ఇలా టన్నుకు రూ.4 వేల చొప్పున రైతు వంద టన్నులు తెచ్చినా రూ.4 లక్షల సబ్సిడీ రైతుకు అందిస్తుంది. ఏపీలో ఆంక్షలు లేవు. రైతులు ఎన్ని టన్నులు తోతాపురి తెచ్చినా సబ్సిడీ వర్తిస్తుంది. మామిడి రైతుల వేదన, రోదన అర్థం చేసుకొన్న సీఎం చంద్రబాబు తోతాపురి మామిడికి కిలోకు రూ.4 సబ్సిడీ ప్రకటించి ఉమ్మడి చిత్తూరు జిల్లా రైతులకే రూ.200 కోట్ల వరకూ సబ్సిడీగా అందిస్తున్నారు. మార్కెట్ జోక్యం పథకం ద్వారా తోతాపురి మామిడి రైతులను ఆదుకునేందుకు రూ.130 కోట్లు విడుదల చేయాలని కోరుతూ సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల కలెక్టరేట్లలో కమాండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేసి, మామిడి కొనుగోలుపై రోజువారీ సమీక్షలు చేస్తూ 50 వేలమంది పైగా రైతులనుంచి తోతాపురి కొనుగోలు చేసేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం భరించే రూ.4తో రైతులకు రూ.12 ధర దక్కేలా చర్యలు చేపట్టారు. ఇదీ ప్రభుత్వం స్పందించాల్సిన తీరు. జగన్ ఐదేళ్ల పాలనలో కష్టంలోవున్న రైతు కోసం ఏరోజు కదిలొచ్చారో జగన్ చెప్పగలరా? ఈ ఏడాది మామిడి అధిక దిగుబడి రావడాన్ని అర్థం చేసుకొన్న ముఖ్యమంత్రి.. జూన్‌నుండే మామిడి కొనుగోలుపై దృష్టి పెట్టారన్న విషయాన్ని జగన్ గ్రహించాలి.

కర్ణాటకలోనూ తోతాపురి రకాన్ని ఎక్కువగా సాగు చేస్తున్నారు. కానీ అక్కడ ఆ రాష్ట్ర ప్రభుత్వం రైతుల్ని ఆదుకోవడానికి మొదట ముందుకు రాలేదు. తర్వాత కొనుగోలుకు ముందుకొచ్చినా.. కొనుగోలులో అనేక ఆంక్షలు పెట్టడంతో రైతులకు పూర్తిస్థాయిలో మేలు జరగ లేదు. కర్ణాటకలో పరిమితులతో కొనుగోలు చేస్తున్నారు. ఒక్కో రైతునుంచి హెక్టారుకు ఐదు టన్నులు చొప్పున రెండు హెక్టార్ల వరకే సేకరిస్తున్నారు. రైతు వంద టన్నులు పండించినా పది టన్నులకే సబ్సిడీ అందిస్తున్నారు. అదే పొరుగునేవున్న తమిళనాడు ప్రభుత్వమైతే.. మామిడి రైతుల్ని అసలు పట్టించుకున్న పాపాన పోలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుంచి కూడా ఎలాంటి సాయం అందించలేదు. అక్కడి రైతులు కూడా చేసేదేమీలేక వచ్చిన ధరకే అమ్ముకుంటున్నారు. ఏపీలో ఆంక్షలు లేకుండా మామిడి కొనుగోలు చేస్తూ.. రైతులను ఆదుకొంటున్న కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మడానికి జగన్ బయలుదేరడం.. రైతుకు అన్యాయం చేయడానికే. మామిడి సమస్యకు పరిష్కారం చూపిందీ, చూపగలిగేదీ చంద్రబాబు సర్కారే. రైతులను ఉద్ధరించానని జగన్ చెప్పుకుంటే సరిపోదు, జనం చెప్పుకోవాలి. అది ఈ జన్మలో సాధ్యం కాదు!

- నీరుకొండ ప్రసాద్

చైతన్యరథం

# అవినీతి సొమ్ముతో జగన్‌రెడ్డి బలప్రదర్శన

- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం
- గత పాలనలో వ్యవసాయ రంగాన్ని గాలికొదిలారు
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజం
- ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రితో భేటీ
- వ్యవసాయ రంగానికి తోడ్పాడునివ్వాలని విజ్ఞప్తి



ఢిల్లీ: పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి బంగారు పాళ్యం మార్కెట్‌కు వెళ్లడానికి అనుమతి ఇస్తుందని.. అయితే శాంతిభద్రతలకు విఘాతం కలిగితే మాత్రం ఊరుకునే ప్రసక్తే లేదని వ్యవ సాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హెచ్చరించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీ వచ్చిన ఆయన మీడియాతో మాట్లా డారు. వ్యవసాయ రంగానికి తోడ్పాటు ఇవ్వాలని కేంద్రాన్ని కోరనున్నట్లు తెలిపారు. మ్యాంగో పల్ప్‌పై విధిస్తున్న జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించేలా కేంద్ర ప్రభుత్వాన్ని కోరను న్నట్లు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా గాలికి వదిలేయటంతో ఆ రంగం కుదేలైందని ధ్వజమెత్తారు. చిత్తూరు మామిడి రైతుల దగ్గర 3.5 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాం. అయితే మామిడి ధరపై జగన్ నీచమైన రాజకీయం చేస్తున్నారు.

తోతాపురి మామిడి సేకరణను కిలోకు రూ.12 ధరను ప్రభుత్వం నిర్ణయించింది. అందులో రూ.8 ప్రాసెసర్లు/ వ్యాపారులు భరించాలి. అదనపు మద్దతు ధరగా రాష్ట్ర ప్రభుత్వం రూ.4 చెల్లిస్తుంది. దీనికి సంబంధించి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద రూ.130 కోట్ల కేంద్ర వాటాను విడుదల చేయాలని కేంద్ర ప్రభు త్వానికి ప్రతిపాదనలను సమర్పించాం. రాష్ట్రాన్ని ఐదేళ్లు జగన్ చిన్నాభిన్నం చేశాడు. చంద్రబాబు ఏడాదిలో 9లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చారు. రాష్ట్రాన్ని గాడిలో పెడుతుంటే మళ్లీ దండయాత్ర మొదలెట్టాడు. శాంతిభద్రతల సమస్య సృష్టించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నాడని ధ్వజమెత్తారు. రాష్ట్రం మీద దండయాత్ర చేస్తా నంటే ఊరుకోమంటూ హెచ్చ రించారు. ధర్నాల పేరుతో వైసీపీ నేతలు దోపిడీకి తెగబడుతున్నారు.

చుట్టుపక్కల జిల్లాల నుంచి తరలించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. రైతులపై ప్రేమ ఉంటే నిజంగా రైతుల దగ్గరికి వెళ్లాలని హితవుపలి కారు. మూడు వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధి అని చెప్పి ఐదేళ్లలో రైతులకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేని అసమర్థ నాయకుడు జగన్‌రెడ్డి అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మామిడి రైతులకు ఆదుకునేం దుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గంజాయి, డ్రగ్స్, రౌడీ షీట్స్‌లో ఉన్న వారు జగన్ యాత్రల్లో పాల్గొంటున్నా రని విమర్శించారు. చిత్తూరు జిల్లా రైతులు జగన్‌ను ప్రశ్నించాలి.. లేదంటే ప్రజాస్వామ్యానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు.

**వెటర్నరీ విద్యార్థులకు శుభవార్త**

తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ పరిధి లోని గరివిడిలో ఉన్న 'కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్'లో 2022–23, 2023–24 విద్యా సంవత్సరాలకు మూడు, నాలుగేళ్ల బీవీఎస్సీ, ఏహెచ్ కోర్సుల పునరుద్ధరణకు మంత్రి విజ్ఞప్తితో కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మంగళవారం కేంద్ర పశుసంవర్ధక, పాడిపరి శ్రమ మంత్రి లాలన్ సింగ్‌ను కలసి మరిన్ని విషయాలు చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

**ఏపీలో ఎరువుల కొరత లేదు**

ఏపీలో కొద్దిరోజులుగా ఎరువుల కొరత ఉందంటూ తప్పుడు కథనాలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో ఎరువులు అదనంగా నిల్వ ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలి పారు. రైతులందరికీ సరిపడా ఎరువులను అందచేస్తాం. దుష్ప్రచా రాన్ని రైతులు నమ్మొద్దని కోరారు.

ఎప్పటికప్పుడు సమీక్ష చేసి, అవసరం మేరకు ప్రైవేట్ డీలర్లు, సొసైటీలు, రైతుసేవా కేంద్రాల్లో ఎరువులను అందుబాటులో ఉంచుతామని చెప్పారు. రాష్ట్రంలో మార్క్‌ఫెడ్, సొసైటీలు, రైతుసేవా కేంద్రాలు, డీలర్ల వద్ద 8.73 లక్షల టన్నుల ఎరువుల లభ్యత ఉండగా, యూరియా 3.12లక్షల టన్నులు ఉన్నాయని తెలిపారు. వచ్చే మూడు నెలల్లో మరో 4.50 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉందన్నారు. డీలర్లు కృత్రిమ కొరత సృష్టించినా, ఎమ్మార్పీ కన్నా అధికంగా అమ్మినా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ త్వరలోనే ఇళ్ల స్థలాలు



- ఎన్నికల హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం
- సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి

గన్నవరం (చైతన్యరథం): అర్హులైన లబ్ధిదారులందరికీ త్వరలోనే ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు– ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం ఎనికేపాడు గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ముందుగా స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో 33 మంది లబ్ధిదారులకు రూ.23.92 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీలను పంపిణీ చేశారు. అనంతరం రూ.45 లక్షల ఉపాధిహామీ పథకం నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రజల వద్దకు వెళ్లిన మంత్రి... ఏడాది కూటమి పాలనలో హామీలు అమలవుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. కూటమి అమలు చేస్తున్న పథకాలన్నీ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తల్లికి వందనంతో పాటు పింఛన్లు ఎలా అందుతున్నాయంటూ లబ్ధిదారులతో మాట్లాడి వివ రాలు తెలుసుకున్నారు. అదే విధంగా ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... గన్నవరం నియోజకవర్గ ప్రాంతంలో ఎక్కువ మంది ఇళ్ల స్థలాలు కావాలని విజ్ఞప్తి చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందని స్పష్టం చేసిన మంత్రి... ఇళ్ల స్థలాల విషయాన్ని అధికారులకు చెప్పామని.., ఎంత మందికి అవసరమో నివేదిక రూపొందించమని ఆదేశాలు కూడా జారీ చేశామన్నారు. అర్హులంద రికీ అతి త్వరలోనే ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని మంత్రి వెల్లడించారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. అదే విధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్ట పడుతున్న యార్లగడ్డ వెంకట్రావు లాంటి ఎమ్మెల్యే దొరకడం గన్నవరం నియోజకవర్గ ప్రజల అదృష్టమని ప్రశంసించారు. రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు సొంత నిధులతో మోటార్లు అందించిన యార్లగడ్డను ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి అభినందించారు.

సీఎం చంద్రబాబు నాయుడుతో చర్చించి... గన్నవరం నియోజకవర్గ పరిధిలోని విజయవాడ రూరల్ మండల గ్రామాలను విజయవాడ మున్సిపాలిటీలో కలిపేందుకు కృషి చేస్తానని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో పాటు అధికారులు పాల్గొన్నారు.

# టీడీపీ పాలనలోనే మత్స్యకారులకు మేలు

- వేట నిషేధ భృతి, 50 ఏళ్లకే పెన్షన్
- ఏ రాష్ట్రంలో లేని విధంగా పథకాలు: ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర



అవనిగడ్డ (చైతన్యరథం): టీడీపీ పాలనలో మత్స్యకారులకు మేలు జరిగిందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం నాగాయలంక మండలం సొర్లగొంది గ్రామంలో నిర్వహించిన 'సుపరి పాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావుతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. సమ స్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ మత్స్యకా రులకు డీజిల్ సబ్సిడీ రావడానికి ప్రధాన కారణం నడకుదిటి నరసింహారావు కష్టమే. ప్రధాని వద్దకు వెళ్లి రాష్ట్రంలోని మత్స్య కారులకు అనేక పథకాలు చేసేలా చర్యలు తీసుకునే వెసులుబాటు కల్పించాం. తెలుగుదేశం ప్రభుత్వంలో మాత్రమే 50 ఏళ్లకే మత్స్యకారులకు పెన్షన్ అమలు చేస్తున్నాం. అదే సమయంలో వేట నిషేధ భృతిని అమలు చేసిన ఘనత కూడా టీడీపీ ప్రభుత్వానిదే. గత ఐదేళ్లు అరాచక పాలన సాగిందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వంలో నియంతృ త్వానికి అరాచ కానికి చోటు లేదని 2024 ఎన్నికల్లో ఏపీ ప్రజలు నిరూపించారు. కూటమి వచ్చాక సూపర్‌సిక్స్ హామీలు అమలు చేస్తున్నాం. త్వరలోనే ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయబోతున్నాం. ఆక్వా రైతులకు ఇబ్బంది లేకుండా రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందించబోతున్నాం. మత్స్యకారుల జీవనోపా ధికి మరణశాసనంలా జగన్‌రెడ్డి తీసుకొచ్చిన జీవో నెం.217 రద్దు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాలు అందలేదని వచ్చిన వారికి కూడా పరిష్కారం చూపిస్తున్నాం. వేట కోసం వెళ్లే అవసరాల కోసం రోడ్డు నిర్మించాలన్న ప్రజల వినతిని కూడా వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. నాగాయలంక మండలంలో 24 రోడ్లను వీలైనంత త్వరగా పూర్తి చేసి అన్ని గ్రామాలను సుందరంగా మారుస్తాను. కృష్ణా జిల్లా అభి వృద్ధి విషయంలో శక్తి వంచన లేకుండా పని చేయడం ద్వారా ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొబ్బా గోవర్ధన్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ౨౦ లక్షల ఉద్యోగాలు సీఎం చంద్రబాబు లక్ష్యం

## ఇచ్చిన హామీలన్నీ అమలుచేస్తున్నాం: గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారధి

మాడుగుల (చైతన్యరథం): రాష్ట్ర యువతకు 20లక్షల ఉద్యోగాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొల్లు పార్థసారథి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు లక్ష్యానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీ వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. అనకాపల్లి జిల్లా మాడుగుల టీటీడీ కళ్యాణమండపంలో సోమవారం జరిగిన డీసీసీబి రుణాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి పార్థసారథి హాజరయ్యారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని పది లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయేలా విధ్వంస పాలన చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం నుండి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు సీఎం చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు.

రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను సంస్థలను రప్పిస్తున్నారన్నారు. రాష్ట్రం పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి చెందితేనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. ఆ దిశగానే సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం విశాఖ నగరంలో టిడ్కో ఇళ్లను 80శాతం వరకు పూర్తి చేస్తే గత వైసీపీ ప్రభుత్వం వాటిని పాడుపెట్టిందన్నారు. లబ్ధిదారులకు ఇళ్లు అప్పచెప్పకుండానే వారి పేరు మీద బ్యాంక్‌లో రుణాలు తీసుకొని ఆ సొమ్ముని కూడా దిగమింగిందన్నారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు బ్యాంకర్లు



నోటీసులు జారీ చేస్తే సీఎం చంద్రబాబు పరిస్థితిని చక్కదిద్దారన్నారు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రూ. 1635 కోట్లు బకాయిలు పెట్టి వెళితే ఆ మొత్తాన్ని తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. అంతే కాకుండా ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ తల్లుల ఖాతాల్లో నగదు జమ చేశామన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించాం. ఒకేసారి పింఛన్ మొత్తాన్ని రూ. 4 వేలకు పెంచి అందిస్తున్నాం. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. అన్నదాతా సుఖీభవ పథకం కూడా త్వరలో అమలు చేస్తాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13నెలలు కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని మంత్రి పార్థసారథి అన్నారు.

డీసీసీబి పర్సన్ ఇన్చార్జి కోన తాతారావు మాట్లాడుతూ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నామన్నారు. అలాగే ఇళ్ల నిర్మాణాలతో పాట్లు వ్యవసాయ రుణాలు కూడా ఇస్తున్నామన్నారు. అలాగే ఎమ్మెల్యే బండారు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబులు కూడా ప్రసంగించి మాడుగుల నియోజకవర్గ పరిస్థితుల గురించి మంత్రి పార్థసారథికి వివరించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఏసుదాసు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు అద్దెపల్లి జగ్గారావు, ఉండూరు దేముడు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అంతకుముందు మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లిన మంత్రి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ మంత్రిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం శాలువాతో సత్కరించి, అమ్మవారి మెమెంటోని అందించారు.

# ఈఎస్‌ఐ ఆసుపత్రుల బలోపేతానికి చర్యలు

- విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు
- త్వరలో 855 పోస్టులను భర్తీ చేస్తాం
- అమరావతిలో 500 పడకలతో
- ఈఎస్ఐ ఆసుపత్రి, మెడికల్ కళాశాల
- కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్
- రాజమండ్రి ఈఎస్ఐ ఆకస్మిక తనిఖీ
- వైద్య సేవల్లో మెరుగుపై సంతృప్తి



రాజమండ్రి (చైతన్యరథం): ఈఎస్ఐ ఆసుపత్రుల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. సోమవారం రాజమండ్రి ఈఎస్ఐ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగుల దగ్గరకి నేరుగా వెళ్లి అక్కడ అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. తర్వాత ఈఎస్ఐ ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరిం టెండెంట్ సుభాకర్‌తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఇదే ఆసుపత్రిని మంత్రి సుభాష్ ఆకస్మిక తనిఖీ చేసి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులను సిబ్బందిని తొమ్మిది మందిని విధుల నుంచి మంత్రి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆస్పత్రి నిర్వహణ గాడిలో పడడంతో పాటు వైద్యులు కూడా సక్రమంగా విధులు నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. రోగులకు అందుతున్న వైద్య సేవ లపై సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించ బోమని, చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ ఈఎస్ఐ ఆసుపత్రుల బలోపేతానికి కృషి చేస్తు న్నామని వివరించారు. అందులో భాగంగా అమరావతిలో 500 పడకల ఆసుపత్రి నిర్మాణంతో పాటు మెడికల్ కళాశాల స్థాపనకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. దీనికి సంబంధించి సీఆర్‌డీఏ 25 ఎకరాల స్థలం గుర్తిం చినట్లు తెలిపారు. అలాగే తిరుపతిలోని 50 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశామన్నారు. వీటిలో 191 పోస్టులకు 97 రెగ్యులర్, 94 అవుట్ సోర్సింగ్ విధానంలో మం జూరయ్యాయని తెలిపారు. గుంటూరు, శ్రీసిటీ, కర్నూలు, పెను కొండలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం కోసం భూములు గుర్తించా మన్నారు. అనంతపురం, అచ్యుతాపు రం, నెల్లూరు, శ్రీకాకుళంలో ప్రధానమంత్రి చేతుల మీదుగా ఇటీ వల 30పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశామ న్నారు. 30 కొత్త ఈఎస్ఐ డిస్పెన్సరీల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని, అనుమతులు కోసం వేచి చూస్తున్నామన్నారు. ఆసుప త్రుల్లో వివిధ కేటగిరీలో ఖాళీగా ఉన్న 855 పోస్టులను రెగ్యులర్, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానాల్లో భర్తీ చేసేందుకు చర్య లు తీసుకుంటామని వెల్లడించారు. ఇప్పటికే కాంట్రాక్టు పద్ధతిన 28 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు భక్తి చేశామన్నారు. ఏడాది కాలంలోనే ఈఎస్ఐ ఆసుపత్రులలో మెరుగైన వైద్య ప్రమాణాలతో వైద్యసేవలు అందించినట్లు వివరించారు. మంత్రి వెంట రాజమండ్రి ఈఎస్ఐ ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ సుభాకర్, హసన్, అఖిల్, అంబికా, తనూజ ఉన్నారు.

# జగన్‌రెడ్డి రావాలంటే శవం ఉండాలి

## పరామర్శల పేరుతో ప్రాణాలు తీస్తున్నారు: మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

సింగరాయకొండ (చైతన్యరథం): ఎవరైనా చనిపోతే తప్ప జగన్ బయటకు రావడం లేదు.. జగన్ పరామర్శల పేరుతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. జగన్ చేసిన అప్పులు తీర్చుకుంటూ రాష్ట్రాన్ని గాడిన పెడుతూ సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమాన్ని పరు గులెత్తిస్తున్నారని తెలిపారు.



సోమవారం ప్రకాశం జిల్లా సింగరా యకొండలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి కరప త్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షే మాన్ని ప్రజలకు వివ రించారు. గ్రామంలో రూ.27లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇనాం భూముల సమస్య పరిష్కారానికి మంత్రి వర్గ ఉపసంఘం నియ మించాం. సింగ రాయకొండలో రైల్వే బ్రిడ్జి నిర్మిస్తాం. కూటమి ప్రభు త్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు కనిపిస్తున్నా వైసీపీ నేతలకు కనపడకపోవడం సిగ్గుచేటు. జగన్ మాట్లాడితే ప్రభుత్వాన్ని రీ కాల్ చేయాలంటున్నారు. జగన్‌నే రీకాల్ చేసేందుకు వైసీపీ క్యాడర్ సిద్ధంగా ఉన్నారు. బెట్టింగ్‌తో చనిపోయిన వారి పరామ ర్శకు వెళ్లి ముగ్గురిని బలి తీసుకున్నారు. శవ రాజకీయాలు చేయ డానికి ఆయన కు శవాలు కావాలి..మాకు అభివృద్ధి కావాలి. ఏడాదిలోనే ప్రజలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశామని, కూటమి ప్రభుత్వాన్ని ప్రజలంతా నిండు మనస్సుతో ఆశీర్వదిస్తున్నారని తెలిపారు.

# ఉపాధి పథకం ద్వారా పండ్ల తోటలు

- రైతులకు ప్రభుత్వం ఆర్థిక సాయం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడి
- రైతుల పొలంలో కొబ్బరి మొక్కలు నాటిన మంత్రి



సంబేపల్లి (చైతన్యరథం): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం, మోటకట్ల పంచాయతీ, వంగిమల్లవాండ్లపల్లె లో సోమవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వి. సురేష్ రెడ్డి అనే రైతు పొలంలో మంత్రి మండిపల్లి కొబ్బరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం పండ్ల తోటల పెంపకానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డు కలిగి, ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతుల పొలంలో ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటిన రైతులకు వాటి సంరక్షణ కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. రైతులందరూ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కల పెంపకం చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.

కాగా మంగళవారం అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కల పెంపకాన్ని చేపట్టాలని డ్వామా పీడీ ఆదేశించారని, అయితే ఆరోజు మంత్రి అందుబాటులో ఉండకపోవడం వలన ఒకరోజు ముందుగానే సంబేపల్లి మండలంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారని ఉపాధి హామీ పథకం ఏపీఓ రెడ్డి జవహర్ తెలిపారు.

# వేగేశ్న ఫౌండేషన్ ఆనందరాజు మృతి తీరని లోటు

**- మంత్రి నిమ్మల సంతాపం**

అమరావతి (చైతన్యరథం): వేగేశ్న ఫౌండేషన్ ఆనందరాజు మృతి పట్ల రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేగేశ్న ఫౌండేషన్ ద్వారా ఆయన అందించిన సేవలు మరవలేనివన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో వాటర్ ప్లాంట్స్ ద్వారా లక్షల మంది ప్రజలకు సురక్షిత తాగు నీరందించారని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా పలు దేవాలయాల్లో మౌలిక వసతుల కల్పన, అన్నదాన సత్రాలు, తాగునీటి ప్లాంట్ల ఏర్పాటుకూ విశేష కృషి చేశారని..ద్వారకా తిరుమల విర్డ్ ట్రస్ట్ ఆస్పత్రి నిర్మించి రోగులకు ఎనలేని సేవలు అందిస్తున్నారని తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల హృదయాల్లో ఆనంద రాజు చిరస్థాయిగా నిలిచిపోతారని మంత్రి రామానాయుడు పేర్కొన్నారు.

# పీ4తో ఆర్థిక అసమానతలు తగ్గించాలి

- బంగారు కుటుంబాల దత్తతపై శ్రద్ధ పెట్టాలి
- తిరుపతి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి
- జీరో పావర్టీ దిశగా అభివృద్ధికి ప్రణాళికలు
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్




తిరుపతి (చైతన్యరథం): పీ4తో ఆర్థిక అసమానతలు తగ్గించేలా ప్రజాప్రతినిధులు దృష్టిపెట్టాలని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగంగా డిస్ట్రిక్ట్ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్, పీ4పై జిల్లాలోని ఎమ్మెల్యే లు, కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్వీయూ, పద్మావతి యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించా రు. చరిత్రలో ఎన్నడు లేని విధంగా జిల్లా, నియోజకవర్గ విజన్ డెవలప్‌మెంట్ ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. 20 47 నాటికి రాష్ట్రాన్ని నెంబర్ 1గా ఉండేలా ముఖ్యమంత్రి చంద్ర బాబు విజన్ డాక్యుమెంట్‌కు రూపకల్పన చేశారు. 2029 సంవ త్సరం నాటికి రాష్ట్రాన్ని ఏ ఏ రంగాల్లో అభివృద్ధి పథంలో నిల పాలో చర్యలు తీసుకునేలా కార్యాచరణను రూపొందించడం జరు గుతుందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జిల్లా, నియోజ కవర్గ అభివృద్ధి చేపట్టేందుకు విజన్ ప్లాన్‌ను ఎలా తయారు చేస్తున్నారో వివరించారు. ప్రతి నియోజకవర్గానికి కార్యాలయం, 5 మంది సిబ్బందిని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పరిశ్రమలు, సేవా రంగాల్లో అవకాశాలను ఏ విధంగా అందిపుచ్చుకుని ఎలా ముందుకు వెళ్లాలో జిల్లా నియోజకవర్గ విజన్ ప్రణాళికలలో పొందుపరచడం జరుగుతుందన్నారు. తిరుపతి జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానం లో తీసుకెళ్లేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవా లని సూచించారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో ఏ విధంగా అభివృద్ధి చేయాలో ప్రణాళికలు రూపొందించేందుకు అధికారుల సహాయం తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. తిరుపతి జిల్లాలో 46 శాతం పరిశ్రమలు, 30 శాతం సర్వీస్ రంగం, 18 శాతం వ్యవసాయ రంగం ద్వారా ఆదాయం వస్తుందని, జిల్లాను రాష్ట్రం లోనే మొదటిస్థానంలో నిలబెట్టాలని సూచించారు. పీ4 విధానం ద్వారా పేదలకు సాయం చేస్తూ ఆర్థిక అసమానతలు తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమాజంలో ఆర్థికం గా స్థిరపడిన టాప్ 10 శాతం మంది.. అట్టడుగున పేదరికంలో ఉన్న 20 శాతం మందితో అనుసంధానం చేసే కార్యక్రమం పీ4 విధానం. ఈ విధానంతో 2029 నాటికి రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపాలని చంద్రబాబు సంకల్పం. మార్గదర్శకులను గుర్తిం చేందుకు ప్రతిఒక్కరూ చిత్తశు ద్ధితో పని చేయాలని కోరారు. ప్రతి నియోజకవర్గంలో అనుసంధాన కార్యకర్తలను ఏర్పాటు చేస్తామ న్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, పరిశ్రమల వారితో కలెక్టర్ త్వరలో జూమ్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను ఖర్చు పెట్టాలా చర్యలు తీసుకుంటామన్నారు.

**మామిడి రైతును ఆదుకుంది టీడీపీ ప్రభుత్వమే**

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2018లో అప్పటి తమ టీడీపీ ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకుంది. ప్రస్తుతం కూడా తోతాపురి మామిడి రైతులకు సబ్సిడీని అందజేస్తున్నాం. ఈ ప్రభు త్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం. జగన్‌రెడ్డి పర్యటనలు కేవలం విధ్వంసం కోసమేనన్నారు. రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టేలా ఆయన చర్యలు ఉన్నాయన్నారు. జిల్లాలో 14 స్టేట్, సెంట్రల్ యూనివర్సిటీలు ఉన్నాయని, అవి విజన్ యాక్షన్ ప్లాన్‌లో భాగ స్వామి కావాలని తెలిపారు. కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడు తూ పీ 4 సర్వేలో జిల్లాలో 80331 బంగారు కుటుంబాలను 20 శాతంగా గుర్తించడం జరిగిందన్నారు. ఆ కుటుంబాలను దత్తత తీసుకునేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బి.వెంకట సుధీర్‌రెడ్డి, గూడూరు ఎమ్మెల్యే పి.సునీల్‌కు మార్, సత్యవేడు ఎమ్మెల్యే కె.ఆదిమూలం, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, చం ద్రగిరి ఎమ్మెల్యే వెంకట మునిప్రసాద్ పులివర్తి, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఉమ, ఎస్వీ యునివర్సిటీ వైస్ ఛాన్సలర్ అప్పారావు, హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ హరిప్రసాద్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య, శిక్షణ కలెక్టర్ సందీప్ రఘువంశీ, సూళ్లూరుపేట, వెంకటగిరి ఎమ్మెల్యేలు ఎన్. విజయశ్రీ, కె.రామకృష్ణ, ఎస్వీయూ, పద్మావతి మహిళా యూనివర్సిటీల రిజిస్ట్రార్లు ప్రొఫెసర్, వి.ఎం. భూపతినాయుడు, ఎన్.రజని, తుడా చైర్మన్ దివాకర్‌రెడ్డి, జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు, డీఆర్వో నరసింహులు పాల్గొన్నారు.

# బంగారుపాళ్యం పర్యటనకు దండుపాళ్యం బ్యాచ్

- మామిడి రైతుల పరామర్శ పేరుతో కుట్రలు
- కాయలు ఎన్ని రకాలో జగన్‌రెడ్డికి తెలుసా?
- రైతులనే మోసం చేసిన రైతు ద్రోహి పెద్దిరెడ్డి
- పాడి రైతులను దోచుకున్న ఘనుడాయన
- పుంగనూరులో మీరు చేసిన దగా మరిచారా?
- మీ పాలనలో రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానం
- మీ వల్ల ప్రజలకే సెక్యూరిటీ లేక బిక్కుమంటున్నారు
- అన్నదాతల కష్టాలు తెలిసిన వ్యక్తి చంద్రబాబు
- అందుకే మద్దతు ధర కల్పించేలా ఆదుకున్నారు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్

మంగళగిరి (చైతన్యరథం): మామిడి కాయల్లో ఎన్ని రకాలు ఉం టాయో కూడా తెలియని జగన్‌రెడ్డి మామిడి రైతుల పరామర్శకు వెళు తున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి మండిప డ్డారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో ఈ నెల 9న మామిడి రైతులను పరామర్శిం చడానికి దండుపాళ్యం బ్యాచ్ బయలుదేరుతుంది. ప్రశాంత వాతావరణం ఉన్న ఆ ప్రాంతంలో గందర గోళం రేపడానికే జగన్‌రెడ్డి బంగారుపాళ్యం పర్యటన కుట్రకు దారితీశారు. రైతులను పరామ ర్శించే తీరు వెయ్యి ఎలుకల్ని తిన్న పిల్లి కాశీ యాత్రకు బయలు దేరినట్లు ఉంది. అసలు మామిడి పంట, వ్యవసాయం, రైతుల గురించి జగన్మోహన్ రెడ్డికి సరైనా అవగాహన ఉందా? పరామ ర్శల పేరుతో రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. రైతుల కష్టాలు, కన్నీళ్లు, సమస్యలు తెలిసిన చంద్రబాబుపై విమర్శ లు చేస్తున్నారు. చిత్తూరు సమీపంలో ఉన్న కర్ణాటక, తమిళనాడు లో మామిడి పంటకు కిలోకు రూ.4 ఇస్తున్నారు. అలాంటిది జిల్లా కలెక్టర్లను, ఆర్డీవోలు, తహసీల్దార్లు, వీఆర్వోలు, పంచాయతీ సెక్ర టరీలు, సచివాలయం సిబ్బందిని గుజ్జు ఫ్యాక్టరీల దగ్గర డ్యూటీలు వేసి క్రమపద్ధతిలో రైతు పండించిన ప్రతి మామిడి కాయను ప్రభు త్వమే కొనేలా.. దళారులకు అవకాశం ఇవ్వకూడదనే ఉద్దేశంతో చంద్రబాబు కష్టపడుతున్నారు. తోతాపూరి మామిడి రైతులకు ఫ్యాక్టరీ నుంచి కిలోకు రూ.8 ఇస్తే ప్రభుత్వం నుంచి



రూ.4లు మద్దతు ధర ఇస్తానని భరోసా ఇచ్చి ఆదుకున్న దార్శనికుడు చంద్రబాబు. అలాంటి వ్యక్తిని దూషించడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు.

**మాఫియా ముఠాతో పెద్దిరెడ్డి మోసం**

రైతుల పరామర్శకు రైతు ద్రోహి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వెంటేసుకుని రావడం దారుణం. గతంలో చిత్తూరు జిల్లాలో తక్కు వ రేటుకు మామిడి కాయలను కొని నేను చెప్పిందే రేటు.. ఇచ్చిందే నోటని రైతులను బెదిరించిన వ్యక్తి పెద్దిరెడ్డి. పరామర్శల పేరుతో పది వేల మంది రౌడీ మూకలను వెంటబెట్టుకుని వచ్చి రక్తపాతం సృష్టిస్తున్నారు. తోతాపూరి మామిడికి స్పెల్లింగ్ కూడా తెలియని నువ్వు మామిడి రైతులను పరామర్శిస్తావా? నీదంతా దండుపాళ్యం బ్యాచ్, గంజాయి బ్యాచ్. దాని గురించి మాట్లాడితే బావుంటుంది..తెలియని వాటి గురించి మాట్లాడటం కరెక్ట్ కాదని హితవుపలికారు. జగన్‌రెడ్డి దండుపాళ్యం బ్యాచ్, పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి లాంటి రైతు ద్రోహిని వెంటేసుకుని రైతుల పరామర్శకు బంగారుపాళ్యం వస్తున్నాడు. గతంలో పెద్దిరెడ్డి ఒక పల్ప్ ఫ్యాక్టరీ ఓనర్. చిత్తూరు జిల్లాలో ఉన్న పల్ప్ ఫ్యాక్టరీ ఓనర్లును పిలిచి సమా వేశం ఏర్పాటు చేసి నేను చెప్పిందే రేటు నేను ఇచ్చిందే నోటు అనే విధంగా రైతులను బెదిరించి ఫ్యాక్టరీ నుంచి తక్కువ రేటుకి మామి డి కాయలను కొనేందుకు ఒక మాఫియాను ఏర్పాటు చేసి రైతులను మోసం చేశాడు. పెద్దిరెడ్డి శివశక్తి డైరీలో రైతులకు లీట రు పాలకు ఎంతిస్తున్నారు. అన్ని డెయిరీల్లో లీటరు పాలకు రూ.40 నుంచి 50 ఇస్తుంటే పెద్దిరెడ్డి డెయిరీలో రూ.25 ఇస్తు న్నారు. పుంగనూరులో పాల రైతులు నడిరోడ్డుపై నిరసన వ్యక్తం చేసిన ఘటన మరచిపోయావా జగన్‌రెడ్డి అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో రైతే వెన్నెముక అని రైతులను చికెన్ ముక్కలాగా నంజుకు తిన్నారని మండిపడ్డారు. రైతులు అడగకముందే మామి డి పంటకు, వరిపంటకు, చెరుకు, పత్తి, పొగాకు, మిర్చి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించారు. జగన్‌రెడ్డి మాత్రం పరామర్శల పేరుతో గుంపులు గుంపులుగా ప్రజలకు చంపుతున్నారు. పోలీసు లు 500 మందికి పర్మిషన్ ఇస్తే 5 వేల మందితో పరామర్శకు వెళ్తాడు. లేదంటే సత్తెనపల్లిలో సింగయ్య అనే దళితుడిని తొక్కించి నట్టు తొక్కించుకుపోతాడు ఇదేనా పరామర్శ అని ప్రశ్నించారు.

**రైతు హక్కులపై మాట్లాడే అర్హత ఉందా?**

అసలు రైతు హక్కుల గురించి మాట్లాడే నైతిక అర్హత జగ న్‌రెడ్డికి లేదు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భారతదే శంలోనే రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని మూడో స్థానంలో నిలబె ట్టావ్. 2019లో 628 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 2020లో 564 మంది రైతులు, 2021లో 481 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కౌలు రైతుల ఆత్మహత్యలో రాష్ట్రాన్ని రెండో స్థానం లో నిలబెట్టావ్.. రైతులను అప్పులపాల చేయడంతో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టారు.. ఐదేళ్లలో ఒక్కొక్క రైతుపైన రూ. 2,45, 554 అప్పు ఉన్న విషయం జాతీయ గణాంకాల సర్వే ప్రకటిం చింది. ఇలాంటి వ్యక్తి రైతు కష్టాల గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని వ్యాఖ్యానించారు.

గుంటూరులో మిర్చి యార్డులో రైతులను పరామర్శించడానికి వెళ్లి మిర్చి టిక్కీలు మాయం చేశారు. పొదిలికి వెళ్లి పొగాకు బేళ్లను తొక్కేశారు. మహిళపై దాడులు చేశారు. ఇప్పుడు దండుపాళ్యం బ్యాచ్‌ను వేసుకుని బంగారుపాళ్యంలో పరామర్శకు వస్తున్నారు ఇప్పుడేం జరుగుతుందో. పైగా రైతుల భూములు గుంజుకున్న వ్యక్తి, రైతులపై దాడులు చేసిన వ్యక్తి పెద్దిరెడ్డిని వెంటేసుకుని వస్తు న్నారు..జగన్‌రెడ్డికి సెక్యూరిటీ లేదని హైకోర్టులో పిటిషన్ వేస్తారు..మీ వల్ల సెక్యూరిటీ లేదని ప్రజలు ఇళ్లల్లో బిక్కుబిక్కుమం టున్నారు. ఇలాంటి నువ్వు రైతులను పరామర్శించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఎప్పుడో కేంద్రానికి లేక రాశారు. కేంద్ర ప్రభుత్వం సాయం చేసినా, చేయకపోయినా ప్రతి రైతుకీ కిలోకు రూ.12 అందే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. చంద్రబాబు రైతులకు అండగా నిలబడితే.. జగన్‌రెడ్డి పరామర్శ పేరుతో రైతులపై దాడులకు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# సీఎం చొరవతో మామిడి రైతులకు మేలు

- తోతాపురి రకం కొనుగోళ్లకు చర్యలు
- 20 పల్ప్ ఫ్యాక్టరీలకు చేయూత
- కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది
- వైసీపీ తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు
- వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి



మంగళగిరి (చైతన్యరథం): మామిడి రైతులకు ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర గురించి అవగాహన లేని జగన్‌రెడ్డి ఇష్టం వచ్చినట్లు లేని పోని ఆరోపణలు చేస్తూ రైతులను మభ్య ప్రయత్నా లు చేస్తున్నాడని వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరె డ్డి మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమ వారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో ప్రధానంగా సాగు చేయబడే తోతా పురి మామిడి రకంపై చర్చ జరిగిందని.. ఈ రకం మామిడి సుమారు 80,000 హెక్టార్లలో (2 లక్షల ఎకరాలు) అక్కడ పండిస్తారని తెలిపారు. ఈ పంట దిగుబడి వాతావరణం, ప్రకృతి పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఒక సంవత్సరం ఎక్కువ దిగు బడి వస్తే..మరో సంవత్సరం తక్కువ వస్తుంది. గత సంవత్సరం 2.5 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. కానీ ఈ సంవత్సరం ఉద్యా నవన శాఖ గణాంకాల ప్రకారం 6.7 లక్షల టన్నుల దిగుబడి అంచనా వేయబడింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం మామి డి రైతులకు మద్దతు ఇవ్వడానికి అనేక చర్యలు చేపట్టింది. తోతాపురి మామిడి కిలో రూ.12 ధరకు కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఇందులో రూ.8 ఫ్యాక్టరీలు చెల్లిస్తాయి..మిగిలిన రూ.4 రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా భరిస్తుంది. ఈ ధర విధానం రైతులకు లాభదాయకంగా ఉంటుంది. వారి కుటుంబ ఆర్థిక అవసరాలను తీరుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 9 నుండే చర్యలు మొదలు పెట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు జూన్ నెలలోనే పల్ప్ ఫ్యాక్టరీ యజమానులతో చర్చలు జరిపారు. కరోనా సమయంలో 40,000 టన్నుల పల్ప్ నిల్వ ఉన్నట్లు తెలిసింది. ఈ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించేందుకు, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో మామిడి ఎగుమతులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అదనంగా 20 పల్ప్ ఫ్యాక్టరీలకు ఆర్థిక సహా యం అందించేందుకు బ్యాంకర్లతో సంప్రదింపులు జరిపి రుణాలు, నిధులు సమకూర్చారు.

## జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు

ఇప్పటివరకు చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో 3,08, 261 టన్నుల తోతాపురి మామిడిని ట్రేడర్లు, ప్రాసెసింగ్ యూని ట్లు కొనుగోలు చేశాయి. ఈ సీజన్‌లో మొత్తం 3,75,000 టన్నుల ఉత్పత్తి అవుతుందని అంచనా వేస్తున్నారు. చివరి పండు వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చాం. అలాగే 81,000 టన్నుల మామిడి ఇతర రాష్ట్రాలకు ర్యాంపులు, మండీల ద్వారా విక్రయించ బడింది. మామిడి రైతులకు మద్దతు ఇవ్వడానికి రూ.130 కోట్లు విడుదల చేయాలని ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. జగన్‌రెడ్డి రైతులను తప్పుదోవ పట్టించేందుకు తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. కర్ణాటకలో మామిడి కిలో రూ.16కు కొనుగోలు చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేశారు. వాస్తవంగా కర్ణాటకలో మండీలలో కిలో రూ.2, ఫ్యాక్టరీలలో రూ.4కు కొనుగో లు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం కిలో రూ.12 ధరతో రైతులకు మద్దతు ఇస్తున్నాం. వైసీపీ గత ఐదేళ్ల పాలనలో రైతుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసి విధ్వంసకర రాజకీయాలకు పాల్పడింది. ఇప్పుడు కూడా రైతుల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రైతులకు సమాచా రం అందించేందుకు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. చిత్తూరులో 27, తిరుపతిలో 6, అన్నమయ్యలో ఒక పల్ప్ ఫ్యాక్టరీలను క్షుణ్ణంగా పరిశీలించి వారికి అవసరమైన సమాచారం, సౌకర్యాలు కల్పిస్తోం ది. రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా మొత్తం పంట కొనుగోలుకు చర్యలు తీసుకుంటోంది. మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, తప్పుడు ప్రచా రాన్ని నమ్మవద్దని, వాస్తవాలు తెలుసుకోవాలని ప్రజలకు సూచించారు.

# వైసీపీ నేత అన్నాబత్తుని కుటుంబ దందా

### చంపుతామని పొలం రాయించుకున్నారు - ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు







మంగళగిరి (చైతన్యరథం): వైసీపీ మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పినతండ్రి కొడుకు రాజశేఖర్ తమను బెదిరించి రూ.10 లక్షలు డబ్బులు తీసుకోవడమే కాకుండా చంపుతామని పొలాన్ని రాయించుకున్నాడని బాపట్ల జిల్లా చుండూరు మండలం చినపరిమి గ్రామానికి చెందిన మొవ్వా వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఈ మేరకు ఫిర్యాదు చేశారు. శివకుమార్ అండతో బలవంతంగా జరిగిన రిజిస్ట్రేషన్ రద్దు చేసి అన్నాబత్తుని రాజశేఖర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర అర్జీలు స్వీకరించారు.

– గత 60 సంవత్సరాలుగా తమ స్వాధీనంలో ఉన్న భూమిని విలేకర్లుగా ఉంటూ కొందరు వారి భార్యల పేరుకు మార్చుకుని పాస్ పుస్తకాలు తెచ్చుకున్నారని కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం బింగిదొడ్డి గ్రామానికి చెందిన కె.బాలమ్మ ఫిర్యాదు చేసింది. వాటిని రద్దు చేసి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

– వైసీపీ వ్యక్తుల దగ్గర సర్వేయర్ లంచం తీసుకుని తమ భూమిని కొలవకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తుండటంతో వారు తమ భూమిని ఆక్రమించారని బాపట్ల జిల్లా చుండూరు మండలం చినపరిమి గ్రామానికి చెందిన ఆలూరు నగ రాజకు మారి ఫిర్యాదు చేసింది. పొలంలోకి వెళ్లకుండా చేస్తున్నారని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సర్వేయర్, వీఆర్వోలపై వెంటనే చర్యలు తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

– పాస్టర్ శ్యామ్ అనే వ్యక్తి తాను ఇల్లు కట్టుకోవడానికి సాయం చేస్తానని చెప్పి కట్టుకుంటున్న ఇంటిగోడలను ధ్వంసం చేయించాడని గుంటూరుకు చెంది ఓ బాధిత మహిళ ఫిర్యాదు చేసింది. తన ఇంటి నిర్మాణాన్ని ధ్వంసం చేసిన పాస్టర్ శ్యామ్ అతని అనుచరులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని వినతిపత్రం ఇచ్చింది.

– రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి రాజా రామ్మోహన్‌రెడ్డి తమ ఊరిలో ఉన్న గుట్ట మొత్తాన్ని ఆక్రమిస్తున్నాడని అన్నమయ్య జిల్లా పీలేరు మండలం నల్లగుట్ట తాండకు చెందిన బుక్కే నరేష్ నాయక్ ఫిర్యాదు చేశారు. గిరిజనుల భూములను కాపాడాలని అర్జీ ఇచ్చారు.

# పీ4లో క్రీడలను దత్తత తీసుకోవాలి

- ఏపీలో క్రీడాభివృద్ధికి సహకరించాలి
- క్రీడాకారులను వెన్నుతట్టి ప్రోత్సహించాలి
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు
- రాష్ట్రాభివృద్ధికి నాట్స్ సేవలపై ప్రశంసలు




విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రాభివృద్ధిలో ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ(నాట్స్) చేస్తున్న సేవలు ఎనలేనివని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం టంపా సిటీలో సోమవారం నాట్స్ ఆధ్వర్యంలో జరిగిన 8వ ఉత్తర అమెరికా తెలుగు సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేయడమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తు న్నారని వివరించారు. ఇప్పటికే దేశంలో ఎక్కడా లేని విధంగా బెస్ట్ స్పోర్ట్స్ పాలసీని తీసుకురావడంతో పాటు రాత పరీక్ష లేకుండా మూడు శాతం రిజర్వేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగావకాశా లు కల్పిస్తుందని వివరించారు. ఆ దిశగా స్పోర్ట్స్ అథారిటీ ప్రణాళికా బద్ధంగా పనిచేస్తుందన్నారు. ఏపీ అభివృద్ధి, విపత్తుల నిర్వహణలో నాట్స్ తరపున ఎన్‌ఆర్‌ఐలు అందిస్తున్న సహకారం మరువలేనిదని ప్రశంసిం చారు. రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న నాట్స్ నిర్వాహకులకు శాప్, ప్రభుత్వం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు పిలుపుమేరకు పీ-4 విధానం ద్వారా ఏపీలో క్రీడలను దత్తత తీసుకుని క్రీడాకారులను వెన్నుతట్టి ప్రోత్సహించాలని ఎన్‌ఆర్‌ఐలకు విజ్ఞప్తి చేశారు. ఏపీలో క్రీడల అభివృద్ధికి సహకారం అందిస్తామని నాట్స్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాట్స్ కన్వీనర్ గుత్తికొండ శ్రీనివాస్, నాట్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మల్లాది శ్రీనివాస్, నాట్స్ ఆపరేషన్స్ డైరెక్టర్ అచ్చిరెడ్డి, రెవెన్యూ జనరేషన్ డైరెక్టర్ అరికట్ల ప్రసాద్, నాట్స్ అధ్యక్షుడు ఎమ్.శ్రీహరి, రిజిస్ట్రేషన్స్ కోఆర్డినేట ర్ నిమ్మగడ్డ వేణు, నాట్స్ మాజీ చైర్మన్ బాబు నూకి, మీడియా డైరెక్టర్ కట్టా విజయ్, జాయింట్ సెక్రటరీ చిన్నం విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# భాషే బంధానికి మూలం

**●తెలుగు నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే**
**●భాషను విస్మరించిన ఏ జాతీ మనుగడ సాధించలేదు**



డెట్రాయిట్ /(చైతన్యరథం): భాషే బంధానికి మూలమని శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, తంగిరాల సౌమ్య అన్నారు. అమెరికాలోని డెట్రాయిట్‌లో మూడు రోజుల పాటు తానా 24వ మహాసభలు జరిగాయి. భాను మాగులూరి ఆధ్వర్యంలో పాఠశాల ప్రత్యేక శిబిరాన్ని ఈ మహాసభల్లో ఏర్పాటు చేసారు. ఈ శిబిరాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య, అధికార బాషా సంఘం మాజీ అధ్యక్షులు, పద్మ భూషణ్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ... భాష వారసత్వ సాంస్కృతిక సంపద. ఈ తరానికి, గడచిన తరాలకూ మధ్య భాషే వారధి. సౌమ్య మాట్లాడుతూ... మన పిల్లలకు ఏ భాషలో విద్యా భోధన చేసినా వారికి చక్కని తెలుగు నేర్పించాల్సిన భాధ్యత ఇక్కడి సమాజంపై ఉంది. అందుకు తానా - పాఠశాల ఈ భాధ్యతను స్వీకరించి ఉదాత్తంగా పనిచేయటం అభినందనీయం. యార్లగడ్డ మాట్లాడుతూ... భాషను చంపే తరంగా మనం మిగిలి పోకూడదు. ఇక్కడ తెలుగు భాషను, కళలను తెలుగువారి సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుతూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో తానా మాజీ అధ్యక్షులు జయరాం కోమటి, మన్నవ సుబ్బారావు, భక్త భల్ల, సతీష్ చింతా, వెంకట్ కోగంటి, నాగ పంచుమర్తి, సునీల్ దేవరపల్లి, రంజిత్ కోమటి, రావు యలమంచిలితో పాటు పాఠశాల అధ్యాపకులు గీత మాధవి, రజని, అమృత, శ్రీ రంజిత తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాల బాలికలకు తెలుగు పుస్తకాలు పంపిణి చేశారు.

## కాలేయ మార్పిడికు రూ.10 లక్షల చెక్కు అందించిన మంత్రి వాసంశెట్టి సుభాష్

**● పేదల బతుకులకు భరోసాగా సీఎం సహాయనిధి తోడ్పాటు**



రామచంద్రపురం (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కాలేయ మార్పిడి (లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్) కోసం మంజూరైన రూ.10 లక్షల ఎల్ ఓ సి చెక్కును రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ బాధిత కుటుంబానికి సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. రామచంద్రపురం నియోజవర్గం ఉట్రుమిల్లి గ్రామానికి చెందిన గాదంశెట్టి లక్ష్మీనారాయణ కాలేయ సంబంధిత వ్యాధితో బతుకు పోరాటం చేస్తున్నాడు. తన ప్రాణాలు కాపాడాలంటూ మంత్రి సుభాష్ ను కలిసి అభ్యర్థించారు. బాధితుని సమస్య పట్ల స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫారసు చేశారు. మంత్రి సుభాష్ సిఫారసు మేరకు మంజూరైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఓసి) ను ఈరోజు అందించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ... రాష్ట్రానికి పెద్దకొడుకుగా సీఎం చంద్రబాబునాయుడు వ్యవహరిస్తూ పేదల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్నారన్నారు. వైద్య సహాయం అందక ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదు అనే ఆశయంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఆయన అడుగుజాడల్లోనే తామంతా నడుస్తూ ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సీఎం సహాయనిధితో మెరుగైన ఆరోగ్యం పొంది త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తన పరిధిలో ఉన్న ఏ సహాయం చేయడానికి అయినా తాను ముందు వరసలో ఉంటానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రూ.10 లక్షలు చెక్కును అందించిన మంత్రి సుభాష్‌కు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అనకాపల్లి తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి అనిత

అనకాపల్లి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు ఇంటింటికీ వెళ్లి, ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం దేవవరంలో హెూం మంత్రి అనిత పర్యటించారు. రాబోయే నాలుగేళ్లలో ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను గ్రామస్థులకు వివరించారు. విశాఖ జిల్లా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సింహాచలంలో 'తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులకు, అన్ని పథకాలు అందేలా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగుతోందన్నారు.

# ఉత్సాహంగా సుపరిపాలనలో తొలి అడుగు



మడకశిరలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో సాగుతున్న తొలి అడుగు కార్యక్రమం



మైలవరం నియోజకవర్గంలో కరపత్రాలతో టీడీపీ శ్రేణుల ప్రచారం



మైదుకూరులో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



రంపచోడవరంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ శ్రేణులు



నంద్యాలలో కూటమి ఏడాది పాలనపై ఎమ్మెల్యే అఖిలప్రియ అవగాహన



దర్శిలో లబ్ధిదారులతో ముచ్చటిస్తున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ



యర్రగొండపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నేతలు



విజయవాడ తూర్పులో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గద్దె



విజయవాడ రూరల్ గొల్లపూడిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న శ్రేణులు



అనకాపల్లిలో పర్యటించిన మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే బండారు



పులివెందుల నియోజకవర్గంలో మంత్రి సవిత, టీడీపీ నేత బీటెక్ రవి ప్రచారం



ఆదోనిలో మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ



పెదకూరపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రచారం



పుట్టపర్తిలో లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి



కర్నూలులో ఎంపీ బస్తిపాటి నాగరాజు డోర్ టూ డోర్ ప్రచారం



పెనమలూరులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తదితరులు



ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



కదిరిలో ఎంపీ బీ.కే పార్థసారథి, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రచారం

# సుపరిపాలన సంక్షేమం అందించడమే
## కూటమి ప్రభుత్వ సంకల్పం

**●తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**



కాకినాడ (చైతన్యరథం): ప్రతీ కుటుంబానికి సుపరిపాలన సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ సంకల్పమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక 10 అండ్ 25 డివిజన్లో పర్యటించి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలును వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి సుస్థిరతను, సమగ్ర అభివృద్ధిని, ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలను తీసుకొస్తుందని, నైతిక విలువలతో పారదర్శకతతో అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ సుపరిపాలన దిశగా పయనిస్తుందని, గ్రామీణాభివృద్ధి సమగ్ర సదుపాయాలు, ఉపాధి అవకాశాల సృష్టి, పరిశ్రమల ప్రోత్సాహం, విద్య, వైద్య రంగాలలో నాణ్యతను మెరుగుపరచడం జరుగుతుందని, గతంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించడం, కొత్త పెట్టుబడులు ఆకర్షించడం, యువతకు ఉపాధి కల్పించడం, మహిళలకు సాధికారతను మరింత బలోపేతం చేయడం కూటమి ప్రభుత్వ ప్రథమ లక్ష్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరిపిల్లి రాము, మేడిశెట్టి ఈశ్వరరావు, మూగురాజు, కోపనాతి నాగ కుమారి, చోడిపిల్లి సతీష్, పాలెపు నూకరాజు, మోస పేతురు, ఎరుపిల్లి అబ్బాయి, చోడిపిల్లి ప్రేమానందం, మాదేఆంద్రీయ, మోస విజయ్, ఎరిపిల్లి సత్తిబాబు, కామాడి శ్రీను, పోలేటి నూకరాజు, కోమటి మసేనమ్మ, మూగు చిన్ని, తిరిది ఎల్లయ్యమ్మ, దూడ పావని, సూర్య కుమారి, వనమాడి వీరబాబు, సుచిత్ర, పోలినాటి ప్రసాద్, సత్తిబాబు, కొర్లయ్య, వాచిపల్లి సింహాద్రి, నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రతిపక్షానికి కూడా పనికిరాడు

**● అసెంబ్లీకి రాలేని పిరికి వ్యక్తి... రాజకీయాలను కలుషితం చేశాడు**

**● మండిపడ్డ మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



అమరావతి (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై మాజీ మంత్రి, తెలుగుదేశం సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఐదేళ్లలో చేయని అభివృద్ధి.. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు ఏడాదిలోనే చేసి చూపించారని ఉద్ఘాటించారు. ఐదేళ్లలో ఏమి చేశారో జగన్ ప్రజలకు చెబితే బాగుంటుందని చెప్పుకొచ్చారు. బెయిల్‌పై ఉన్న ముద్దాయి చట్టాలను కాపాడే వ్యవస్థలను బెదిరించేలా బరితెగింపు చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. సోమవారం అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో దేవినేని ఉమ మీడియాతో మాట్లాడారు. జగన్ తండ్రి హయాంలో పెట్టిన కేసులకు తాను ఈ రోజుకు వాయిదాలకు తిరుగుతున్నానని దేవినేని ఉమ గుర్తుచేశారు. పోలీసు, న్యాయవ్యవస్థలు ఛాలెంజ్‌గా తీసుకొని జగన్ రెడ్డిపై ఉన్న కేసులను త్వరితగతిన విచారించాలని కోరారు. అసెంబ్లీకి రాలేని పిరికి వ్యక్తి జగన్‌రెడ్డి.. నీలాంటి వారు ప్రతిపక్షానికి కూడా పనికిరారని విమర్శించారు. ప్రజాస్వామ్యమన్నా, కోర్టులన్నా జగన్‌రెడ్డికి లెక్క లేకుండా పోయిందని మండిపడ్డారు దేవినేని ఉమామహేశ్వరరావు. జగన్.. నీ వ్యూహాకర్తలు ఎవరూ, ఏం చేస్తున్నారని దేవినేని ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. ఒక్క ఛాన్స్ అని ఏపీని జగన్ రెడ్డి చాలా నష్టపరిచారని.. మళ్లీ సింగయ్య శవంతో కుయుక్తులకు పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. మళ్లీ జగన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని వైసీపీ నేతలు ఏపీలో కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేసినా.. ఫ్యాన్ పార్టీ నేతల బుద్ధి మారడంలేదని దుయ్యబట్టారు. ఏపీని ఏం చేద్దామనుకుంటున్నారు.. కుట్రలకు పాల్పడితే వైసీపీ నేతలను ప్రజలు తన్ని తరిమేస్తారని దేవినేని ఉమా మహేశ్వరరావు హెచ్చరించారు.

# అభివృద్ధి... సంక్షేమంతో ప్రభుత్వ పాలన

**●11 సీట్లకు పరిమితమైనా జగన్ కు ఇంకా బుద్ధి రాలేదు**

**●వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఆ సీట్లు కూడా రావు**

**●మంత్రి సుభాష్... ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి సమానం ప్రాధాన్యం ఇస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం సోమవారం స్థానిక 3 మరియు 4వ డివిజన్లలో జరిగింది. 3వ డివిజన్లో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, 4వ డివిజన్లో తాడేపల్లిగూడెం పరిశీలకులు నక్కా చిట్టిబాబు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవివరప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమం మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యార్రా వేణుగోపాలరాయుడు, కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నాయకులు దొండపాటి సత్యంబాబు, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, రెడ్డి మణేశ్వరరావు తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్‌లో ఫోటో అప్ లోడ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ... కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో పులివెందుల పులిగా పిలిపించుకున్న జగన్ కౄరమైన పరిపాలనకు ప్రజలు భీతి చెందారని ఆయన అన్నారు. తన పాలన నచ్చితేనే ఓట్లు వేయాలని ఎన్నికల్లో ప్రజలతో జగన్ అన్నారని, పాలన నచ్చలేదని ప్రజలు వైసీపీని 11 సీట్లేకే పరిమితం చేశారని అయినా బుద్ధి రాలేదని మండిపడ్డారు. మాదక ద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాలు చేసేవారని, జైలులో ఉన్న వారిని పరామర్శించడానికి జగన్ వెళుతూ కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ఆయన విమర్శించారు. సింగయ్య అనే వైసీపీ కార్యకర్త జగన్ కారుకిందపడి మరణిస్తే అతడిని పక్కకు తీసి మానవత్వం లేకుండా జగన్ వెళ్ళి పోయాడని మంత్రి సుభాష్ గుర్తు చేశారు. కార్యకర్తలతో ఇప్పటికీ సీఎం అనిపించుకుంటూ అదే భ్రమలో జగన్ ఉన్నాడని, అతని మానసిక పరిస్థితి సరిగా లేదని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ ఏదో చేద్దామను కుంటాడు. కాని ఆచరణలో అది చేయలేడని ఆయన విమర్శించారు. వైసీపీ పాలనలో అమర్ రాజా సంస్థను రాష్ట్రం నుంచి తరిమేశాడని, కియా కార్ల పరిశ్రమకు ఆటంకాలు కలిగించాడని, కమీషన్ల కోసం కక్కుర్తి పడి పరిశ్రమలు రాకుండా చేశాడని మంత్రి సుభాష్ ధ్వజమెత్తారు.

ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ... సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ వెళుతుంటే చైతన్యవంతులైన ప్రజలు ఆశీర్వదించి ఆదరిస్తున్నారని అన్నారు. కూటమి పాలనలో పెన్షన్ రూ.4 వేలు ఇవ్వడం, తల్లికి వందనం, దీపం పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ ఇవ్వడం ఇచ్చినట్లు వారే చెబుతున్నారని ఆయన చెప్పారు. వైసీపీ పాలనలో రూ.వెయ్యి పెన్షన్ పెంచి ఏడాదికి రూ. 250 చొప్పున పెంచుకు వెళ్ళారని కూడా ప్రజలు గుర్తు చేస్తున్నారని ఆయన తెలిపారు. కూటమి పాలనలో రాజమండ్రి సిటీలో 5,100 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే భర్త చనిపోతే భార్యకు వెంటనే పెన్షన్ మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. వైసీపీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమైనా వారు ఇప్పటికీ ఆత్మ పరిశీలన చేసుకోవడంలేదని ఆయన మండిపడ్డారు. జగన్ పర్యటనకు ఎక్కడికి వెళ్ళినా ఒకరిద్దరిని బలి తీసుకుంటున్నాడని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆరోపించారు.

# మంగళగిరి చిరు వ్యాపారులకు మంత్రి నారా లోకేష్ చేయూత

**● బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడు బళ్లు, ప్లాట్ ఫామ్ రిక్షాలు అందజేత... కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గంలో చిరు వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలాలకు చెందిన పలువురికి బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడు బళ్లు, ప్లాట్ ఫామ్ రిక్షాలు అందజేశారు. మంగళగిరి మండలం నవులూరు గ్రామానికి చెందిన పటాన్ ఫాతిమా, పలగాని వెంకమ్మ, ఎర్రబాలెం గ్రామానికి చెందిన షేక్ ఆషా, మంగళగిరి పట్టణంలోని 26వ వార్డుకు చెందిన షేక్ హగిమున్నీసాలకు టిఫిన్ బళ్లు, నవులూరు గ్రామానికి చెందిన మల్లెల భారతికి తోపుడు బండి, మంగళగిరి పట్టణం 5వ వార్డులోని టిడ్కోకు చెందిన నాయుడు సుబ్బరావుకు, 28వ వార్డుకు చెందిన పటాన్ ఫాతిమాకు బడ్డీకొట్టులు అందజేయగా, మంగళగిరి పట్టణం 21వ వార్డుకు చెందిన షేక్ సుభాని, ప్రకాశం మహంకాళికి ప్లాట్ ఫామ్ రిక్షాలను ఆదివారం అందజేశారు. తమ కుటుంబ జీవనోపాధికి అవసరమైన బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడు బళ్లు, ప్లాట్ ఫామ్ రిక్షాలు అందజేయాలని మంత్రి నారా లోకేష్‌ని కోరగా వెంటనే స్పందించిన ఆయన వెంటనే బళ్లు తయారు చేయించి నాయకుల చేతుల మీదుగా అందజేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ... మంత్రి నారా లోకేష్ పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ చేయూత అందిస్తూనే ఉంటున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం మంత్రి నారా లోకేష్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర నాయిబ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివశేషగిరి రావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ ఉపాధ్యక్షులు వాసా పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు దిడ్ల సత్యానందం, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, 28వ వార్డు అధ్యక్షులు తురకా రాజశేఖర్, బుదాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కొల్లేరు లీజులు విషయంపై వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా?



ఏలూరు (చైతన్యరథం): కొల్లేరు వాసుల నుంచి అక్రమంగా వసూలు చేసిన కోట్లాది రూపాయల లీజు సొమ్ములు తిరిగి చెల్లించే వరకు అబ్బయ్య చౌదరిని వదిలే ప్రసక్తి లేదని, లీజుల విషయంలో బహిరంగ చర్చకు సిద్ధమా.. అని మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరికి కొల్లేరు సీనియర్ నాయకులు సైదు సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నేత బొప్పన సుధాకర్, నంబూరి నాగరాజు, నేతల రవి సవాల్ విసిరారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి వైసీపీ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, తదితరుల సమక్షంలో ఎమ్మెల్యే చింతమనేనిపై ఇష్టానుసారంగా అబ్బయ్య చౌదరి మాట్లాడారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొల్లేరు బాధితుల తరపున నీ ఇంటిని ముట్టడించినప్పుడు నీ తండ్రి కొఠారు రామచంద్రరావుతో కలిసి మేము మీకు డబ్బులు ఎందుకివ్వాలని మమ్మల్ని ఎందుకు నిలదీయలేదని ప్రశ్నించారు. కొల్లేరులో లీజులు వసూలు చేయనప్పుడు కొంతమంది కూటమి నాయకులతో రాజీ చర్చలు ఎందుకు జరుపుతున్నారని ప్రశ్నించారు. కొల్లేరు వాసులకు రూ.ఆరు కోట్లు లీజు సొమ్ము చెల్లించే వరకు వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు. మీ పాలనలో అక్రమ కేసులు బనాయించి పలువురిని జైలుకు పంపారని, తాము ఆ పని చేయడం లేదని పేర్కొన్నారు. కోకో, పామాయిల్ రైతులపై అబ్బయ్య చౌదరి ముసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు.

# కూటమి ప్రభుత్వానికి అభిప్రాయబేధాల కంటే అభివృద్ధే ముఖ్యం

**●పట్టణ ప్రగతి.. ప్రజాసమస్యల పరిష్కారంపై మున్సిపల్ అధికారులు..కౌన్సిలర్లతో ప్రత్తిపాటి సమీక్ష**



చిలకలూరిపేట (చైతన్యరథం): పురపాలక అధికారులు... సిబ్బంది.. కౌన్సిలర్లు పట్టణాభివృద్ధి, ప్రజాసమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, చెత్తసేకరణ వీధిలైట్లు రోడ్లు.. డ్రైనేజ్ ల నిర్మాణం.. కాలువల శుభ్రత.. తాగునీటి సరఫరాపై ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూడాలని మాజీమంత్రి. శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశించారు.

**స్వార్థపరుల బేధాభిప్రాయాల కంటే అభివృద్ధే ముఖ్యం**

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఆయన వార్డు కౌన్సిలర్లు, అధికారులతో పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధిపనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తమ వార్డుల్లోని సమస్యలపై కౌన్సిలర్లు ప్రత్యేక దృష్టిపెట్టాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో చురుగ్గా వ్యవహరించాలని ప్రత్తిపాటి సూచించారు. ఇతర పార్టీల కౌన్సిలర్లు చెప్పినా.. చెప్పకపోయినా స్థానికులతో మాట్లాడి ఆయా వార్డుల్లోని సమస్యల్ని కూడా అధికారులే పరిష్కరించాలన్నారు. కూటమిప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుంది, ప్రజాభిప్రాయాలను గౌరవిస్తుంది తప్ప... స్వార్థపరుల బేధాభిప్రాయాలను కాదని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

**రూ.5.40 కోట్లతో రోడ్లు... డ్రైనేజ్‌ల నిర్మాణం.. తాగునీటి సరఫరా సమస్యల్ని పరిష్కరించండి**

ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థికసంఘం రెండో విడత నిధులు రూ. 1.90కోట్లతో కౌన్సిలర్లు తమవార్డుల్లో ప్రజలకు అత్యవసరమైన పనుల్ని పూర్తిచేయాలన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మంజూరైన బీ.పీ.ఎస్ అండ్ ఎల్. ఆర్.ఎస్ గ్రాంట్ రూ. 3.50కోట్లతో సీసీ రోడ్లు... డ్రైన్ల నిర్మాణంతో పాటు తాగునీటి సరఫరా, ఇతర అభివృద్ధిపనులు చేపట్టాలని, అందుకు అవసరమైన ప్రణాళికను అధికారులు సిద్ధం చేయాలని ప్రత్తిపాటి ఆదేశించారు.

**ఆక్రమణలు తొలగింపుపై వెంటనే దృష్టిపెట్టండి..**

పట్టణంలోని ఆక్రమణలపై వెంటనే దృష్టిపెట్టాలని.. రోడ్ల విస్తరణకు ఉన్న అడ్డంకుల్ని తొలగించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. నరసరావుపేట రోడ్డు నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వరకు, చెక్ పోస్ట్ నుంచి కళామందిర్ కూడలివరకు.. బెంగుళూరు బేకరీ నుంచి నరసరావుపేట అమృత్ దాబా వరకు ఉన్న ఆక్రమణల్ని వెంటనే తొలగించి, రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. తాగునీటి బోర్లు వేయాలన్న ప్రజల విజ్ఞప్తుల్ని పరిశీలించాలని, దాతలు... అసిస్ట్ వంటి స్వచ్ఛంద సంస్థల్ని సంప్రదించి బోర్లు వేయించాలన్నారు. పట్టణంలో నిరుపయోగంగా ఉన్న బావుల్ని వెంటనే శుభ్రపరచాలని, నీటిని శుభ్రంగా తోడేసి మరలా వాటిలో చెత్తవేయకుండా ఇనుప కంచెలతో మూసివేయాలని ప్రత్తిపాటి సూచించారు.

# టీడీపీ ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలోని టీడీపీ ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు సాధ్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గము 23వ డివిజన్‌లో సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని మాధవి నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం డివిజన్‌లో పర్యటించి, ప్రజా సమస్యలు తెలుసుకొని, సంక్షేమ పథకాల అమలు గురించి వాకబు చేయగా ప్రజలు జగన్ ప్రభుత్వంలో కన్నా, ఎన్డీయే కూటమి పాలనలో రెట్టింపు సంక్షేమాన్ని పొందుతున్నామని హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా ఆటో డ్రైవర్‌లను పలకరించగా గత ప్రభుత్వంలో గుంటల మయంగా మారిన గుంటూరు నేడు రోడ్లు వేయటం వలన ప్రయాణం సాఫీగా సాగుతుందని, ప్రమాదాలు కూడా తగ్గాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు గ్రామాల్లో పర్యటించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం, పెన్షన్ల పెంపుదలపై ప్రజల నుండి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితబస్సు ప్రయాణం అమలు చేస్తాన్నామని, అన్నదాతసుఖీభవ అమలు చేసి రైతులను ఆదుకుం టామన్నారు. అదేవిధంగా వడ్డెర సోదరుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, వారిని ఆర్థికంగా పైకి తీసుకొని రావటమే ధ్యేయంగా పనిచేస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వం వడ్డెరలను గుర్తించి వడ్డెర్ల ఆరాధ్య దైవమైన వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని జీవో విడుదల చేసిందని, బీసీల సంక్షేమానికి పెద్ద పీట వేసే ప్రభుత్వం తమదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో లామ్‌వర్ధన్‌రావు, గంటా మౌలిక, సాధు రాజేష్, మల్లె ఈశ్వరరావు, యాకోబు, నవమి, గోపి, గంధం చలపతి రావు, తోట సాంబశివరావు, సయ్యద్ ఇంతియాజ్, బాబురావు, మస్తాన్ వలి, అబ్దుల్లా ఖాన్, పులి పృధ్వి, బుడే భాయ్, బంగారు బాబు, రత్నకుమారి, దిలవార్ షేక్, గంటా సాయి పాల్గొన్నారు.

# ఏడాది మా పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు : బొండా ఉమా

విజయవాడ (చైతన్యరథం): ఏడాది కూటమి పాలన పట్ల ప్రజలు నంతోషంగా ఉన్నారని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. సోమవారం సోమవారం ఉదయం సెంట్రల్ నియోజకవర్గంలోని 31వ డివిజన్ పసుపుతోట 4వ లైన్ నుండి 6వ లైన్ వరకు మరియు 36వ డివిజన్, సీతన్నపేట, వంగవీటి మోహనరంగా విగ్రహం రోడ్డు నందు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సుపరిపాలనలో - తొలి అడుగు" అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలన గురించి ప్రజలకు పథకాలు అమలుపై ముద్రించిన కరపత్రాలను అందజేసి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు వారి సమస్యలపై సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొండా ఉమా మాట్లాడుతూ... సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం సెంట్రల్ నియోజకవర్గంలో 21 డివిజన్‌లలోని 2 లక్షల 80 వేల ఓట్లర్లను కలిసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజలను అభివృద్ధి, మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకుని, డివిజన్లో సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్నామని, ప్రజలు అందరూ తమ పాలన పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ప్రజలు ఇచ్చిన ఈ అధికారాన్ని బాధ్యతగా తీసుకుని పనిచేస్తున్నామని, ఈ



సంవత్సర కాలంలో సెంట్రల్ నియోజకవర్గంలో రూ. 240 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేసామని, అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లు పెంచి సుపరిపాలన అందించామని అన్నారు. ప్రజలు సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, ఇళ్ల పట్టాలు వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చి ప్రజలకు జవాబుదారీతనంతో పరిపాలన అందిస్తున్నట్లు తెలిపారు.

# నవ్యాంధ్రలో నవశకానికి దిక్సూచిగా కూటమి ఏడాది పాలన : చీఫ్ విప్ జీవీ

**● జంగాలపల్లె సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



వినుకొండ (చైతన్యరథం): జగన్ అన్నివ్యవస్థలను సర్వనాశనం చేసిన రాష్ట్రంలో కూటమి ఏడాది పాలన ప్రతి అడుగు ప్రగతి బాటలుగా నవశకానికి దిక్సూచిగా నిలుస్తోందన్నారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ అంజనేయులు. పన్నెండు నెలల వ్యవధిలోనే వ్యవస్థల్ని గాడినపెట్టి పునర్నిర్మాణం దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు బలమైన పునాదులు వేశారని ఆయన స్పష్టం చేశారు. నూజండ్ల మండలం జంగాలపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలిఅడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చీఫ్ విప్‌జీవీ ఆంజనేయులు నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థుల ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలుపై అవగాహన కల్పించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ జగన్ చేసిన వ్యవస్థల విధ్వంసం, పది లక్షల కోట్ల అప్పుల వారసత్వంలో మరొకరైతే చేతులెత్తేసే వారని, కానీ చంద్రబాబు మాత్రం సవాళ్లకు ఎదురు నిలిచి సంక్షేమం, అభివృద్ధిలో సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నారని కొనియాడారు. అయిదేళ్లలో జగన్ ప్రతి కుటుంబాన్ని ఏదోరూపంలో బాధపెడితే, ఏడాదిలోనే ప్రతికుటుంబానికి ఏదొక రూపంలో మేలు చేయడం కూటమి ప్రభుత్వం రికార్డుగా పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన అద్భుత తీర్పు స్ఫూర్తిని నిలబెట్టడంలో ఇది మొదటి అడుగు మాత్రమే అన్న జీవీ రానున్న రోజుల్లో మరింత సంక్షేమం, మరింత అభివృద్ధిని అందిస్తామన్నారు. 5ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, ఇంటికో పారిశ్రామికవేత్త వంటి ప్రతి హామీ నెరవేర్చి తీరతామని, సీఎం చంద్రబాబు తలపెట్టిన స్వర్ణాంధ్ర-2047కి వాటితోనే బలమైన నాంది పలుకుతామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోండి

**● గన్నవరంలో రూ.23.92 లక్షల సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఎల్‌ఓసీ చెక్కులు అందజేసిన మంత్రి గొట్టిపాటి, యార్లగడ్డ**



గన్నవరం (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని పేద రోగులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు. గన్నవరం నియోజకవర్గంలోని 33 మంది రోగులకు రూ. 23.92 లక్షల సీఎం సహాయనిధి నుండి మంజూరైన ఎల్.ఓ.సిలు, చెక్కులను సోమవారం ఉదయం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి రోగుల కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన గొట్టిపాటి మాట్లాడుతూ... తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయ నిధికి పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే వెంకట్రావు చొరవతో రాష్ట్రవ్యాప్తంగా సీఎం సహాయ నిధి చెక్కుల్లో ఎక్కువ మొత్తంలో గన్నవరం నియోజకవర్గానికి వస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వెంకట్రావు లాంటి ఎమ్మెల్యే దొరకడం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా పేర్కొన్నారు. రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు సొంత నిధులతో మోటార్ లో అందించిన యార్లగడ్డను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. గన్నవరం నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యల పరిష్కరించాలంటూ తరచూ తనకు ఫోన్ చేసి వెంటపడుతున్నారని తెలిపారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ అభివృద్ధి సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రజలందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల టీడీపీ అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, విజయవాడ రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, ఉంగుటూరు మండల అధ్యక్షుడు కొలుసు రవీంద్ర, బాపులపాడు అధ్యక్షులు దయాల రాజేశ్వరావు, టిడిపి నాయకులు కొల్ల ఆనంద్ కుమార్, మొవ్వా వెంకటేశ్వరరావు, మున్న రామకృష్ణ, కుందేటి చంద్రశేఖర్, గంప శ్రీనివాస్‌యాదవ్, రామవరప్పాడు ఉప సర్పంచ్ సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం

మైదుకూరు, (చైతన్యరథం): "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమానికి కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గంకు విచ్చేసిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో తొలి ఏడాది విజయవంతంగా పూర్తి చేసిన నేపథ్యంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా నేడు మైదుకూరు పట్టణంలో ఇంటింటికీ తిరిగి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమంతో కూడిన సుపరిపాలన గురించి ప్రజలకు మంత్రి వివరించారు. స్థానిక



## సుపరిపాలనకు తొలి అడుగులో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలతో మమేకమై వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ద్వితీయ వార్షిక రక్తదానం ఉత్సవాల కార్యక్రమానికి సంబంధించి కరపత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తో కలిసి విడుదల చేశారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందుతున్న తీరు తెన్నులపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ఏదైనా సంక్షేమ పథకాలు అర్హత ఉండి లబ్ధిదారులకు అందకపోతే స్థానిక నాయకులు దృష్టికి తీసుకెళ్తే.. ఆ సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికంగా అవ్వాతాతలు, చిన్నారుల ను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి, ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ లో భాగంగా అన్ని పథకాలను అమలు చేస్తున్నట్లు ప్రజలకు తెలియజేశారు.



సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్‌గా నియమితులైన కూరపాటి శంకర్ రెడ్డి పరిచయ వేదిక కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్న మంత్రి అనగాని సత్యప్రసాద్

# ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి పాలన

## దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, (చైతన్యరథం0: సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా సోమవారం మన దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి పట్టణం లోని కురిచేడు రోడ్డులో గల ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానం లో పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకొని 12వ వార్డులో ఇంటింటికి ఏడాది పాలన కార్యక్రమాన్ని చేపట్టారు. లక్ష్మీతో పాటు టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు గారు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తదితర నాయకులు ఉన్నారు. అయితే ఈ ఏడాది పాలనలో ప్రజలు సంతృప్తిగా



ఉన్నారా లేరా ప్రజలకు పథకాలు అందుతున్నాయా లేదా ఇంటింటికి వెళ్లి మన ప్రియతమ అధినేత చంద్రబాబు ఆదేశానుసారం డోర్ టూ డోర్ తెలుగుదేశం కార్యక్రమాన్ని చేపట్టామని గొట్టిపాటి చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వమైన స్పందన కనిపిస్తోందన్నారు. ప్రతి ఇంట్లో ప్రభుత్వం పెంచిన పెన్షన్ పథకం, తల్లికి వందనం, దీపం పథకం తదితర ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఆనందాన్ని కలిగిస్తున్నాయన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా వారి ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు గుర్తుచేస్తూ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు దీవిస్తున్నారన్నారు. అంతేకాక మాకు ఏడాది పాలనలో ప్రజలు స్వేచ్ఛగా ఉన్నామని మా ఆస్తులకు రక్షణ ఉందని విధ్వంసాలు, దౌర్జన్యాలకు దూరంగా ప్రశాంతంగా జీవిస్తున్నామని తెలియజేస్తున్నారన్నారు. ఈ ఈ కార్యక్రమం లో దర్శి టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, టౌన్ టీడీపీ అధ్యక్షులు చిన్న, వార్డ్ కౌన్సిలర్ నక్క చంద్ర రంగా, బూత్ ఇంచార్జిలు వార్డ్ అధ్యక్షులు షేక్ రజాక్ బాషా, షేక్ మీరావలి, క్లస్టర్లు నారపుశెట్టి మధు, అంకయ్య, రామారావు దర్శి పట్టణ టీడీపీ నాయకులు నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# రైతు ప్రేమికుడు చంద్రబాబు

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ, (చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 5వ రోజు ఆళ్లగడ్డ పట్టణంలోని ఆచారి కాలనీలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి నివాసితుల సమస్యలు తెలుసుకొని మేము చేసిన అభివృద్ధి పనుల గురించి వివరిస్తుంటే మాకు చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. ఆచారి కాలనీలో రోడ్ల సమస్యలు డ్రైనేజ్ సమస్య విద్యుత్ స్తంభాల సమస్య ఉందని స్థానికులు తెలిపారు. ఖచ్చితంగా సమస్యలు అన్నింటిని నెరవేరుస్తానని కాలనీవాసులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడుకు రాయలసీమ రైతులంటే ఎంతో ప్రేమని చెప్పారు. మంగళవారం రైతుల కోసం శ్రీశైలం వచ్చి గేట్లు ఎత్తి వాటర్ అందించనున్నారన్నారు. ఆళ్లగడ్డ తాలూకా రైతులందరి తరపున సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ప్రతిరోజు వారి గ్రామాల్లో 30 ఇళ్ళు తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పిలుపునిచ్చారు.



## బిల్లుపాడులో సుపరిపాలనలో తొలిఅడుగు

ఆత్మకూరు, (చైతన్యరథం): సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిమ్స్ ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్ళూరి గిరినాయుడు సూచనలతో సోమవారం బిల్లుపాడు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వ పనితీరును వివరిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గొర్ల గోపాల్ నాయుడు టీడీపీ మండల కార్యనిర్వాహక కార్యదర్శి బిల్లుపాటి వెంకటేశ్వర్లు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు..

# యర్రగొండపాలెంలో సుపరిపానలో తొలి అడుగు

యర్రగొండపాలెం, (చైతన్యరథం): పట్టణంలోని 18, 19వ బూత్ పరిధిలో స్టేట్ బ్యాంక్ వెనుక బజారులో సుపరిపాలనలో తొలి అడుగు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు మరియు పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి గారు పాల్గొన్నారు. సుపరిపాలనలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం

ఉదయగిరి, (చైతన్యరథం): మండల పరిధిలోని ఉదయగిరి మాదిగ పాలెం 43వ బూత్‌లో సోమవారం ఇంటింటి ప్రచార



కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఉదయగిరి మండల అధ్యక్షుడు చింతనబోయిన బయన్న ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం ఉదయగిరిలోని మాదిగ పాలెంలో టీడీపీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొజ్జ నరసింహులు, ఉప్పుటూరి పెద వెంకటయ్య, నల్లిపోగు నరసింహులు, నల్లిపోగు రాజా, మాట్ల నాగయ్య, కొండలరావు మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ప్రతి గడపకు వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురించి వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొంటూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రజలనుండి విశేష స్పందన రావడం ఎంతో ఆనందంగా ఉందని నేతలు పేర్కొన్నారు.

# అవార్డులు అందుకున్న ఉత్తమ కార్యకర్తలు

## అభినందించిన మంత్రి నారా లోకేష్

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు పర్యటనలో భాగంగా నెల్లూరు మాగుంట లేఔట్ అనిల్ గార్డెన్స్‌లో రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నాయకత్వంలో రాష్ట్ర మంత్రివర్యులు పొంగురు నారాయణ ఆధ్వర్యంలో జరిగిన నెల్లూరు సిటీ ఉత్తమ కార్యకర్తల సమావేశంలో ధర్మవరం సుబ్బారావు క్లస్టర్ పరిధిలో అత్యధికంగా 47 డివిజన్ బూత్ ఇంచార్జిలు 6 ఉత్తమ కార్యకర్తల అవార్డులు అందుకున్నారు. వీరిలో 47 డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్, యూనిట్ ఇంచార్జ్ అద్దంకి చంద్రశేఖర్, 54 బూత్ షేక్ రఫియా, 55 బూత్, డివిజన్ ఉపాధ్యక్షులు మదనంభేటీ మునిశేఖర్, 63 బూత్ నీలకంఠం మునికృష్ణ, 66 బూత్ కంచి రాధాకృష్ణ ఉన్నారు. బాబు సూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రెఫెరల్‌గా నెల్లూరు సిటీ అగ్రస్థానంలో నిలిచిన వారికిన మంత్రి నారా లోకేష్ ఉత్తమ కార్యకర్త అవార్డులు అందజేశారు. డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్, నీలకంఠం మునికృష్ణ ప్రత్యేకంగా రెండు అవార్డులు అందుకున్నారు. మంత్రి నారా లోకేషే వారిని ప్రత్యేకంగా అభినందించారు.



# 'స్వర్ణ కడప' అందరి బాధ్యత

కడప, (చైతన్యరథం): స్వర్ణ కడప ఆవిష్కరణ బాధ్యత అందరిదీ అని, అందుకోసం ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఐక్యంగా పనిచేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర 4 ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ విజన్ యాక్షన్ ప్లాన్‌పై చైర్మన్, జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత అధ్యక్షతన కడప కలెక్టరేట్‌లో సోమవారం జరిగింది. ముందుగా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పవర్ ప్రెజెంటేషన్ ద్వారా స్వర్ణ కడప ఆవిష్కరణకు చేపట్టాల్సిన యాక్షన్ ప్లాన్ ను వివరించారు. అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యంగా విజన్ రూపొందించవలసి వున్నారు. దీనిలో భాగంగా గ్రామాన్ని, మండలాన్ని, నియోజకవర్గాన్ని, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని నిర్ణయించారన్నారు. పేదలను అన్ని విధాలా ఉన్నత స్థాయికి తీసుకొచ్చేలా ధనికుల సాయం తీసుకునేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. పేదలను బంగారు కుటుంబాలుగా, ధనికులను మార్గదర్శకులుగా గుర్తిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. కడపలో 70 వేల కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించామన్నారు. వారిని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసే బాధ్యత ఉద్యోగులు, ప్రజాప్రతినిధులదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశయ సాధనకు ఐక్యంగా, సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బంగారు కుటుంబాలకు అండగా నిలిచే మార్గదర్శులను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు ఆదినారాయణరెడ్డి, మాధవీ రెడ్డి, గుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గొందిపర్లలో ఎంపీ బస్తిపాటి పర్యటన

పాల్గొన్న కేడీసీసీబీ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి

కర్నూలు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కర్నూల్ మండలం గొందిపర్లలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో కర్నూల్ పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేడీసీసీబీ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సంవత్సరం కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. ప్రజలు డ్రైనేజీ వాటర్ సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అక్కడి నుండి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య తీర్చడానికి కృషి చేస్తానని అయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బూత్ యూనిట్ మరియు క్లస్టర్ కన్వీనర్ లు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా సుపరిపాలన తొలిఅడుగు

పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్యే గుండుమల

మడకశిర, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమం మడకశిర నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో కొనసాగుతోంది. మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎమ్మెస్ రాజు ఉత్సాహంగా ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మాజీ శాసనసభ్యుడు గుండుమల తిప్పేస్వామి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిలతో కలిసి కార్యక్రమాన్ని మడకశిర నియోజకవర్గం, ఆగలి మండలంలోని కెంకర, పి.బ్యాడిగెర, హెచ్.డి.హళ్లి గ్రామాల్లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంలో ప్రజలకు ఏమేమి చేసిందో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలను వివరించారు. ప్రభుత్వ పథకాలు అందరికీ సవ్యంగా అందుతున్నాయా, లేదా? అనే విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. సంబంధిత అధికారులకు తక్షణమే ఫోన్ చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పెద్దఎత్తున పాల్గొయినయిఎమ్మెల్యే అడుగులో అడుగులు వేస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నారు.



# పుట్టపర్తిలో ఇంటింటికీ భారీ స్పందన

పాల్గొన్న ఎమ్మెల్యే సింధూర, మాజీమంత్రి పల్లె

పుట్టపర్తి, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా టీడీపీ చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద కమ్మవారి పల్లి గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ముందుగా పెద్దకమ్మవారిపల్లి గ్రామానికి వచ్చిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తొలి ఏకాదశిలో వెంకటేశ్వర స్వామి దాసంగాలు సందర్భంగా గ్రామంలో పండుగ నిర్వహించారు. మాజీమంత్రి, ఎమ్మెల్యేలు వినాయకునికి పూజ నిర్వహించి, వేంకటేశ్వర ఆలయంలోను, రాముని ఆలయంలో సీతా శ్రీరాముడికి, సత్యసాయి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ ఎమ్మెల్యే పర్యటించి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు.





# ప్రభుత్వ పథకాలపై సర్వత్రా సంతృప్తి

లింగాలలో టీడీపీ నేత బీటెక్ రవితో సవిత పర్యటన

కడప, (చైతన్యరథం): పులివెందుల నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవితో కలిసి జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత పాల్గొన్నారు. లింగాలలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పథకాలన్నీ అందుతున్నాయా అని ఆరా తీశారు. కూటమి ప్రభుత్వ పాలనపై లింగాల వాసుల సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ చేస్తామని మంత్రి సవిత వెల్లడించారు. కొద్ది రోజుల్లో అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలవుతాయన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు డ్రిప్ పరికరాలు అందజేస్తున్నారు. ఏడాది కాలంలో విద్యుత్ ఛార్జీలు పెంచలేదని భవిష్యత్తులోనూ పెరగవని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొలి అడుగులో మడకశిర ఎమ్మెల్యే సతీమణి

మడకశిర, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పిలుపునిచ్చిన సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుతో పాటు ఆయన సతీమణి ఉమాదేవి కూడా పాల్గొన్నారు. మడకశిర పట్టణంలోని 13, 14 వార్డుల్లో పర్యటించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ మహిళలను చైతన్యపరుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నారు.



# సీఎం చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం

మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

ఆదోని, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గ అబ్జర్వర్ ఏపీ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి తదితరులు నాలుగవ రోజు ఆదోని 19 వ వార్డు లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు పాలనపై ప్రజలకు వివరించారు. ది ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందన్నారు. 19వ వార్డు ఇంచార్జ్ శ్రీనివాస్ ఆచారి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి రామస్వామి గుడిసె కృష్ణమ్మ ఫక్రుద్దీన్, బుద్దారెడ్డి వాల్మీకి తిమ్మప్ప, పాడేగల అయ్యన్న, యువ నాయకులకు భూపాల్ చౌదరి తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి ఆరెకల్ రామకృష్ణ,అప్సర్ భాషా, నీలకంఠప్ప, చాంద్ భాషా, రవి బూత్ క్లస్టర్ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు,

# కడపలో కదంతొక్కిన టీడీపీ నేతలు

పొలిట్‌బ్యూరో సభ్యుడితో పాటు పాల్గొన్న మంత్రి సవిత, ఎమ్మెల్యే మాధవి

కడప, (చైతన్యరథం): పట్టణంలో నిరంజర్ నగర్‌లో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవీ రెడ్డి, పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి గారితో కలసి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నయా.. అని అడిగి తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు పాలనపై ప్రజలు నుంచి వస్తున్న స్పందన చూసి ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేయనున్న పథకాలను వివరించారు. విపక్షాలు సృష్టిస్తున్న రాద్ధాంతాన్ని ఎండగట్టారు. గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న అకృత్యాలు, అన్యాయాలు, అక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హిమాచల్‌పై మౌనం, టెక్సాస్‌పై విచారం

## - ప్రధాని మోదీపై పవన్ ఖేరా తీవ్ర విమర్శలు



కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేరా ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. అమెరికాలోని ప్రధాని టెక్సాస్ రాష్ట్రంలో సంభవించిన వరదలపై మోదీ దిగులును వ్యక్తం చేసినందుకు ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశంలోని హిమాచల్ ప్రదేశ్‌లో సంభవించిన విపత్కర పరిస్థితులపై ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడకపోవడాన్ని ఖేరా తీవ్రంగా తప్పుబట్టారు.

పవన్ ఖేరా మాట్లాడుతూ, "హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటివరకు 70కి పైగా ప్రాణాలు కోల్పోయారు. వందల మంది ఇళ్లు కోల్పోయారు. నిరాశ్రయులయ్యారు. ఈ స్థాయిలో విధ్వంసం జరిగిన ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధాకరం. కానీ అమెరికాలోని టెక్సాస్‌లో వర్షాల వల్ల జరిగిన ప్రాణ నష్టం అయితే ఆయన వెంటనే స్పందించి సంతాపం తెలిపారు. విదేశీయుల జీవితాలు ముఖ్యం, భారత ప్రజల జీవితం మాత్రం చులకనగా మారిపోయిందా? ప్రజల పట్ల కనీస జాలి కూడా రాజకీయ లాభనష్టాలకే పరిమితమైపోయిందా?" అంటూ ప్రశ్నలు సంధించారు.

ఇక, ఇటీవల టెక్సాస్‌లో సంభవించిన వరదలపై స్పందించిన ప్రధాని మోదీ, అక్కడి ప్రజలు, ముఖ్యంగా చిన్నపిల్లలు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసింది ప్రత్యక్షంగా ట్విట్టర్ ద్వారా సందేశం పెట్టారు. అమెరికా ప్రభుత్వానికి, బాధిత కుటుంబాలకు సంతాపం తెలియజేశారు.

అయితే, గత కొన్ని రోజులుగా హిమాచల్ ప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. ప్రధాన కంపెనీపై కొండచరియలు విరిగిపడడంతో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. మెరుపు వరదలు, కుంభవృష్టి కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని మౌనం తగదని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు.

# నీతీశ్‌ను బీజేపీ మళ్లీ సీఎంను కానివ్వదు

### *మా మద్దతు లాలూ, తేజస్వీలకే - యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్*



త్వరలో జరగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు ఆర్జేడీకేనని సమాజ్ వాదీ పార్టీ చీఫ్, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ ప్రకటించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఉత్తరప్రదేశ్‌లో భాజపా సర్కార్ కుంభకోణాలను బయట పెడతామన్నారు. సోమవారం లఖ్నవూలో ఆయన మీడియాతో మాట్లాడుతూ "మా సంపూర్ణ మద్దతు లాలూప్రసాద్ యాదవ్, తేజస్వీ యాదవ్‌లకేనని స్పష్టం చేశారు. యూపీలో భాజపా చేసిన కుంభకోణాలను బిహార్ ఎన్నికల ప్రచారంలో ఎండగడతామన్నారు. ప్రజలకు వాస్తవాలను చెబుతాం" అన్నారు. నీతీశ్ కుమార్‌ను మరోసారి సీఎంని చేసే ఉద్దేశం భాజపాకు లేదని అఖిలేశ్ విమర్శించారు. ఆయన్ను బలవంతంగా రిటైర్ అయ్యేలా చేస్తుందన్నారు. భాజపా నీతీశ్‌ను ఉపయోగించుకుంటోందన్నారు. కానీ మళ్లీ ఆయన్ను సీఎంని చేయరన్నారు. "ఒకప్పుడు మేం ఆయన్ను ప్రధానిగా చూపించాలనుకున్నాం. కానీ ఇప్పుడు చూడండి. నీతీశ్ సీఎం పదవి నుంచి కూడా రిటైర్ అవుతారు" అన్నారు. దేశం ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల నుంచి భాజపా ప్రజల దృష్టిని మళ్లిస్తోందని మండిపడ్డారు. మౌలిక సమస్యలపై చర్చను భాజపా ఇష్టపడటం లేదన్నారు. యూపీ ప్రజలు మాత్రం ఎన్నికల కోసం వేచి చూస్తున్నారన్నారు. 2027లో జరిగే యూపీ అసెంబ్లీ ఎన్నికలు మాత్రం ఇంతకుముందెన్నడూ చూడని మాదిరిగా ఉంటాయని వ్యాఖ్యానించారు.

# మహీంద్రా మనసు పడ్డ ఊరు కడమక్కుడి

### రమణీయ దృశ్యాల కలబోత, ప్రకృతి ప్రేమికుల స్వర్గధామం



ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా తాజాగా ఓ గ్రామం గురించి ఆసక్తికరంగా ప్రస్తావించారు. ఆ ఊరిపేరు కేరళలోని కడమక్కుడి. భూమి మీద అత్యంత అందమైన గ్రామాల జాబితాలో ఇది తరచూ నిలుస్తుంటుందని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

ఈ ఏడాది డిసెంబర్‌లో వ్యాపార పర్యటన నిమిత్తం తాను కొచ్చికి వెళ్తున్నానని, ఈ క్రమంలోనే కడమక్కుడి సందర్శనను తన 'బకెట్ లిస్ట్'లో చేర్చినట్లు తెలిపారు. కొచ్చి నుంచి ఈ గ్రామం కేవలం అరగంట దూరంలో ఉందన్నారు. పల్లెకు సంబంధించిన అందమైన ప్రకృతి దృశ్యాలతో కూడిన వీడియోనూ పోస్ట్ చేశారు.

ఎర్నాకుళం జిల్లాలోని కడమక్కుడి.. 14 చిన్న చిన్న దీవులతో కూడిన సుందరమైన ద్వీప సమూహం. మనోహరమైన ప్రకృతి దృశ్యాలు, పచ్చని పంటపొలాలు, కనువిందు చేసే బ్యాక్ వాటర్‌కు ప్రసిద్ధి. కేరళ సంప్రదాయ గ్రామీణ జీవనాన్ని ఇక్కడ గమనించవచ్చు. ప్రకృతి ప్రేమికులు, బర్డ్ వాచర్స్ (పక్షులను చూసేవారు)కు ఈ గ్రామం స్వర్గధామమే! కొంగల నుంచి కింగ్ ఫిషర్ల వరకు అనేక రకాల పక్షులను ఇక్కడ చూడొచ్చు. కడమక్కుడి సమీపంలోనే శతాబ్దాల చరిత్ర కలిగిన సెయింట్ జార్జ్ ఫొరెన్ చర్చి, వల్లర్పదం బసిలికా, మంగళవనం పక్షుల అభయారణ్యం వంటి ప్రసిద్ధ ప్రదేశాలు ఉన్నాయి.

ఎలా చేరుకోవచ్చు..

కొచ్చి నుంచి 15 కి.మీ. దూరంలో, కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి దాదాపు 30 కి.మీ. దూరంలో ఈ గ్రామం ఉంది. స్థానిక బస్సులు, ఇతర వాహనాల ద్వారా ఈ దీవులకు చేరుకోవచ్చు. మెలితిరిగిన రహదారులు, ఇరుకైన వంతెనల గుండా ప్రయాణం సరికొత్త అనుభూతిని పంచుతుంది.


# భారత్‌కు ఉగ్రవాది హ్యాపీ ఫాసియా.. కట్టుదిట్టమైన ఏర్పాట్లు



పంజాబ్‌లో ఉగ్రదాడులకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న గ్యాంగ్‌స్టర్ ఉగ్రవాది హర్‌ప్రీత్ సింగ్ అలియాస్ హ్యాపీ పాసియా అలియాస్ జోరాను భారత్‌కు తీసుకురానున్నారు. ఆ మేరకు అమెరికా నుంచి అతడి అప్పగింతకు రంగం సిద్ధమైంది. ప్రస్తుతం అమెరికా కస్టడీలో ఉన్న అతడిని త్వరలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య దిల్లీ విమానాశ్రయానికి తీసుకురానున్నారని విశ్వసనీయ వర్గాలు మీడియాకు వెల్లడించాయి. పంజాబ్లో పోలీస్ స్టేషన్లు, ప్రజా వ్యవస్థలు లక్ష్యంగా జరిపిన ఉగ్రదాడుల్లో హ్యాపీ పాసియా ప్రమేయం ఉందని ఆరోపణలు ఉన్నాయి. జాతీయ దర్యాప్తు సంస్థ అతడిని వాంటెడ్ టెర్రరిస్ట్‌గా ప్రకటించింది. అలాగే అతడి తలపై రూ.5 లక్షల రివార్డు ప్రకటించింది. దాంతో అతడిని అరెస్టు చేసి, భారత్‌కు రప్పించేందుకు భారత దర్యాప్తు సంస్థలు అమెరికా భద్రతా సంస్థలతో కలిసి పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే కాలిఫోర్నియాలోని సాక్రమెంటోకు చెందిన అమెరికా ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గత ఏప్రిల్ 17న అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిఘావర్గాల సమాచారం ప్రకారం.. పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్‌ఐతో పాసియా సంప్రదింపులు నెరిపాడు. బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ హర్విందర్ సింగ్ రిందా నెట్వర్క్ సహా పలు ఖలిస్థానీ సంస్థల నుంచి అతడికి అండదండలు అందాయని వెల్లడించాయి. అమెరికాలో అతడిని అరెస్టు చేయడంలో పంజాబ్ పోలీసులు, సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు చురుకైన పాత్ర పోషించాయి. ఒకసారి అతడు భారత్‌కు వస్తే.. ఉగ్రవాద వ్యతిరేక చట్టాల కింద విచారణ ఎదుర్కోనున్నాడు. ఈ విచారణలో పాక్ ఐఎస్ఐ, ఖలిస్థానీ నెట్వర్కు సంబంధించిన కీలక వివరాలను రాబట్టొచ్చని తెలుస్తోంది.

# దలైలామాకు మోదీ శుభాకాంక్షలు

### అభ్యంతరం వ్యక్తం చేసిన చైనా



భారత్-చైనా మధ్య ఇటీవల కాలంలో దలైలామా వారసుడి అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా 90వ జన్మదిన వేడుకలు హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో అట్టహాసంగా జరిగాయి. ప్రధాని నరేంద్రమోదీ దలైలామకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జన్మదిన వేడుకలకు భారత ప్రతినిధులు హాజరయ్యారు. వీటిపై చైనా అభ్యంతరం వ్యక్తం చేసింది. టిబెట్ సంబంధిత అంశాలపై బీజింగ్ అభిప్రాయాలను న్యూఢిల్లీ పరిగణనలోకి తీసుకోవాలని వ్యాఖ్యానించింది. దలైలామాకు మోదీ శుభాకాంక్షలు చెప్పడంపై మీడియా అడిగిన ప్రశ్నకు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావోనింగ్ స్పందించారు. "టిబెట్ సంబంధిత వ్యవహారాలపై చైనా వైఖరి స్థిరంగా, స్పష్టంగా ఉంది. ఇది అందరికీ తెలుసు" అని వ్యాఖ్యానించారు.

# ఔను నేను పాకిస్తాన్ నమ్మిన బంటునే

### ముంబయి పేలుళ్ల కేసు కుట్రదారుడు తహవ్వుర్ రాణా



ముంబయి పేలుళ్ల కేసు కుట్రదారుడు తహవ్వుర్ రాణాను అమెరికా భారత్‌కు అప్పగించిన అనంతరం ప్రస్తుతం అతడు జాతీయ దర్యాప్తు సంస్థ కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. ముంబయి సహా భారత్‌లోని వివిధ ఉగ్రదాడుల విషయంలో ఆయన పాత్రపై ఎన్ఐఏ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో తహవ్వుర్ రాణా సంచలన విషయాలు బయట పెట్టినట్లు సమాచారం. ముంబయి ఉగ్రదాడుల్లో తన ప్రమేయం ఉన్నట్లు, అతడు అంగీకరించాడని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఆ సమయంలో తాను ముంబయిలోనే ఉన్నానని.. అంతేకాకుండా అప్పట్లో తాను పాకిస్థాన్ ఆర్మీకి నమ్మకమైన ఏజెంట్‌గా వ్యవహరించానని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తోంది.

గల్ఫ్ యుద్ధం సమయంలోనూ పాకిస్థాన్ సైన్యం తనను సౌదీ అరేబియాకు పంపిందని తహవ్వుర్ రాణా అధికారులకు తెలిపాడు. తాను, తన స్నేహితుడు హెడ్లీ పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాతో అనేక శిక్షణ సెషన్లలో పాల్గొన్నట్లు పేర్కొన్నాడు. ఈ ఉగ్ర సంస్థ పాక్ గూఢచార నెట్‌వర్క్ గానూ పనిచేస్తుందన్నాడు. ఉగ్రవాదుల ప్రణాళికలో భాగంగా తన సంస్థకు చెందిన ఇమ్మిగ్రేషన్ సెంటర్‌ను ముంబయిలో ప్రారంభించడానికి తాను ముంబయికి వచ్చానని... అందులోభాగంగా పలు ఆర్థిక లావాదేవీలు సైతం చేశానని అతడు పేర్కొన్నాడు. ఆ సమయంలో ముంబయిలోని ప్రఖ్యాత రైల్వేస్టేషన్ ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్ సహా పలు ప్రదేశాలను సందర్శించినట్లు తెలిపాడు. ముంబయి దాడుల్లో పాకిస్థాన్ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ సహకారం కూడా ఉందని ఆయన చెప్పినట్లు సమాచారం. దీంతో వీలైనంత త్వరగా ఆయనను అదుపులోకి తీసుకోవడానికి ముంబయి పోలీసులు వరుసలు తీసుకుంటున్నారు. తహవ్వుర్ రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. 26/11 ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి. కొన్నేళ్లు లాస్‌ఏంజెల్స్ జైల్లో శిక్ష అనుభవించాడు. అతడిని తమకు అప్పగించాలంటూ భారత్ పలుమార్లు కోరగా ఈ ఏడాది ఏప్రిల్లో అమెరికా అతడిని భారత్‌కు అప్పగించింది. నాటినుంచి రాజా జాతీయ దర్యాప్తు సంస్థ కస్టడీలో ఉన్నాడు.

# మస్క్.. గాడితప్పేశాడు

## కొత్త పార్టీ ప్రకటనపై ట్రంప్ వ్యాఖ్యలు



ట్రంప్, మస్క్‌ల మధ్య వైరం మరోసారి భగ్గుమంది. అమెరికా అధ్యక్షుడు తెచ్చిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లును బహిరంగంగా వ్యతిరేకించిన టెస్లా అధినేత.. అన్నట్లుగానే కొత్త పార్టీని ప్రకటించారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ టెస్లా అధినేతపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన గాడితప్పారని, పార్టీ ప్రకటన హాస్యాస్పదమని మండిపడ్డారు. ఈమేరకు తన ట్రూత్ ఖాతాలో సుదీర్ఘ పోస్ట్ చేశారు. "గత ఐదు వారాలుగా ఎలాన్ మస్క్ పూర్తిగా నియంత్రణ కోల్పోవడం విచారకరం. మామధ్య బంధాన్ని దారుణంగా ముగించేస్థితికి ఆయన చేరుకున్నారు. అమెరికాలో మూడో రాజకీయ పార్టీ అనేది విజయవంతం కాదని, అలాంటి వ్యవస్థను అమెరికన్లు అంగీకరించరని చరిత్ర చెబుతోంది. అయినా కొత్త పార్టీని ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. రెండు పార్టీల వ్యవస్థను అనుసరిస్తున్న దేశంలో ఇలాంటి మూడో పార్టీ గందరగోళానికి, ఘర్షణలకు తావిస్తుంది" అని ట్రంప్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

"ప్రస్తుతం డెమోక్రాట్లలో విశ్వాసం సన్నగిల్లింది. రిపబ్లికన్ల ప్రభుత్వం సజావుగా నడుస్తోంది. ఇటీవల దేశ చరిత్రలోనే తొలిసారి ఓ భారీ బిల్లును ఆమోదించుకున్నాం.

అది చాలా గొప్ప బిల్లు.. కానీ, మస్క్‌కు మాత్రం కాదు. ఎందుకంటే దానివల్ల మస్క్ కోరుకుంటున్న తప్పనిసరి ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం సాధ్యం కావట్లేదు. చాలా తక్కువ సమయంలో ప్రతిఒక్కరూ ఎలక్ట్రిక్ కారును కొనుగోలు చేయాలని ఆయన కోరుకుంటున్నారు. దీన్ని నేను ముందునుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా. ఈ బిల్లుతో ఇప్పుడు ప్రజలు తమకు నచ్చిన వాహనాన్ని కొనుగోలు చేయొచ్చు. అమెరికా ప్రజలను రక్షించడానికే నా మొదటి ప్రాధాన్యం" అని ట్రంప్ తన పోస్టులో స్పష్టంచేశారు.

'అమెరికా పార్టీ'ని స్థాపిస్తున్నట్లు మస్క్ 'ఎక్స్' వేదికగా ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికాలో ప్రస్తుతం ప్రజాస్వామ్యం లేదని, ప్రజలకు స్వేచ్ఛ ఇచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని పేర్కొన్నారు. తన పార్టీ ద్వారా దేశంలోని ద్వి పార్టీ వ్యవస్థను సవాలు చేయనున్నట్టు వివరించారు. అయితే తన పార్టీని ఎక్కడ రిజిస్టరు చేసేదీ వెల్లడించలేదు.

# ధ్వంసమైన 'గెలాక్సీ లీడర్'

*- హూతీలపై దాడుల్లో భాగంగా ఇజ్రాయెల్ చర్య*



దాదాపు రెండేళ్ల క్రితం హైజాక్‌కు గురైన 'గెలాక్సీ లీడర్' నౌకను ఇజ్రాయెల్ ధ్వంసం చేసింది. ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత తొలిసారి ఇజ్రాయెల్ దళాలు యెమన్‌లోని హూతీ రెబల్స్ స్థావరాలపై వైమానిక దాడులు చేశాయి. ఈ నౌకను 2023లో హూతీలు హైజాక్ చేసి యెమెన్ పోర్టులో ఉంచారు. దీనిలో 25మంది బందీలను కొన్నాళ్ల తర్వాత విడుదల చేశారు. ఈ నౌక ఇజ్రాయెల్‌కు చెందినదిగా రెబల్స్ అనుమానిస్తున్నారు. దీంతోపాటు ఇజ్రాయెల్‌కు చెందిన మొత్తం నౌకలను లక్ష్యంగా చేసుకొంటామని హూతీలు హెచ్చరించారు. 'గెలాక్సీ లీడర్' నౌక హైజాక్‌ను ఇజ్రాయెల్, పశ్చిమదేశాలపై సాధించిన విజయంగా చెప్పుకోవడం మొదలు పెట్టింది. తుర్కియే నుంచి భారత్‌కు వెళుతుండగా.. దీనిని హైజాక్ చేశారు. ఈ నౌకను హూతీలు ఇతర ఓడలపై దాడులకు వాడటం మొదలుపెట్టారు. దీనిపై ఓ రాడార్ వ్యవస్థను బిగించారు. దాని సాయంతో ఎర్రసముద్రంపై నుంచి వెళుతున్న నౌకలను ట్రాక్ చేయడం మొదలుపెట్టారు. దీంతో ఇజ్రాయెల్ ఈ నౌకను తాజా దాడుల్లో ధ్వంసం చేశాయి. దీంతోపాటు రేవులైన హుదైద్, సలీఫ్, రస్ ఇసాలోని లక్ష్యాలపై బాంబులు వేశాయి. వీటితోపాటు ఓ విద్యుత్తు కేంద్రాన్ని కూడా పేల్చేసింది.

**ఎర్ర సముద్రంలో నౌకలపై దాడులు..**

అంతకుముందు హూతీ రెబల్స్ ఎర్ర సముద్రంలో లైబీరియా పతాకంపై ప్రయాణిస్తున్న నౌకపై దాడులు చేసింది. దీంతోపాటు గ్రీస్‌కు చెందిన బల్క్ క్యారియర్‌పైనా దాడి జరిగింది. డ్రోన్లు బోట్‌లు ఈ నౌకను ఢీకొన్నాయి. దీంతోపాటు రాకెట్ ప్రొపెల్డ్ గ్రనేడ్లతో దాడి జరిగింది.

# టెక్సాస్‌కు మరింత వరదగండం

## నిమిషాల్లో కొట్టుకుపోతున్న రహదార్లు - వరద పర్యటనకు రెడీ అవుతున్న ట్రంప్



అమెరికాలోని టెక్సాస్‌లో వరద బీభత్సానికి ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 82కు చేరింది. పదుల సంఖ్యలో ప్రజల ఆచూకీ గల్లంతైంది. కెర్ కౌంటీలో ప్రాణాలు కోల్పోయిన వారిలో 40మంది పెద్దలు, 28 మంది చిన్నారులున్నారు. తాజాగా ఆ రాష్ట్రంలోని లానో నది, కింగ్స్ ల్యాండ్ స్లాబ్‌కు చెందిన ఓ వీడియో మెరుపు వరద తీవ్రతను కళ్లకు కట్టింది. జులై 4న కేవలం నిమిషాల వ్యవధిలోనే నీటి ప్రవాహం ఉగ్రరూపం దాల్చింది. తన దారికి అడ్డువచ్చిన అన్నింటినీ ఈడ్చుకుపోయింది. సోమవారం కూడా టెక్సాస్‌లో వరదలు రావొచ్చని అధికారులు హెచ్చరించారు. దాదాపు 41మంది ఆచూకీ గల్లంతు కావడంతో వారి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. వీరిలో క్యాంప్ మైస్టిక్‌లోని 10 మంది బాలికలు, ఒక కౌన్సలర్ ఉన్నారు. వాస్తవానికి గ్వాడల్పే నది పక్కనే ఉన్న ఈ క్యాంప్ కేవలం రెండు గంటల్లో 20 అడుగుల నీటిలో మునిగిపోయింది. వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధమవుతున్నారు. టెక్సాస్‌లోని ప్రతినిధులతో కలిసి పని చేస్తున్నామని ట్రంప్ తెలిపారు.

# బ్రిక్స్.. ఘర్షణ కోరడం లేదు

## ట్రంప్ టారిఫ్‌ల బెదిరింపులపై స్పందించిన చైనా



బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనపు టారిఫ్‌లు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై చైనా స్పందించింది. బ్రిక్స్ గ్రూప్ ఘర్షణ కోరుకోవడం లేదని స్పష్టం చేసింది. "టారిఫ్ విధింపు విషయంలో మా స్పందనలో ఏ మార్పు లేదు. సుంకాల యుద్ధంలో విజేతలుండరు. రక్షణాత్మక వైఖరితో ముందుకువెళ్లలేం" అని చైనా పునరుద్ఘాటించింది. బ్రెజిల్ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతున్నవేళ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. "బ్రిక్స్‌లో అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే ఏ దేశానికైనా అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులు ఉండవు" అని స్పష్టంచేశారు. ఈ సదస్సు సందర్భంగా భారత ప్రధాని మోదీ సహా పలువురు దేశాధినేతలు, ప్రతినిధులు అమెరికా విధానాలను ఉద్దేశిస్తూ సుంకాల అంశాన్ని వారు ప్రస్తావించినట్టు వార్తలు వచ్చాయి. ఈక్రమంలోనే ట్రంప్ స్పందన వచ్చినట్టు తెలుస్తోంది. వాణిజ్య సుంకాల విషయంలో ట్రంప్ కఠినంగా వ్యవహరిస్తోన్న సంగతి తెలిసిందే. కొన్నాళ్లక్రితం చైనా-అమెరికాల మధ్య సుంకాల యుద్ధం నడిచింది. తర్వాత రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య ట్రేడ్ డీల్ కుదరడంతో అది కొద్దిమేర సమసిపోయింది.

ఇదిలాఉంటే.. బ్రిక్స్ దేశాలు డాలర్‌తో ఆటలు ఆడాలనుకుంటే తాము వాణిజ్యంతో వారికి చెక్ పెడతామని గతంలో ట్రంప్ బెదిరింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే.. "బ్రిక్స్ ఓ చెడ్డ ప్రతిపాదనను తీసుకొచ్చింది. చాలామందికి అది ఇష్టం లేదు. ప్రస్తుతం దానిపై మాట్లాడటానికి కూడా వారు వెనుకాడుతున్నారు. డాలర్‌తో ఆడుకోవాలనుకుంటే చర్యలు తీసుకుంటాననే నా హెచ్చరికతో వారు భయపడ్డారు. మాకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటే.. ఆయా దేశాల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తా, ఒకవేళ వారు అది చేయాలనుకుంటే.. టారిఫ్‌లు విధించవద్దని నా దగ్గరకు వచ్చి వేడుకుంటారు. నా బెదిరింపులతో బ్రిక్స్ అంతమైంది" అని వ్యాఖ్యలు చేశారు. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలతో ఏర్పడిన బ్రిక్స్ కూటమిలో ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలు ఆ తర్వాత చేరిన సంగతి తెలిసిందే.

# లకిలకిలో విస్ఫోటనాలు

## ఇండోనేసియాలో బద్దలైన అగ్నిపర్వతం

## 18 కి.మీ ఎత్తుకు మందపాటి బూడిద



తూర్పు ఇండోనేసియాలోని లెవోటోబి లకి-లకి అగ్నిపర్వతం సోమవారం బద్దలైంది. ఫ్లోర్స్ దీవిలోని మౌంట్ లెవొటోబి లకిలకిలో విస్ఫోటనాలు ఏర్పడుతున్నట్టు ఇండోనేసియా భూగర్భశాస్త్ర ఏజెన్సీ పేర్కొంది. అగ్నిపర్వతంనుంచి దాదాపు 18 కి.మీ. ఎత్తుకు మందపాటి బూడిద ఎగసిపడి సమీప గ్రామాలను కప్పివేసిందని తెలిపింది. దీంతో అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. "అగ్నిపర్వతం విస్ఫోటనం చెందడంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. త్వరగా గ్రామాలను ఖాళీ చేయించి, అక్కడి నివాసితులను ఇతర ప్రాంతాలకు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నాం" అని వోల్కనాలజీ అండ్ జియోలాజికల్ హజార్డ్ మిటిగేషన్ అధికారులు పేర్కొన్నారు. అగ్నిపర్వతంలో బూడిద ఇప్పటికీ ఎగసిపడుతోందని.. పెద్ద మొత్తంలో మరిన్ని విస్ఫోటనాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఆకాశంలోకి భారీగా బూడిద ఎగసిపడుతుండడంతో పలు అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దయినట్టు బాలి విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. గతేడాది నవంబరులో లకిలకి పర్వతం బద్దలు కావడంతో 9మంది మరణించారు. ఈ ఏడాది మార్చిలోనూ అగ్నిపర్వతం పలుమార్లు బద్దలైంది.

# ఎడ్జ్‌బాస్టన్‌లో విజయం.. ఎంతో ప్రత్యేకం

ఎన్నడూ గెలవని ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లాండ్‌పై భారీ విజయంతో భారత క్రికెట్ జట్టు కొత్త చరిత్ర సృష్టించింది. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్టులో భారత్ ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టి 366 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 608 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్.. ఆకాశ్ దీప్ (6/99) చెలరేగడంతో 271 పరుగులకే ఆలౌటైంది. ఈ విజయంతో టీమిండియాతో పాటు భారత ఆటగాళ్లు పలు రికార్డులు నమోదు చేశారు.

విదేశీ గడ్డపై టెస్టుల్లో పరుగుల పరంగా భారత్‌కు ఇదే అతి పెద్ద విజయం

ఎడ్జ్‌బాస్టన్‌లో టెస్టు విజయం సాధించిన తొలి ఆసియా జట్టుగా భారత్ రికార్డు.

1967లో ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి మ్యాచ్ ఆడిన భారత్.. 58 ఏళ్ల తర్వాత ఎట్టకేలకు గెలుపు రుచి చూసి చరిత్ర సృష్టించింది.

సేనా (సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాల్లో 30 టెస్టు విజయాలు సాధించిన మొదటి ఆసియా జట్టుగా నిలిచిన టీమ్ ఇండియా

పిన్న వయసులో విదేశీ గడ్డపై విజయాన్ని అందుకున్న భారత కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ రికార్డు

ఒక టెస్టు మ్యాచ్ రెండు ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ, 150కి పైగా పరుగులు చేసిన తొలి ప్లేయర్‌గా గిల్ అరుదైన రికార్డు

ఇంగ్లాండ్‌లో ఒక టెస్టు మ్యాచ్‌లో 0 వికెట్ల ప్రదర్శన చేసిన రెండో భారత బౌలర్‌గా ఆకాశ్ దీప్ (10/187) రికార్డు.. 1986లో ఎడ్జ్‌బాస్టన్‌లోనే చేతన్ శర్మ (10/188) పది వికెట్లు తీశాడు

ఈ మ్యాచ్‌లో నమోదైన పరుగులు 1692.. ఇంగ్లాండ్, భారత్ మధ్య టెస్టుల్లో ఇదే అత్యధికం.

**సమష్టిగా ఆడి గెలిచారు**

ఈ గెలుపు జట్టుకు ఎంతో ప్రత్యేకం. స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, అశ్విన్ లేకుండా కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నేతృత్వంలో కుర్రాళ్లతో కూడిన జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లింది. మరోవైపు స్టోక్స్, రూట్స్, వోక్స్‌లాంటి క్రికెటర్లతో ఇంగ్లాండ్ జట్టు అత్యంత బలంగా ఉంది. అలాంటి జట్టును వారి గడ్డపై ఓడించడం అంటే మామూలు విషయం కాదు. పైగా తొలి టెస్టు ఓటమి నుంచి త్వరగా కోలుకొని రెండో మ్యాచ్‌లో ప్రత్యర్థిని మట్టి కరిపించడం యువ ఆటగాళ్లతో కూడిన భారత జట్టుకు మరెంతో విశేషం. ముఖ్యంగా సారథి గిల్ జట్టును నడిపించిన తీరు అద్భుతం. మొదటి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ, రెండో ఇన్నింగ్స్‌లో శతకంతో విజయంలో కీలక భూమిక పోషించాడు. అంతేకాదు..కెప్టెన్సీ తనకే మాత్రం భారం కాదని రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ తన ఆటతీరుతో నిరూపించాడు. యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, పంత్ తమవంతు పాత్ర సమర్థంగా నిర్వర్తిస్తే, బుమ్రా లేని లోటును మరిపిస్తూ సిరాజ్, ఆకాశ్‌దీప్ ప్రత్యర్థిని గడగడలాడించారు. తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాదీ బౌలర్ సిరాజ్ ఆరు వికెట్లతో చెలరేగితే..ఆకాశ్‌దీప్ రెండో ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. మొత్తంగా సమష్టితత్వంతో దక్కిన ఈ విజయం భారత్‌కు మధురాతి మధురం. ఈ గెలుపు దరిమిలా లభించిన ఆత్మవిశ్వాసంతో ప్రఖ్యాత లార్డ్స్ మైదానంలో జరిగే మూడో టెస్టుకు భారత్ మరింత ఉత్సాహంతో బరిలో దిగుతుందనడంలో సందేహం లేదు.




## వరల్డ్ రికార్డ్ వద్దనుకున్న సౌతాఫ్రికా కెప్టెన్ ముల్డర్



సౌతాఫ్రికా కెప్టెన్ వియాన్ ముల్డర్.. టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక స్కోరు సాధించి వెస్టిండీస్ దిగ్గజ ఆటగాడు బ్రియాన్ లారా (400 నాటౌట్)ను అధిగమించే అవకాశం వచ్చినా వద్దనుకున్నాడు. జింబాబ్వేతో జరుగుతున్న రెండో టెస్టులో సౌతాఫ్రికా కెప్టెన్ వియాన్ ముల్డర్ (367 నాటౌట్: 334 బంతుల్లో 49 ఫోర్లు, 4 సిక్సులు) దంచికొట్టి ట్రిపుల్ సెంచరీ బాదేశాడు. అయితే, 21 ఏళ్లుగా టెస్టుల్లో చెక్కుచెదరకుండా ఉన్న ప్రపంచ రికార్డును బ్రేక్ చేసే అవకాశాన్ని ముల్డర్ వద్దనుకున్నాడు. అతను మరో 34 రన్స్ చేస్తే బ్రియాన్ లారా (400 నాటౌట్) రికార్డును బ్రేక్ చేసేవాడు. కానీ, తొలి ఇన్నింగ్స్‌లో జట్టు స్కోరు 626/5 వద్ద డిక్లేర్ చేశాడు. 2004లో ఇంగ్లాండ్‌పై లారా 400 పరుగులు చేసి అజేయంగా నిలిచిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆ రికార్డు చెక్కుచెదరలేదు. కొంతమంది ఆటగాళ్లు 400 చేరువకు వచ్చినా ఔటైపోయారు. ఇన్నాళ్లకు ఆ రికార్డు బద్దలు కొట్టే ఛాన్స్ వచ్చినా ముల్డర్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేశాడు. డబ్ల్యూటీసీ 2025 విజయం తర్వాత సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా గాయంతో జట్టుకు దూరం కావడంతో వియాన్ ముల్డర్ కెప్టెన్‌గా జట్టును నడిపిస్తున్నాడు.

ఈ మ్యాచ్లో దక్షిణాఫ్రికాకు సారథిగా ఉన్న ముల్డర్ 264 ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు, సోమవారం ఆటను ప్రారంభించాడు. 297 బంతుల్లోనే అతను ట్రిపుల్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలోనే టెస్టుల్లో రెండో వేగవంతమైన ట్రిపుల్ సెంచరీ చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ రికార్డ్ వీరేంద్ర సెహ్వాగ్ పేరిట ఉంది. అతను 2008లో సౌతాఫ్రికాతో చెన్నై వేదికగా జరిగిన మ్యాచ్‌లో 278 బంతుల్లోనే ట్రిపుల్ సెంచరీ నమోదు చేశాడు. అప్పటి నుంచి ఈ రికార్డు చెక్కుచెదరకుండా ఉంది.

అంతేకాకుండా టెస్టు కెప్టెన్సీ అరంగేట్రంలోనే 300 పరుగులు చేసిన తొలి సారథిగా రికార్డు సృష్టించాడు. హషీమ్ ఆమ్లా (311)ను అధిగమించి టెస్టుల్లో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక రన్స్ చేసిన సౌతాఫ్రికా బ్యాటర్‌గా నిలిచాడు. మహ్మద్ హనీఫ్ (337, వెస్టిండీస్‌పై 1958)ను అధిగమించి విదేశీ గడ్డపై అత్యధిక పరుగులు చేసిన పర్యాటక ఆటగాడిగానూ రికార్డు సృష్టించాడు. ఒక టెస్టు మ్యాచ్‌లో ఎక్కువ పరుగులు చేసిన సౌతాఫ్రికా బ్యాటర్‌గానూ ముల్డర్ రికార్డులకెక్కాడు. అంతకుముందు ఈ ఘనత గ్రేమ్ స్మిత్ (362, ఇంగ్లాండ్‌పై) పేరిట ఉండేది.

***టెస్టుల్లో ఒక ఇన్నింగ్స్ లో అత్యధిక పరుగులు చేసిన టాప్ – 5 ఆటగాళ్లు***

***బ్రియాన్ లారా (వెస్టిండీస్) 400 నాటౌట్, ఇంగ్లాండ్‌పై 2004***

***మాథ్యూ హేడెన్ (ఆస్ట్రేలియా) 380, జింబాబ్వేపై, 2003***

***బ్రియాన్ లారా (వెస్టిండీస్) 375 (ఇంగ్లాండ్‌పై 1994***

***మహేల జయవర్ధనే (శ్రీలంక) 374 సౌతాఫ్రికాపై, 2006***

***వియాన్ ముల్డర్ (సౌతాఫ్రికా)– 367 జింబాబ్వేపై, 2025***

## కష్టాల కొలిమిలో రాటు దేలి... నేడు దేశం గర్వించే స్థాయికి!




జీవితమంతా కష్టాలే. అడుగడుగునా అడ్డంకులే. పుట్టింది క్రికెట్ ఆడటం నేరంగా చూసే ప్రాంతంలో. కుటుంబ ప్రోత్సా హం లేదు. వీటన్నింటినీ అధిగమించి నేడు దేశం మొత్తం తన గురించి మాట్లాడుకునే స్థాయికి చేరాడు ఆకాశ్ దీప్. ప్రస్తుతం భారత క్రికెట్ వర్గాల్లో ఇతని గురించే చర్చ జరుగుతోంది. ఇంగ్లాండ్ గడ్డపై ఆడిన తొలి టెస్టులోనే సత్తాచాటి జట్టుకు ఘన విజయం అందించటమే ఇందుకు కారణం. ఎడ్జ్‌బాస్టన్ లో ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్టులో అనూహ్యంగా తుది జట్టులోకి వచ్చిన ఆకాశ్.. అసాధారణ ప్రతిభ కనబర్చాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు పడగొట్టి భారత్ చరిత్రాత్మక విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ ప్రదర్శనను క్యాన్సర్‌తో బాధపడుతున్న తన సోదరి (అక్క)కి అంకితమిస్తున్నట్లు అతను చెప్పాడు.

ఎడ్జ్‌బాస్టన్ హీరోగా నిలిచిన ఆకాశ్.. ఈ స్థాయికి చేరుకోవడానికి ఎంతో కష్టపడ్డాడు. భారత్‌కు ఆడాలనే తన కల సాకారం చేసుకోవడంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా వెనకడుగు వేయలేదు. బీహార్‌లోని ససారాంలో క్రీడా నేపథ్యంలేని పేద కుటుంబంలో జన్మించిన ఆకాశ్.. ఓర్పుతో కష్టాలను అధిగమించి టీమ్ ఇండియాకు ఆడే స్థాయికి ఎదిగాడు. భారత జట్టుకు ఆడాలని చిన్ననాటి నుంచే కలలు కన్నా పేద కుటుంబం కావడంతో క్రికెట్ ఆడటాన్ని ఆకాశ్ తండ్రి ప్రోత్సహించలేదు. క్రికెట్ ఆడితే భవిష్యత్ ఉండదని, ప్రభుత్వ ఉద్యోగాల కోసం సన్నద్ధమై జీవితంలో స్థిరపడాలని సూచించారు. బీహార్ లో క్రికెట్ ఆడటాన్ని నేరంగా చూస్తారు. ఎంతోమంది తల్లిదండ్రులు వారి పిల్లలను నాతో కలవొద్దని హెచ్చరించారు. అతను క్రికెట్ మాత్రమే ఆడతాడు. మీ చదువులు పాడవుతాయి అని వారికి చెప్పేవారు. నేను రహ స్యంగా క్రికెట్ ఆడేవాణ్ని అని ఆకాశ్ ఓ సందర్భంలో చెప్పాడు.


**ఆర్నెళ్లలో తండ్రి, సోదరుడు.. మూడేళ్లు ఆటకు దూరం**

బీహార్‌లో ఉంటే క్రికెట్‌పై దృష్టి పెట్టలేనని భావించిన ఆకాశ్.. పశ్చిమ బెంగాల్లోని దుర్గాపూర్‌కు మకాం మార్చాడు. అక్కడికి వెళ్లిన తర్వాత బ్యాటర్ నుంచి ఫాస్ట్ బౌలర్‌గా మారి క్లబ్ క్రికెట్ ఆడటం ప్రారంభించాడు. ఇలాంటి తరుణంలో ఆకాశ్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆరు నెలల వ్యవధిలో తండ్రి, సోదరుడు (అన్న) అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో తల్లి బాగోగులు, కుటుంబ బాధ్యతలను చూసుకోవడానికి తిరిగి సొంత ఊరుకు చేరుకున్నాడు. దీంతో మూడేళ్లపాటు ఆటకు దూరంగా ఉన్నాడు. తర్వాత తన లక్ష్యం నెరవేర్చుకోవడం కోసం తిరిగి దుర్గాపూర్ చేరుకున్నాడు. అనంతరం కోల్‌కతాకు వెళ్లి బెంగాల్ జట్టులో భాగంగా మారాడు. 2019లో రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేశాడు. ఆ సీజన్లో 35 వికెట్లు పడగొట్టి బెంగాల్ రన్నరప్‌గా నిలవడంలో కీలకపాత్ర పోషించాడు. 2021లో ఐపీఎల్‌లో ఆర్సీబీకి ఆడే అవకాశం దక్కించుకున్నాడు. తర్వాత ఆకాశ్ వెనుదిరిగి చూడలేదు. 2024లో స్వదేశంలో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో అరంగేట్రం చేశాడు.

**ఆశా కిరణంలా**

28 ఏళ్ల ఆకాశ్ ముందు ముందు కూడా ఇదే జోరు కొనసాగించాలని టీమ్ ఇండియా మేనేజ్‌మెంట్ ఆశిస్తోంది. ఎందుకంటే ఫిట్నెస్ సమస్యల దృష్ట్యా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేకపోతున్నాడు. మహ్మద్ షమి కూడా చాలాకాలంగా జట్టుకు దూరంగా ఉన్నాడు. ఇలాంటి తరుణంలో భారత్‌కు ఆకాష్ ఆశాకిరణంలా కనిపిస్తున్నాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్టుకు బుమ్రా అందుబాటులో లేకపోవటంతో సిరాజ్‌తో చక్కటి సమన్వయం చేసుకుంటూ ఆకాశ్ అదరగొట్టాడు. ఇప్పుడు అతడిని పక్కన పెట్టే పరిస్థితి లేదు. భవిష్యత్తులోనూ ఆకాశ్ ఇదే జోరు కొనసాగిస్తే టీమ్ ఇండియాకు మరో సూపర్ స్టార్ అవుతాడని విశ్లేషకులు ఆశిస్తున్నారు.

# నెలాఖరుకు కింగ్‌డమ్



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రానున్న స్పై యాక్షన్ చిత్రం 'కింగ్‌డమ్'. గత కొన్నాళ్లుగా వాయిదా పడుతూ వస్తున్న ఈ మూవీ విడుదల తేదీ ఖరారైంది. జులై 31న సినిమాను తెలుగు సహా ఇతర భారతీయ భాషల్లో విడుదల చేయనున్నట్టు చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్ ప్రకటించింది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా మూవీలో భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. 'ఒక మనిషి.. ఆగ్రహంతో నిండిన హృదయం.. దూరంగా నెట్టివేసిన ప్రపంచం.. ఇప్పుడు మారణ హోమానికి సమయం" అంటూ సితార ఎంటర్టైన్మెంట్ రిలీజ్ ప్రోమోను పంచుకుంది. ఈ ప్రకటనతో విజయ్ దేవరకొండ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనులతో సహా, వివిధ పరిస్థితుల కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. మొదట ఈ సినిమాను మార్చిలో విడుదల చేయాలని భావించారు. తర్వాత మే 30కు, మరోసారి జులై 4కు వెళ్లింది. తాజాగా జులై 31న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టు ప్రకటించారు. చిత్ర ప్రచారంలో భాగంగా విడుదల చేసిన టీజర్‌తోపాటు, 'హృదయం లోపల' అంటూ సాగే పాట యువతను విశేషంగా ఆకట్టుకుంటోంది. పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానున్న 'కింగ్‌డమ్'లో విజయ్ దేవరకొండ గూఢచారిగా కనిపించనున్నారు. ఇక 'కింగ్‌డమ్' రెండు భాగాలుగా రానుంది. ఈ విషయాన్ని నిర్మాత నాగవంశీ స్వయంగా ప్రకటించారు. 'కథలో లాజిక్స్, స్క్రీన్‌ప్లే, యాక్షన్, గ్రాండియర్ లుక్.. ఇలా చాలామంది పలు అంశాలు కోరుకుంటారు. ఈ సినిమాలో అవన్నీ ఉంటాయి. విమర్శకులకు సైతం దొరక్కుండా ఉండేలా సినిమాని తెరకెక్కించాం' అని నాగవంశీ పేర్కొన్నారు.

# పాత్రల్లో వైవిధ్యం కోరుకుంటా



ప్రతి సినిమాలో వైవిధ్యమైన పాత్రలనే చూసుకుంటున్నట్టు చెబుతోంది కథానాయిక మాళవిక మనోజ్. రొటీన్ పాత్రలు చేస్తే తనకే కాదు ప్రేక్షకులకు బోర్ కొడుతుందని చెబుతోంది. సుహాస్‌తో కలిసి ఆమె నటించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామా'. రామ్ గోదల దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న మూవీ జులై 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తెలుగు తెరకు పరిచయమవుతోంది మాళవిక. "తమిళంలో నటించిన 'జో'లో నా అభినయం చూసి దర్శకుడు రామ్ 'ఓ భామ అయ్యో రామ' కోసం అడిగారు. కథ వినగానే డిఫరెంట్‌గా అనిపించింది. గతంలో నేను చేసిన సినిమాల్లో విలేజ్ సింపుల్ గర్ల్‌గా చేశాను. ఇందులో నా పాత్ర మోడ్రన్, హైపర్, యాటిట్యూడ్ ఉంటుంది. నేను పోషించిన సత్యభామ పాత్ర నా నిజ జీవితానికి చాలా దూరం. తెలుగు రాకపోయినా.. దాని భావం అర్థం చేసుకుని నటించాను". "నాకు స్విమ్మింగ్ రాకపోయినా.. ఓ సన్నివేశంలో షూటింగ్ వాయిదా పడటం ఇష్టం లేక భయపడుతూనే స్విమ్ చేశాను. నాకెప్పుడూ డిఫరెంట్‌గా ఛాలెంజ్ విసిరే పాత్రలు చేయాలని ఉంటుంది. రొటీన్ పాత్రలు చేస్తే నాకే కాదు ఆడియన్స్‌కు కూడా బోర్ కొడుతుంది. నన్ను నేను ప్రతి సినిమాలో వైవిధ్యమైన పాత్రల్లో చూసుకోవడమే నాకు ఇష్టం. నాలాగే సుహాస్ కూడా ఎంతో హార్డ్‌వర్క్ చేస్తాడు. సెట్‌లో కేవలం సినిమా విషయాలే మాట్లాడతాడు" అని చెప్పుకొచ్చింది మాళవిక.


# ప్రభాస్‌తో తమన్నా ప్రత్యేకగీతం?

తమన్నా.. ఇప్పుడు వరుస ఐటెంసాంగులతో ఆడియన్స్‌లో జోష్ నింపుతున్నారు. జైలర్లో 'నువ్.. కావాలయ్యా' అంటూ రజనీకాంత్ సరసన స్టెప్పులేశారు. తాజాగా 'ఆజ్కీ రాత్' అంటూ 'స్త్రీ 2'లో ఆడిపాడారు. ఇప్పుడు ప్రభాస్ సినిమాలో ఐటెం సాంగులో కనిపించనున్నట్టు వార్తలు వస్తున్నాయి. అయితే ఈ స్టార్ హీరో పక్కన తమన్నా ఇప్పటికే మూడుసార్లు హీరోయిన్‌గా చేసిన విషయం తెలిసిందే. 'బాహుబలి' రెండు భాగాలతోపాటు 'రెబల్'లోనూ ప్రభాస్ –తమన్నా జంట ఆకట్టుకుంది. ఇప్పుడు వీరిద్దరి ఐటెంసాంగ్ అనేసరికి అందరిలో ఆసక్తి నెలకొంది. ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రానున్న చిత్రం 'ది రాజాసాబ్. హరర్ కామెడీ నేపథ్యంలో సినిమా తెరకెక్కుతోంది. ఇప్పుడీ చిత్రంలో తమన్నా ఐటెం సాంగులో కనిపించనున్నట్టు వార్తలు వస్తున్నాయి. ©

ఈ పాట చిత్రీకరణ తేదీల కోసం తమన్నాతో చర్చలు జరిపినట్టు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. హీరోయిన్‌లు ఓవైపు సినిమాల్లో ప్రధానపాత్రల్లో చేస్తూనే మరోవైపు ఐటెం సాంగులతో ఆకట్టుకుంటున్నారు. సమంత, శ్రీలీల "పుష్ప"లో ఐటెం సాంగులతో సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నోరా ఫతేహి, పూజా హెగ్డే, కాజల్ అగర్వాల్, శ్రుతి హాసన్‌లు ఇప్పటికే స్టార్ హీరోల సినిమాల్లో ఆడిపాడారు.



# రెమ్యూనరేషన్లూ భారీగానే..




బాలీవుడ్‌లో రూపొందుతున్న ఇతిహాస కథ 'రామాయణ'. దర్శకుడు నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్నారు. రణబీర్ కపూర్, సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ ప్రాజెక్టు సంబంధించి ఓ ఆసక్తికర విషయం తాజాగా నెట్టింట వైరల్‌గా మారింది. సినిమా కోసం నటీనటులు కళ్లు చెదిరే పారితోషికం తీసుకుంటున్నారని టాక్. సుమారు రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానున్న సినిమా కోసం రణ్‌బీర్ కపూర్ ఒక్కో భాగానికి రూ.75 కోట్లు చొప్పున రూ.150 కోట్లు తీసుకుంటున్నారని.. సాయిపల్లవి మొత్తంగా రూ.12 కోట్లు అందుకుంటున్నారని వార్తలు వస్తున్నాయి. నటీనటుల భారీ పారితోషికాల గురించి విని సినీ ప్రియులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నితేశ్ తివారీకి దర్శకుడిగా బాలీవుడ్‌లో మంచి పేరు ఉంది. ప్రేక్షకులను ఆలోచింప చేసేలా ఆయన సినిమాలు తెరకెక్కిస్తారని సినీ ప్రియుల అభిప్రాయం. ఆయన రూపొందించిన 'చిల్లర్ పార్టీ', 'దంగల్', 'చిచోరే'వంటి చిత్రాలు మంచి ఆదరణ సొంతం చేసుకున్నాయి. ఆయన దర్శకత్వంలో ఇప్పుడు 'రామాయణ' వస్తుండటంతో దీనిపై సినీ ప్రియుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న 'రామాయణ'కు కన్నడ నటుడు యశ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా ఇందులో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. రావణుడి సతీమణి మండోదరి పాత్రలో కాజల్ నటించే అవకాశం ఉందని సమాచారం. సుమారు రూ.1600 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమా సిద్ధమవుతున్నట్లు టాక్. మొదటి భాగం రూ.900 కోట్లతో రానుందని.. రెండోది రూ.700 కోట్లని సమాచారం. ఇదే నిజమైతే అత్యంత ఖరీదైన భారతీయ చిత్రంగా 'రామాయణ' చరిత్ర సృష్టిస్తుంది. 2026 దీపావళికి మొదటి భాగాన్ని తీసుకురానున్నట్టు ఇటీవల చిత్ర బృందం ప్రకటించింది. రెండో భాగానికి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరించాల్సి ఉంది. ప్రాజెక్టుకు ఏఆర్ రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు.

# కదంబుల కాలంనాటి కథతో..

కన్నడ నటుడు రిషబ్ ప్రధాన పాత్రలో సిద్ధమవుతున్న భారీ ప్రాజెక్టు కాంతార చాప్టర్ 1'. 'కాంతార'కు ప్రీక్వెల్‌గా వస్తోన్న ఈ ప్రాజెక్టుకు రిషబ్ దర్శకుడు. రిషబ్ పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం కొత్త పోస్టర్‌ను షేర్ చేసింది. "ఇతిహాసాలు పుట్టిన చోట గర్జనలు ప్రతిధ్వనిస్తాయి. 'కాంతార'తో లక్షలాది మందిని కదిలించిన కళాఖాండానికి ప్రీక్వెల్‌గా ఇది రానుంది. ఈ గొప్ప చిత్రం వెనక ఉన్న మార్గదర్శక శక్తికి పుట్టినరోజు శుభాకాంక్షలు. అక్టోబర్ 2న ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. హృదయాన్ని కదిలించే కథకు మరోసారి స్వాగతం" అంటూ పోస్టర్ను షేర్ చేసింది. దీంతో ఈ సినిమా వాయిదా పడుతుందంటూ వస్తోన్న రూమర్లకు చిత్రబృందం చెక్ పెట్టినట్టయ్యింది. ఇక ఈ సినిమా షూటింగ్ దాదాపు పూర్తయినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. హొంబాళే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ నిర్మిస్తున్నారు. జయరామ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. కదంబుల కాలంలో సాగే ఆసక్తికర కథాంశంతో ఇది ఉండనుంది. దీనికోసం రిషబ్ కలరిపయట్టు యుద్ధ విద్యలో కఠిన శిక్షణ తీసుకున్నారు.

